PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 8 | విజయవాడ, శుక్రవారం 8 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 8 August 2025 | Rs

ట్రంపు దెబ్బకు రొయ్యల రైతు కుదేలు

- అమెరికా సుంకాల పెంపుతో తగ్గిన ధరలు
- పంట చేతికొచ్చే దశలో కోలుకోలేని దెబ్బ

3

నేటి నుండి ఆంధ్ర ప్రీమియర్ లీగ్

- విశాఖ వేదికగా కాకినాడ కింగ్స్ × అమరావతి రాయల్స్ మధ్య తొలి మ్యాచ్
- ముఖ్య అతిథులుగా రామ్మోహన్‌నాయుడు, సినీ నటుడు వెంకటేష్

8



సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు

- నేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- అమరావతిలో చేనేత మ్యూజియం, ఐదు చోట్ల క్లస్టర్లు
- జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- మంగళగిరి (గుంటూరు జిల్లా)

చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేతన్న భరోసా పథకం కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో గురువారం నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవానికి ఆయన హాజరయ్యారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించి అక్కడ చేనేత కళాకారులతో కాసేపు మాట్లాడారు. ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తును ఈ నెల నుండే అందిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో చేనేత మగ్గాలు ఉన్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఇందుకోసం ఏడాదికి రూ.190 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టుకున్నామని, వన్ ప్రొడక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన తొమ్మిది అవార్డుల్లో నాలుగు చేనేత రంగానికే వచ్చాయని తెలిపారు. వన్ ప్రొడక్ట్, వన్ డిస్ట్రిక్ట్ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నామని, ఇప్పటికే రెండు వేల చేనేత ఉత్పత్తులు ఇందులో నమోదయ్యాయని తెలిపారు. చేనేతకు చేయూత ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద మంగళగిరి, మిగతా 7లో

ఆధారాలివిగో...!

- ఒకే నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు
- ఐదు నెలల కాలంలో కోటి ఓట్ల నమోదు

- మీడియా సమావేశంలో రాహుల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- బిజెపితో ఎన్నికల కమిషన్ కుమ్మక్కైందని విమర్శ
- న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి



కర్ణాటకలోని మహదేవపురలో లక్షా 250 దొంగ ఓట్లు ఉన్నాయంటూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియజేస్తున్న రాహుల్‌గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తమపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని ఎన్నికల కమిషన్ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం నాడు పలు కీలక అంశాలను వెల్లడించారు. ఎఐసిసి ప్రధాన కార్యాలయం (ఇందిరా భవన్)లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఎన్నికల కమిషన్ డాటాను చూపిస్తూ, ఆ డాటా ఆధారంగా తాము చేసిన విశ్లేషణను ఆయన వివరించారు. 'కర్ణాటకలోని ఒకే నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు ఉన్నాయి. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరం. ఎన్నికల సంఘంతో కలిసి బిజెపి భారీ నేరపూరిత మోసం చేసింది. బిజెపితో ఎన్నికల కమిషన్ కుమ్మక్కైంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ఉనికిలో లేకుండా పోతుంది. అందుకే, న్యాయవ్యవస్థ తక్షణం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలి.' అని ఆయన అన్నారు. ఒక్క కర్ణాటకలోనే కాదని, దేశ వ్యాప్తంగా ఇటువంటి పరిస్థితే ఉందని చెప్పారు. 'మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కోటి మంది కొత్త ఓటర్లు నమోదు అయ్యారు. ఓటర్ల జాబితాను మాకు ఇచ్చేందుకు ఇసి నిరాకరించింది. అది దేశ సంపద. దానిని ఎందుకు ఇవ్వడం లేదు?' అని ఆయన ప్రశ్నించారు. ఈ ఆధారాలను నాశనం చేయడంలో ఎన్నికల సంఘం బిజీగా ఉందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న తమ అనుమానం మహారాష్ట్ర ఫలితాలతో నిజమైందన్నారు. మెషిన్ రీడ్ చేయగల ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మోసాలను అనుమతిస్తోందని వందశాతం రుజువులున్నాయని చెప్పారు.

మహదేవపురలో లక్ష దొంగ ఓట్లు

కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 6.5 లక్షల ఓట్లకు గాను లక్ష ఓట్లు నకిలీవి, తప్పుడు చిరునామావేనని రాహుల్‌గాంధీ చెప్పారు. తమ పరిశోధనలో ఆ విషయం స్పష్టంగా తేలిందన్నారు. పరిశోధనలో వెలుగులోకి వచ్చిన వివరాలను ఓటర్ పేరు, నెంబర్, పోలింగ్‌బూత్ వివరాలతో సహా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆయన చూపించారు. మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 11,965 డూప్లికేట్ ఓటర్లు, 40,009 నకిలీ, తప్పుడు చిరునామా, 10,452 బల్క్ లేదా సింగిల్ అడ్రస్ ఓటర్లు, 4,132 మిగతా 7లో

ఉపాధి కల్పన ద్వారానే దేశాభివృద్ధి

- తక్షణమే ఖాళీల భర్తీకి డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హిమగ్నరాజ్ డిమాండ్

3

స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు వై.కేశవరావు, వి.కృష్ణయ్య తదితరులు

స్వామినాథన్ సిఫార్సులతోనే వ్యవసాయం మనుగడ

- శతజయంతి సభలో పలువురు వక్తలు

2

కాంట్రాక్ట్ కార్మికుల 'చలో విద్యుత్ సౌధ' ఉద్రిక్తత

- ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
- బలవంతంగా అరెస్టులు

చలో విద్యుత్ సౌధ ర్యాలీ నిర్వహిస్తున్న ఎవి నాగేశ్వరరావు, కార్మిక నేతలు తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన 'చలో విద్యుత్ సౌధ' ఉద్రిక్తతంగా మారింది. కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, పిఆర్‌సి బకాయిలు తదితర అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో గురువారం 'చలో విద్యుత్ సౌధ' నిర్వహించారు. విజయవాడలోని గుణదల సెంటర్‌కు చేరుకున్న వందలాది మంది విద్యుత్ కార్మికులు, అక్కడి నుంచి నినాదాలతో విద్యుత్ సౌధ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ సౌద వద్ద ముందుగానే భారీగా మోహరించిన పోలీసులు కార్మికుల ర్యాలీని అడ్డుకున్నారు. నాయకులు, కార్మికుల చేతుల్లో ఉన్న బ్యానర్లను బలవంతంగా చించివేసి అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో కార్మికులు ప్రతిఘటించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. వచ్చిన వారిని వచ్చినట్లు పోలీసులు బలవంతంగా అరెస్టులు చేశారు. ముందుగా సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డి సూరిబాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జె రాజశేఖర్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ పిఆర్‌సి, హాలీడేస్ బకాయిలు, హమాలీలకు, బిల్ కలెక్టర్లకు పీస్‌రేటు పెంచాలని, 2019లో వాచ్‌మెన్ నుంచి ఆపరేటర్స్‌గా ప్రమోటైన వారికి పాత ఆపరేటర్స్‌తో సమానంగా జీతాలు చెల్లించాలని, పదవి విరమణ పొందిన వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు మిగతా 7లో

ఎసిబికి చిక్కిన గిరిజన సంక్షేమ శాఖాధికారి

ప్రజాశక్తి- విజయవాడ

అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులకు గిరిజన సంక్షేమ శాఖాధికారి చిక్కారు. రూ.50 లక్షలు లంచంగా డిమాండ్ చేసిన వ్యవహారంలో పట్టుబడ్డారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం... విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ ఇఎన్‌సి అబ్బవరపు శ్రీనివాస్... ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించేందుకు కాంట్రాక్టర్ కృష్ణంరాజు నుండి రూ.50 లక్షలు లంచంగా డిమాండ్ చేశారు. దీంతో, ఇప్పటికే రూ.25 లక్షలను కృష్ణంరాజు చెల్లించారు. మిగిలిన రూ.25 లక్షలు ఇవ్వాలంటూ ఇఎన్‌సి డిమాండ్ చేయడంతో ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో, ఎసిబి అధికారులు వలపన్ని కాంట్రాక్టర్ నుండి రూ.25 లక్షలు లంచంగా తీసుకుంటున్న శ్రీనివాస్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

రైతు ప్రయోజనాలపై రాజీపడం

ట్రంప్, టారిఫ్‌ల పేరెత్తని ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : దేశ రైతు ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పుడూ రాజీ పడదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. అమెరికా గతంలో విధించిన 25 శాతం సుంకాలకు అదనంగా మరో 25 శాతం సుంకాలు తాజాగా ట్రంప్ విధించడంతో రైతులు, అమెరికాకు ఎగుమతి చేస్తున్న వారిలో పెద్దఎత్తున ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికాతో ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై, ట్రంప్ తాజా ప్రకటనలపై ప్రధాని నేరుగా స్పందించకపోవడం గమనార్హం. న్యూఢిల్లీలో ఎంఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025ను ప్రధాని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పశువుల పెంపకందారులు, మత్స్యకారుల ప్రయోజనాలతో భారతదేశం రాజీపడదని చెప్పారు. 'ఇలాంటి వైఖరి తీసుకున్నందుకు నేను వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని నాకు తెలుసు. కానీ దీనికి సిద్ధంగా ఉన్నాను' అని మోడీ చెప్పారు. రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం, ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం, కొత్త ఆదాయ వనరులను కనుగొనడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రొఫెసర్ స్వామినాథన్ సేవలను ఒక నిర్దిష్ట కాలానికి లేదా ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి పరిమితం చేయలేమని తెలిపారు. ప్రొఫెసర్ స్వామినాథన్ గొప్ప శాస్త్రవేత్త అని, భారతదేశపు ముద్దుబిడ్డ అని ప్రశంసించారు. 'ప్రజలకు సేవ చేయడానికి స్వామినాథన్ సైన్స్‌ను ఒక సాధనంగా ఉపయోగించారు. దేశ ఆహార భద్రత ఆయన జీవిత లక్ష్యం. దేశ విధానాలు, ప్రాధాన్యతలకు ఆయన దార్శనికత మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది' అని ప్రధానమంత్రి అన్నారు. 'రైతుల జీవితాలను మెరుగుపరచడానికి నిత్య హరిత విప్లవం, బయో గ్రామాలు అనే భావనను అందించారు' అని మోడీ చెప్పారు.

విశాఖలో పేలిన గ్యాస్ సిలిండర్

- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- ముగ్గురు మృతి - మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

పేలుడు ధాటికి ధ్వంసమైన షాపు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖలో ఆక్సిజన్ గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పేలుడు ధాటికి వెల్డింగ్ షాపులోని వస్తువులు చెల్లాచెదురయ్యాయి. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల ప్రజలు ఉలిక్కిపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని ఫిషింగ్ హార్బర్ నేవల్ క్యాంటీన్‌కు వెళ్లే మార్గంలో హిమాలయ బార్ పక్కన ఉన్న గ్యాస్ వెల్డింగ్ షాపులో గురువారం సాయంత్రం ఆక్సిజన్ సిలిండర్ పేలింది. ఈ ఘటనలో వెల్డింగ్ షాప్ యజమాని చల్లా గణేష్ (45), బుక్కా వీధికి చెందిన శ్రీను (32) అక్కడికక్కడే మరణించారు. బుక్కా వీధికి చెందిన సిహెచ్.ముత్యాలు, మధురవాడ మిథిలాపురి కాలనీకి చెందిన ఎర్ర ఎల్లాజీ , ఆరిలోవ రాజీవ్‌నగర్‌కు చెందిన టి.సన్యాసిరావు, ఎవిఎన్ కాలేజీ సమీపంలోని చెంగళరావుపేటకు చెందిన ఇప్పిలి రంగారావు తీవ్రంగా గాయపడ్డారు. వారిని కెజిహెచ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సిహెచ్. ముత్యాలు మరణించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించారు. హార్బర్‌లోని బోట్లకు ఇక్కడ వెల్డింగ్ పనులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వారితో పాటు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని ఎపి మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

వర్షాభావంలో సగం రాష్ట్రం

- 11 జిల్లాలు, 360 మండలాల్లో తక్కువ వాన
- వేసవిని తలపిస్తున్న వాతావరణం
- అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- ఖరీఫ్ సాగు అంతంతమాత్రం

3

అరుంధతీరాయ్ బుక్ సహా 25 పుస్తకాలపై నిషేధం

- జమ్ముకాశ్మీర్ యంత్రాంగం ఆదేశాలు
- తక్షణమే నిషేధాన్ని తొలగించాలి : సిపిఎం పొలిట్‌బ్యూరో డిమాండ్

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ విషయంలో వాస్తవాలు, కేంద్రంలోని మోడీ సర్కారు వ్యవహరించిన తీరుకు సంబంధించిన అంశాలు బయటకు రాకుండా అక్కడి అధికార యంత్రాంగం 25 పుస్తకాలపై నిషేధం విధించింది. ఈ మేరకు జమ్ముకాశ్మీర్ హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. నిషేధానికి గురైన వాటిలో ప్రముఖ రచయిత్రి, సామాజిక కార్యకర్త అరుంధతిరాయ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయవాది, రాజ్యాంగ నిపుణులు ఎజి నూరానీ రాసిన పుస్తకాలూ ఉన్నాయి. తప్పుడు కథనాలను ప్రోత్సహించటం, వేర్పాటువాదాన్ని ప్రేరేపించటం వంటి ఆరోపణలు ఈ పుస్తకాలపై ఉన్నాయని, అందుకే వీటిని 'జప్తు' చేశామని, వాటి ప్రచురణ నిలిపివేయాలని ఆదేశించామని జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) నేతృత్వంలోని హోం డిపార్ట్‌మెంట్ వెల్లడించింది.

అరుంధతిరాయ్ రాసిన ఆజాదీ, నూరానీ రచించిన 'ది కాశ్మీర్ డిస్ప్యూట్ 1947 - 2012' నిషేధానికి గురయ్యాయి. పొలిటికల్ సైంటిస్ట్, విద్యావేత్త సుమంత్ర బోస్ రచించిన 'కాశ్మీర్ ఎట్ ది క్రాస్‌రోడ్స్', జర్నలిస్టు అనురాధా భాసిన్ రాసిన 'ఎ డిస్‌మాంటిల్ స్టేట్' నిషేధిత పుస్తకాల జాబితాలో ఉన్నాయి. కాశ్మీరీ - అమెరికన్ రచయిత హఫ్సా కన్జ్వాల్ రచించిన 'కలోనైజింగ్ కాశ్మీర్ : స్టేట్ - బిల్డింగ్ అండర్ ఇండియన్ మిగతా 7లో

పర్మిట్ రూమ్‌లకు అనుమతి వద్దు : ఐద్వా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం తాగేందుకు షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వవద్దని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గుంటూరు జిల్లా కొలనుకొండలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం వి.సావిత్రి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్గం నిర్ణయం మహిళలకు మరిన్ని కష్టాలు తెచ్చేదిగా ఉందని ఐద్వా రాష్ట్ర కమిటీ తెలిపింది. ఇప్పటికే నిబంధనలకు నీళ్లొదిలి అనేక ప్రాంతాల్లో జాతీయ రహదారులు, బడి, గుడి దగ్గరలో షాపులు పెట్టారని పేర్కొంది. నాణ్యమైన మద్యం ఇస్తానని చెప్పడమే సిగ్గుచేటని, నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని కోరింది. మంచి ప్రభుత్వం అంటే నాణ్యమైన నిత్యావసర వస్తువులు రేషన్ డిపో నుంచి అందించాలంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ఇప్పుడు వైన్ షాపులకు అక్కడే మద్యం సేవించేందుకు పర్మిట్ రూమ్‌లు ఇవ్వడం కారణంగా మరిన్ని కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడతాయని, బార్ షాపులకు లైసెన్స్ ఫీజు పెంచడం అంటే లాబాల కోసం మరింతగా మద్యాన్ని అమ్మాల్సి ఉందన్నారు. ఇదా మహిళల సంక్షేమం అని ప్రశ్నించారు. మద్యం అదాయం వస్తుందని చూస్తే ప్రజలు తరగబడక తప్పని పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

స్టాండింగ్ కౌన్సిళ్లు నియామకం

ప్రజాశక్తి, అమరావతి

హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిళ్లకు ఎనిమిది మంది న్యాయవాదులను నియమిస్తూ న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పత్రాల శ్రీనివాసుల రెడ్డిని ఏపీ టూరిజమ్ డెవలప్మెట్ కార్పోరేషన్, బి.సుధాకర్ కుమార్‌ను మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయం, జంధ్యం సుబ్బారావును శ్రీకాకుళం జొబ్బిలి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ, రేజర్ల వెంకటేశ్వర్లును కాపు వెల్ఫేర్ కార్పోరేషన్, సిహెచ్ఎస్‌వి సూరజ్‌ను కాకినాడలోని జెఎన్‌టియూ, బొత్రా శివశంకరరావును నెల్లూరుజిల్లాతో సహా రాయలసీమ ప్రాంత మున్సిపాల్టీలకు, రామశంకర్‌రావును విజయనగరం గురజాడలోని జెఎన్‌టీయూలకు స్టాండింగ్స్ కౌన్సిల్స్‌గా నియమితులయ్యారు.

నల్లపురెడ్డి ఇంటిపై దాడి కేసు దర్యాప్తు వివరాలను ఇవ్వండి : హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

కోవూరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి ఘటనపై దర్యాప్తు వివరాలు సమర్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. దాడికి పాల్పడిన వాళ్ల ఫోటోలు. వీడియో ఆధారాలు ఉండగా వాళ్లను నిందితులుగా ఎందుకు చేర్చలేదని పోలీసులను ప్రశ్నించింది. వాళ్లను నిందితులుగా చేర్చకపోవడంపై వివరణ ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఈ నెల 21కి వాయిదా వేస్తూ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఆదేశాలను జారీ చేశారు. తన ఇంటిని ధ్వంసం చేశారని జూలై 7న ఫిర్యాదు చేస్తే నెల్లూరు దర్గామిట్ట పోలీసులు వెంటనే స్పందించలేదంటూ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దాడికి ఘటనలో పాల్గొన్న వాళ్ల ఫొటోలు, సిసిటివి పుటేజీలను పోలీసులకు ఇచ్చినా వాళ్లను నిందితులుగా చేయలేదని లాయర్ తెలిపారు. దాడి చేయించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై కేసు పెట్టలేదన్నారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది జయంతి స్పందిస్తూ మూకుమ్మడి దాడి జరిగిన వెంటనే పోలీసులు స్పందించారని చెప్పారు.

తురకా కిషోర్‌ను వెంటనే విడుదల చేయండి

- పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి, అమరావతి

వైసిపి నాయకుడు తురకా కిషోర్‌ను వెంటనే విడుదల చేయాలని పోలీసులకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. విడుదల ఉత్తర్వులు కోర్టు వెలువరించే తుది తీర్పుకు లోబడి ఉంటాయని షరతు విధించింది. అరెస్ట్ చేసేప్పుడు పోలీసులు చట్ట నిబంధనలను అమలు చేయలేదని, మేజిస్ట్రేట్ కూడా యాంత్రికంగా రిమాండ్‌కు ఆదేశాలిచ్చారని ప్రాథమిక అభిప్రాయాన్ని హైకోర్టు వెలిబుచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ జస్టిస్ ఆర్.రఘునందనరావు, జస్టిస్ టీసీడీ శేఖర్ డివిజన్ బెంచ్ గురువారం ఆదేశించింది. పోలీసులు చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన అరుదైన కేసుల్లో ఇదొకటని అభిప్రాయపడింది. గుంటూరుజిల్లా జైలు నుండి విడుదలైన తన భర్త కిషోర్‌ను వెంటనే పల్నాడుజిల్లా రెంటచింతల పోలీసులు అరెస్టు చేశారని, ఒక కేసులో విడుదల అయితే మరో కేసులో అరెస్టు చేస్తున్నారంటూ అతని భార్య తురకా సురేఖ వేసిన పిటిషన్ విచారణలో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. విచారణను వాయిదా వేసింది.

స్వామినాథన్ సిఫార్సులతోనే

వ్యవసాయం మనుగడ

- శతజయంతి సభలో పలువురు వక్తలు

వ్యవసాయరంగ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, కేశవరావు, ప్రొఫెసర్ వేణుగోపాలరావు తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తేనే దేశంలో వ్యవసాయ రంగం మనుగడ సాధించగలుగుతుందని స్వామినాథన్ శత జయంతి సభలో ప్రసంగించిన పలువురు వక్తలు అన్నారు. విజయవాడలోని ఎంబివికెలో ఎపి రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతుల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు అధ్యక్షత వహించారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పెషల్ సీనియర్ సైంటిస్ట్ జి.ఎం.వి ప్రసాదరావు మాట్లాడుతూ, స్వామినాథన్ సూచించిన విధంగా రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలన్నారు. దీంతో భూమిని కాపాడుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వాలు శాస్త్రవేత్తలు, రైతులు ముందుకు సాగాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ, స్వామినాథన్ సిఫార్సులే వ్యవసాయ రంగాన్ని కాపాడతాయన్నారు. పంట ఉత్పత్తులకు ధరలు నిర్ణయించడంలో స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తేనే రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి ఉంటుందని, లేని పక్షంలో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త వేణుగోపాలరావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయడకపోవడం అన్యాయమన్నారు. ఎపి రైతు సంఘం అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ స్వామినాథన్ సహకార వ్యవసాయాన్ని ప్రతిపాదిస్తే, ప్రస్తుత పాలకులు కార్పొరేట్ వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళతున్నారని చెప్పారు. దీని వల్ల కొద్ది మంది వ్యక్తులకే మేలు జరుగుతుందన్నారు.. సాగు నీటి విషయంలో చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులు, భూగర్భజలాల నిల్వకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారన్నారు. ప్రభుత్వం ఈ సిఫార్సులకు విరుద్ధంగా పోలవరం - బనకచర్ల వంటి అతి పెద్ద ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు. పాలకవర్గాలకు, కాంట్రాక్టర్లకు మేలే చేసే ప్రభుత్వ విధానాలను రైతాంగం గమనించాలని కోరారు. కౌలు రైతు సంఘం నాయకులు ఎం.హరిబాబు మాట్లాడుతూ.. 2020లో కేంద్రం తెచ్చిన వ్యవసాయ చట్టాలు రద్దుతోపాటు ప్రధానంగా రైతాంగానికి స్వామినాథన్ చేసిన సిఫార్సులతో కనీస మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలని, పంటకు పెట్టుబడి అవసరాలకు సరిపడా ప్రభుత్వాలు, బ్యాంక్‌లు పరపతి కల్పించాలని కోరారు. స్వామినాథన్ సిఫార్సుల్లో ముఖ్యమైన బంజరు భూములు పేదలకు పంపిణీ చేయడాన్ని ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని తెలిపారు. రైతు సంఘం నాయకులు కె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ.. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయడానికి రైతు సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి పోరాటం చేయాలని సూచించారు. 1980వ దశకంలో హరిత విప్లవం పేరుతో వరి, గోదుమ వంటి పంటల్లో నూతన వంగడాలు సృష్టించి దేశంలోనూ, ప్రపంచ దేశాల్లోనూ ఆహార కొరతను తీర్చిన మహనీయుడని కొనియాడారు. తొలుత స్వామినాథన్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులైన కొల్లా రాజమోహన్, పి.వి ఆంజనేయులు, పంచకర్ల రంగారావు, గౌరీశెట్టి నాగేశ్వరరావు, శివనాగేంద్ర, ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల దత్తత స్వచ్ఛందమే

- ఎవరినీ బలవంతం చేయొద్దు
- కలెక్టర్లతో సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశమని ఈ విషయంలో ఎవరినీ బలవంతం చేయొద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. బంగారు కుటుంబాల అవసరాలకు సంబంధించిన నీడ్ అసెస్‌మెంట్ సర్వేను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర పి-4ఫౌండేషన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, పిపిపి విధానంలో ప్రాజెక్టులు తదితర అంశాలపై సచివాలయం నుంచి ఆయా శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 10.10లక్షల కుటుంబాలను 1.12లక్షల మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసెస్‌మెంట్ సర్వే ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పిపిపి ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన భూములను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని ఆదేశించారు. పట్టణ, స్థానిక సంస్థల్లో ఈ ప్రాజెక్టులు ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించి జూజూజూ.అఊస్త్రఅ.ఖజూఎటటం.అఅ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న భూములను గుర్తించాలని పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ కలెక్టర్లకు చెప్పారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ కార్యదర్శి కె భాస్కర్, దేవాదాయ, ఆర్థిక శాఖల కార్యదర్శి వినయ్ చంద్, ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, ఎంఎస్ఎంఇ సిఇవో విశ్వ, ఆర్‌టిజిఎస్ సిఇవో ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులపై ఆందోళన చెందొద్దు సరిపడ నిల్వలున్నాయి

- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల అవసరం మేరకు తగిన యూరియా, డిఏపి ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. సచివాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ గురువారం నిర్వహించారు. ఆగస్టు మాసానికి 1.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం క్షేత్రస్థాయిలో 2.04లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. డిఏపి 70 వేల మేట్రిక్ టన్నులు అవసరం ఉండగా ప్రుతం 88,248 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వివరించారు. అగ్రిగ్రేడ్ యూరియాను పారిశ్రామిక అవసరాలకు, పశు, కోళ్ల పరిశ్రమల యూనిట్లు, ఆక్వా రైతుల దానా కోసం వినియోగించేందుకు దారి మళ్లించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులతో వెంటనే కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ, పిఎం-కిసాన్‌లలో ఎన్‌పిసిఐ ఇన్‌యాక్టివ్, ఇకెవైసి మ్యాపింగ్ కానీ రైతుల ఖాతాలను వేగవంతంగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. అర్హులైన రైతులందరికీ నిధులు జమయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వర్చువల్‌గా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, డైరెక్టర్ ఢిల్లీ రావు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే టిడిపి అరాచకం

- వైసిపి నేతలు అంబటి రాంబాబు, పేర్ని నాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పులివెందుల జెడ్‌పిటిసి ఎన్నికల్లో ఓటమి భయంతోనే టిడిపి అరాచకానికి పాల్పడుతోందని వైసిపి నేత అంబటి రాంబాబు, పేర్ని నాని ఆరోపించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వారు వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. రోజురోజుకీ చంద్రబాబు గ్రాఫ్ పతనం అవుతోందని, అందువల్లే పులివెందులలో పోలీసుల అండతో అరాచకం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు డైరెక్షన్‌లోనే వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని, గీత దాటిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. పోలీసు అధికారులు లాఅండ్ఆర్డర్ కాపాడాలని తెలిపారు. తాము లేకపోతే పులివెందులలో వైసిపి నాయకుల తలలు తెగేవంటూ ఐపిఎస్ అధికారి కోయ ప్రవీణ్ చెప్పడాన్ని బట్టి ఉద్దేశపూర్వకంగానే హత్య చేసేందుకు టిడిపి నాయకులు కుట్రపన్నారని తెలుస్తోందన్నారు. అలాగే ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తి అనుచిత వ్యాఖ్యానాలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

స్థానిక 'ఉప' పోరుకు రక్షణ చర్యలు తీసుకోండి

- ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి, అమరావతి

స్థానిక సంస్థల ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతల రక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఇసి) హైకోర్టు ఆదేశించింది. ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పోలీసు భద్రత కల్పించడంతో పాటు, సిసిటివిలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను నెట్ క్యాస్టింగ్ చేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి పిటిషన్ వేశారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు స్వతంత్ర పరిశీలకులను నిమించాలని కోరారు. ఈ మేరకు ఎస్ఇసికి వినతిపత్రాలు కూడా సమర్పించామని లాయర్ వడ్లమూడి కిరణ్ కుమార్ గురువారం కోర్టుకు తెలిపారు. దీనికి ఎస్ఇసి న్యాయవాది స్పందిస్తూ పిటిషనర్ వినతిపత్రాన్ని డిజిపికి పంపినట్లు చెప్పారు. ఎన్నికల పర్యవేక్షకులుగా జేసీలు ఉన్నారని తెలిపారు. వాదనలు విన్న జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత కోర్టుల జోక్యం చేసుకునే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. శాంతిభద్రతలకు ఇబ్బంది లేకుండా ఎస్ఇసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రూ.14,369 కోట్లను ఎస్‌హెచ్‌జిలకు అందించాలి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ బ్యాంకులు ఆమోదించిన సూక్ష్మ రుణ ప్రణాళికకు సంబంధించి రూ.14,369 కోట్ల మొత్తాన్ని త్వరితగతిన స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జి)లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన, ఎంఎస్ఎంఇ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో ఆ శాఖ పనితీరుపై సమీక్షా సమావేశాన్ని మంత్రి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1.71 లక్షల ఎస్‌హెచ్‌జిలకు సూక్ష్మ రుణ ప్రణాళిక నిధులు ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. సెర్ప్ ఏర్పాటై 25 ఏళ్లు అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలన్నారు. మండల సమాఖ్యలకు ఎఫ్‌పిఒలకు ఇప్పటి వరకూ ఇచ్చిన సామాజిక పెట్టుబడి నిధి మొత్తాన్ని ఆడిట్ చేయించి నూరు శాతం వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు, పాస్ పుస్తకాలు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సెర్ప్ సిఇఒ వాకాటి అరుణ, అనదపు సిఇఒ శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి సిపిఐ రాష్ట్ర మహాసభ

- పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భావి ప్రజా ఉద్యమ కార్యాచరణకు ఈ నెల 20 నుంచి 25 వరకూ ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభ వేదిక కానుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. మహాసభ పోస్టర్‌ను విజయవాడలోని దాసరి భవన్‌లో ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను సంఘటితం చేసి, పెద్దఎత్తున ఉద్యమించేందుకు మహసభలు కేంద్ర బిందువు కానున్నాయని, ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. మహాసభల సందర్భంగా ఈ నెల 23వ తేదీన సాయంత్రం 3 గంటలకు మహా ప్రదర్శనను, అనంతరం కొత్త మార్కెట్ మైదానంలో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై నూలును అందించాలి

- పిసిసి చీఫ్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నేతన్నలకు నూలును సబ్సిడీపై అందించాలని పిసిసి చీఫ్ వై.ఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జిఎస్‌టి విధించి కేంద్రం వెన్నుపోటు పొడిస్తే, ప్రతి మగ్గానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చామని హామీ ఇచ్చి ఇప్పుడు సగానికి కోత పెట్టి చంద్రబాబు తీరని అన్యాయం చేశారని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో 1.70 లక్షల మగ్గాలు ఉంటే కేవలం 62 వేల మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇచ్చి చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. గత ఎన్నికల్లో చేనేతలకు ఇచ్చిన 25 హామీలను ప్రభుత్వం బుట్టదాఖలు చేసి, చేనేత సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. చేనేతల సంక్షేమానికి 5 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తామని చెప్పిన ప్రధాని మోడి ముష్టి రూ.200 కోట్లు మాత్రమే ఇవ్వడం దారుణమని తెలిపారు. చేనేతలకు సబ్సిడీ కింద బకాయి పడిన రూ.152 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రతి చేనేతకు హెల్త్ కార్డు అందించాలని, భీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

జమ్మూకాశ్మీర్లో పుస్తకాల నిషేధాన్ని వ్యతిరేకించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జమ్మూకాశ్మీర్లో 25 పుస్తకాలను నిషేధించాలనే లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఈ చర్య భావ ప్రకటనా స్వేచ్ఛను నాశనం చేసే అధికార నిరంకుశత్వానికి నిదర్శనమని తెలిపారు. ఇది రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులపై జరిగిన బహిరంగదాడి అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఉగ్రవాదులకు మేలు చేస్తాయని పేర్కొన్నారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతినిధిగా లెఫ్టినెంట్ గరవ్నర్ పనిచేస్తూ ప్రజల, రచయితల, మేధావుల హక్కులను దారుణంగా హరిస్తున్నారని తెలిపారు. కాశ్మీర్ చరిత్రను మరియు ప్రస్తుత తీరుతెన్నులను విశ్లేషించే 25 పుస్తకాలను 'విచ్ఛిన్నవాదం, ఉగ్రవాదానికి మద్దతు' అనే నెపంతో నిషేధించారని పేర్కొన్నారు. వీటిల్లో ఎజి నూరానీ, అనూరాధా భాసిన్, అరుంధతీరాయ్ లాంటి ప్రముఖ రచయితల రచనలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రచయితల అభిప్రాయాల పట్ల భిన్నాభిప్రాయం ఉంటే ప్రజలకు వాస్తవాలు లేదా తమ అభిప్రాయాలు వివరించవచ్చని, కానీ భావాలను ప్రజల్లోకి పోకుండా ఆటంకపరచడం అప్రజాస్వామికమని తెలిపారు. ఈ నిషేధాన్ని తక్షణమే ఉపసంహరించాలని డిమాండు చేశారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర స్థాయి హోదా పునరుద్ధరించాలని, ప్రజలెన్నుకున్న ప్రభుత్వం పూర్తి పరిపాలనాధికారంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇటువంటి చర్యల ద్వారా మాత్రమే జమ్మూకాశ్మీర్ ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడం సాధ్యపడుతుందని, తద్వారా జాతీయ ఐక్యత బలపడుతుందని పేర్కొన్నారు. ఉగ్రవాదుల, దేశ విచ్ఛిన్నకుల కుట్రలను తిప్పి కొట్టవచ్చని తెలిపారు.

'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్'లో 25,807 కేసులు

- డిజిపి హరీష్ కుమార్ గుప్తా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యా సంస్థలకు వంద మీటర్ల పరిధిలో నిషేధిత మత్తు పదార్థాలు విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా చేపట్టిన 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్'లో 25,807 కేసులు నమోదు చేసినట్లు డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,806 షాపులను తనిఖీ చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసులు నమోదు చేసిన వారికి జరిమానా రూ.40,62,092 విధించినట్లు వెల్లడించారు. టిఒఎఫ్ఇఐ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఈగల్, పోలీసు శాఖ సంయుక్త కార్యాచరణలో జూలై 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గంజాయితోపాటు, నిషేధిత మత్తు మందులు, గుట్కా, పోగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరమైన మత్తు పదార్థాల విక్రయాలపై పద్దె ఎత్తున తనిఖీలు జరిపి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కేసుల నమోదులో 3,468 కేసులతో విశాఖపట్నం మొదటి స్థానంలో ఉండగా, 3,115 కేసులతో కాకినాడ రెండవ స్థానంలో ఉన్నాయని తెలిపారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల అమ్మకాలపై ఆంక్షలు కొనసాగిస్తూ, ఇంటెలిజెన్స్ ఆధారంగా రానున్న రోజుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాల భారిన పడకుండా వారిని రక్షించే ఉద్దేశంతో ఈ చర్యలు మరింత పటిష్టంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

నేడు రాయలసీమలో వర్షాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో నేడు రాయలసీమలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారాజురాజు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది.

ఉద్యోగుల బకాయిలపై నోరు మెదపరేం

- ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, ఇతర సమస్యలపై టిడిపి కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదని ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విమర్శించారు. భవిష్యత్ కార్యాచరణపై ఈ నెల 23, 24న విజయవాడలో జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 జులై ఒకటి నుంచి 12వ పిఆర్‌సి ప్రయోజనాలు ఉద్యోగులకు రావాల్సి ఉండగా ఇంతవరకూ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. నివేదిక వచ్చేలోపు మధ్యంతర భృతి ఇస్తారనుకుంటే అది కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2018 జులై ఒకటి నుంచి డిఎ అరియర్స్ రావాలని, 2022 జనవరి ఒకటో తేదీ నుంచి సరెండర్ లీవులు, గ్రాట్యూటీ రావాల్సి ఉందని, మూడు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మొత్తం మీద రూ.25 వేల కోట్లు ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని వివరించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వద్దని, పాత పెన్షన్ విధానం కావాలని సంవత్సరాల తరబడి ఉద్యోగులు పోరాటాలు చేస్తున్నా దాని గురించి ప్రభుత్వాలు మాట్లాడడం లేదని, 12 వేల మందిని రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చినా గత ప్రభుత్వం కేవలం మూడు వేల మందిని రెగ్యులర్ చేసి మిగిలిన వారికి అన్యాయం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని ఆరేడు నెలలుగా ప్రభుత్వాన్ని అడుగుతున్నా ఇంతవరకూ స్పందించలేదని చెప్పారు. ముఖ్యమంత్రితో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో విజయవాడలో జరిగే సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పై సమస్యలపై చర్చించి, అవసరమైతే పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

- హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తివేత

జలమయ మైన రోడ్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్థమైంది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మూసాపేట, అమీర్‌పేట, పంజాగుట్ట, కోఠి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్ మార్గాల్లో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. గచ్చిబౌలిలోని ఖాజాగూడలో 123.5 మి.మీ వర్షపాతం నమోదైంది. శ్రీనగర్ కాలనీలో 111.3 మి.మీ, ఖైరతాబాద్‌లోని సెస్ వద్ద 108.5 మి.మీ, యూసఫ్‌గూడ జోనల్ కమిషనర్ కార్యాలయం సమీపంలో 104.0 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలో కురుస్తున్న భారీ వర్షాలపై ఉన్నతాధికారులతో సిఎస్ రామకృష్ణారావు సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో 250 బృందాలు పనిచేస్తున్నట్లు అధికారులు ఆయనకు తెలిపారు. సహాయక చర్యలకు ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్, హైడ్రా, జీహెచ్ఎంసీ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జీహెచ్ఎంసీ, కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు పనిచేస్తున్నాయని సిఎస్‌కు అధికారులు తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. డ్రైనేజీల మూతలు ఎట్టిపరిస్థితుల్లోనూ తొలగించవద్దని ప్రజలకు సూచించారు. క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. హిమాయత్ సాగర్ గేట్లను పైకి ఎత్తి దిగువ మూసిలోకి వరద నీటిని వదులుతున్నారు. దీంతో దిగువ ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

అప్రమత్తంగా ఉండండి : సిఎం

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం అక్కడి నుంచే సిఎస్ కె.రామకృష్ణారావు, డిజిపి జితెందర్‌తో పాటు జిహెచ్ఎంసి, హైడ్రా కమిషనర్లు, విద్యుత్ విభాగం అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలనీ, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విపత్తు సహాయక బృందాలు అందుబాటులో ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

కొండపై సంచరిస్తున్న చిరుత

జరుట్ల రాంపురంలో చిరుత సంచారం

- భయాందోళనలో సమీప గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి-ఉరవకుండ

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండల పరిధిలోని జరుట్ల రాంపురం గ్రామ కొండపై చిరుత సంచారం కలకలం రేపింది. కొండపై చిరుత సంచరిస్తున్న దృశ్యాన్ని అక్కడున్న వారు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో రావడంతో సమీప గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో దక్షిణ కాశీగా పేరుపొందిన రామలింగేశ్వర దేవస్థానంలో శివుడిని దర్శించుకోవడానికి శ్రావణమాసంలో వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు ఏటా తరలివస్తారు. ఈ పరిస్థితుల్లో ఆలయం పక్కనే ఉన్న కొండపై చిరుత కనిపించడంతో యాత్రికులు, సమీప గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఓ చిరుత కళేబరం కనిపించడం, మరలా ఇప్పుడు చిరుత సంచరించడంతో ఈ ప్రాంతంలో మరెన్నో చిరుతలు ఉన్నట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వర్షాభావంలో సగం రాష్ట్రం

- 11 జిల్లాలు, 360 మండలాల్లో తక్కువ వాన
- వేసవిని తలపిస్తున్న వాతావరణం
- అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- ఖరీఫ్ సాగు అంతంతమాత్రం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఆగస్టు మొదటి వారం పూర్తయినా రాష్ట్రంలో సగభాగం వర్షాభావంలో మగ్గుతోంది. గురువారం సాయంత్రానికి 360 మండలాల్లో ఈపాటికి పడాల్సిన వర్షం కంటే తక్కువ వర్షం నమోదైంది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 679 మండలాలుండగా 53 శాతం మండలాల్లో వర్షపు లోటు నెలకొంది. వర్షాభావం వలన ఖరీఫ్ కాలంలో దాదాపు రెండు మాసాలు గడిచినా పంటల సాగు అంతంతమాత్రంగానే ఉంది. వర్షాధార మెట్ట పంటల సేద్యం బాగా తక్కువ జరిగింది. రాయలసీమలో వేరుశనగ, ఇతర నూనెగింజలు, అపరాలు, పత్తి తగ్గాయి. ఈ సంవత్సరం కాస్త ముందుగా మే 24న కేరళలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. తదుపరి రెండు రోజుల్లో మే 26న మన రాష్ట్రంలోకి ప్రవేశించాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ముందుగా రుతుపవనాలు వచ్చాయన్న వార్తలతో రైతులు ఆనందపడగా, అనంతరం సుదీర్ఘకాలం ముఖంచాటేయడంతో వర్షాలు వెనకపట్టుపట్టాయి. ఆ ధోరణి ఆగస్టు మొదటి వారం వరకు కొనసాగింది. అల్పపీడనం, వాయుగుండం, ఉపరితల ఆవర్తనం వలన కొన్ని ప్రాంతాల్లో, అదీ అడపాదడపా మినహా పంటల సాగుకు సరిపడా వానలు కురవలేదు.

25 శాతం లోటు

జూన్ 1 నుంచి ఆగస్టు 7 వరకు సాధారణ వర్షం 279.9 మిల్లీమీటర్లు పడాల్సి ఉండగా 210.4 మిమీ కురిసింది. నార్మల్‌లో 24.87 శాతం తక్కువ నమోదైంది. జిల్లాలవారీగా సగటు గణాంకాల మేరకు రాష్ట్రంలో 26 జిల్లాలుండగా 11 జిల్లాల్లో తక్కువ వర్షం కురిసింది. తతిమ్మా 15 జిల్లాల్లో సాధారణ

వర్షపాతం నమోదైంది. శ్రీకాకుళం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో తక్కువ వర్షం కురిసింది. అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర ఉక్కపోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. చాలా చోట్ల వాతావరణం వేసవిని తలపిస్తోంది.

నూనెగింజల తగ్గుదల

ఖరీఫ్ పంటల సాగుకు జులై, ఆగస్టు అత్యంత కీలకంకాగా సరిగ్గా ఇప్పుడే చాలా ప్రాంతాల్లో వర్షాభావం నెలకొంది. ఆ ప్రభావం సేద్యంపై పడింది. సీజన్‌లో అన్ని పంటలూ కలుపుకొని 80 లక్షల ఎకరాల్లో సాగు కావాలి. ఆగస్టు 7 నాటికి సాధారణ సాగు 41.57 లక్షల ఎకరాల్లో పంటలు వేయాల్సి ఉండగా 40.47 లక్షల ఎకరాల్లో వేశారు. ఇప్పటికి కావాల్సిన సాధారణ సాగులో 97 శాతం సాగైనట్లు ప్రభుత్వం పేర్కొంది. నిరుడు 40 లక్షల ఎకరాల్లో పంటలు పడ్డాయి. సీజన్‌గా చూసుకుంటే 52 శాతం సేద్యం జరిగింది. చిత్తూరు జిల్లాలో అత్యల్పంగా 22 శాతం పంటలు సాగయ్యాయి. ఆ తర్వాత అన్నమయ్య జిల్లాలో 26 శాతం సాగయ్యాయి. వరి ఇప్పటికి కావాల్సిన సాగు కంటే 17 శాతం ఎక్కువ సాగైందని సర్కారు వెల్లడించింది. పప్పుధాన్యాలు 29 శాతం ఎక్కువ సాగయ్యాయి. మొత్తం ఆహారధాన్యాలు 20 శాతం అధికంగా సాగయ్యాయి. నూనెగింజలు 49 శాతమే సాగయ్యాయి. వేరుశనగ 44 శాతం, పత్తి 88 శాతం వేశారు.

ఆగస్టు 7 నాటికి వర్షాభావ మండలాలు

జిల్లా	మొత్తం మండలాలు	వర్షాభావ మండలాలు
నెల్లూరు	38	34
కడప	36	33
కోనసీమ	22	21
శ్రీకాకుళం	30	20
అన్నమయ్య	30	18
పశ్చిమగోదావరి	20	18
శ్రీసత్యసాయి	32	17
కృష్ణా	26	16
అనకాపలి	24	15
పల్నాడు	28	15
తిరుపతి	34	14
కాకినాడ	21	14
నంద్యాల	30	13
తూర్పుగోదావరి	19	13
చిత్తూరు	32	12
అల్లూరి	22	12
అనంతపురం	32	11
విశాఖ	11	11
ప్రకాశం	39	09
ఎన్‌టిఆం	20	08
బాపట్ల	25	08
విజయనగరం	28	07
మన్యం	15	06
ఏలూరు	28	06
గుంటూరు	18	06
కర్నూలు	26	03

అప్పుల బాధతో ఇద్దరు అన్నదాతల ఆత్మహత్య

ప్రజాశక్తి - మైదుకూరు (వైఎస్‌ఆర్ జిల్లా) ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా)

నాగార్జున చౌదరి

అప్పుల బాధతో రైతు, కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాదకర ఘటనలు వైఎస్‌ఆర్, గుంటూరు జిల్లాల్లో గురువారం చోటుచేసుకున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెం గ్రామానికి చెందిన ముప్పాళ్ల నాగార్జున చౌదరి (38) గతేడాది 24 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యసాయం చేస్తున్నారు. పదెకరాల్లో మిర్చి, ఎనిమిది ఎకరాల్లో పత్తి, నాలుగు ఎకరాల్లో పొగాకు సాగు చేశారు. పెట్టుబడి కోసం రూ.30 లక్షల వరకూ అప్పులు చేశారు. వీటిల్లో కొంత ప్రయివేటు బ్యాంకులు, మరికొంత రుణ దాతల నుండి రుణం పొందారు. మిర్చికి సరైన ధర లేకపోవడంతో పంటను అమ్మకుండా కోల్డ్ స్టోరేజీలో ఉండారు. పొగాకు 60 క్వింటాళ్ల వరకు దిగుబడి రాగా దాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రంలో పేరు నమోదు చేసుకున్నారు. అయితే, కొనడానికి కేంద్రం నుండి ఇంకా పిలుపు రాలేదు. మరోవైపు అప్పులు తీర్చాలనే ఒత్తిళ్లు పెరిగాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన నాగార్జున చౌదరి మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి గుంటూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గురువారం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురాగా కొద్దిసేపటికి ఆయన మృతి చెందారు. వైఎస్‌ఆర్ జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంపల్లెకు చెందిన మూలే ఇంద్రసేనారెడ్డి (41) తనకున్న నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో ఉల్లి, టమోటా పంటలు సాగు చేస్తున్నారు. వ్యవసాయంతోపాటు సప్లయర్స్ దుకాణం కూడా నిర్వహిస్తున్నారు. వ్యవసాయంలో వరుసగా నష్టాలు రావడంతో సుమారు రూ.15 లక్షల వరకు అప్పులపాలయ్యారు. దీంతో, మనస్తాపం చెంది పంట పొలంలోనే చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు తల్లి దండ్రులు, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిటైర్డ్ ఐపిఎస్ రఘువీర్‌పై విచారణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రిటైర్డ్ ఐపిఎస్ అధికారి రఘువీర్ రెడ్డిపై వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ అధికారిగా ఇంటిలిజెన్స్ ఐజి పిహెచ్‌డి రామకృష్ణను, ప్రజెంటింగ్ అధికారిగా డిఐజి షిమునిని నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2024 ఎన్నికల సమయంలో వైసిపి అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరించారని రఘువీర్ అభియోగాలు ఎదుర్కొంటున్నారు.

వివేకా హత్య కేసులో సాక్షులను బెదిరిస్తున్నారు

- ఆ ముగ్గురే చంపినట్లు లేఖ రాసితెచ్చి సంతకం పెట్టమన్నారు
- ఎస్‌పిని కలిసిన అనంతరం విలేకర్లతో సునీత

ప్రజాశక్తి-కడప అర్బన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ ఎన్ సునీత, అల్లుడు ఎన్ రాజశేఖర్‌రెడ్డి గురువారం కడప జిల్లా ఎస్‌పి ఇజి అశోక్ కుమార్‌ను కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలపై సుప్రీం కోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్‌పై ఎస్‌పికి వివరించారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడుతూ వివేకా హత్య కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా రెండ్రోజులుగా చోటు చేసుకుంటున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకానందరెడ్డి హత్య గుర్తుకు వస్తోందన్నారు. తన తండ్రి చనిపోయిన రోజు జరిగిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. ఆ రోజు 2019, మార్చి 15న నాన్న హత్య జరిగిన ప్రదేశంలో గొడ్డలి పోటుతో వివేకా నరకబడి ఉంటే మొదట గుండెపోటు అని చెప్పారని తెలిపారు. పోలీసులు అధికారులను, అక్కడ ముగ్గురు పోలీసు అధికారులువుంటే వారిని బెదిరించి క్రైం సీన్‌ను తుడిచి వేశారని ఆరోపించారు. హత్య తర్వాత నేను వచ్చాక కొందరు వ్యక్తులు లేటర్ తీసుకువచ్చి సి ఆదినారాయణరెడ్డి, ఎస్.వి.సతీష్‌రెడ్డి, బిటెక్ రవి హత్య చేసినట్లు తనను సంతకం చేయాలని కోరారన్నారు. తర్వాత నారాసుర రక్తచరిత్ర అని రాశారన్నారు. ఆ రోజు సాయంత్రం తన పక్కనే ఉండి ఇది టిడిపి వారు చేయించుంటారని చెప్పడంతో తాను కూడా నమ్మానన్నారు. తాను ఎంత బలవంతం చేసినా సంతకం పెట్టలేదని తెలిపారు. అప్పుడు వై.ఎస్.అవినాష్‌రెడ్డి అనుచరులు పోలీసులను, సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లోనూ ఇదే జరుగుతోందన్నారు. ఆరేళ్లుగా కేసుపై పోరాడుతూనే ఉన్నామన్నారు. ఇంత వరకు దోషులకు శిక్ష పడలేదని అసహనం వ్యక్తం చేశారు. తాను, తన భర్త రాజశేఖర్‌రెడ్డి కలిసి నాన్నను హత్య చేయించారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో గొడవలు జరుగుతున్నాయని, తనను రావద్దంటూ తన తల్లి చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనమీద, తన భర్త మీద కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన, బెదిరించిన భయపడే పరిస్థితి ఉండదన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని సునీత స్పష్టం చేశారు.

ఇద్దరు అంతర్ జిల్లాల దొంగలు అరెస్టు

- బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి - కడప అర్బన్

చెడు వ్యసనాలకు అలవాటుపడి, దొంగతనాలు చేయడమే వృత్తిగా చేసుకున్న ఇద్దరు అంతర్ జిల్లాల దొంగలను వైఎస్‌ఆర్ జిల్లా మైదుకూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను ఎస్‌పి అశోక్ కుమార్ గురువారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బద్వేల్ మండలం అట్లూరికి చెందిన జి.వెంకటసుబ్బయ్య, ఎన్.వెంకటసుబ్బయ్య ముఠాగా ఏర్పడి ఎర్రచందనం అక్రమ రవాణా తోపాటు, కడప, నెల్లూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తాళాలు వేసిన ఇళ్లలోకి చొరబడి విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు దోచుకునేవారు. గుంటూరులో ఓ బైక్‌ను దొంగిలించారు. ఈ క్రమంలో కడపలోని పిపి కుంట సమీపంలో నిందితులు సంచరిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి అర కిలో బంగారు ఆభరణాలు, పది కిలోల వెండి వస్తువులు, బైకు, నాటు తుపాకీ, బొలెరో వాహనం, ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. జి.వెంకటసుబ్బయ్యపై ఇప్పటికే కడప, అన్నమయ్య, సత్యసాయి, నెల్లూరు, కాకినాడ జిల్లాలోని పలు బంగారం షాపుల్లో ఆభరణాలను దొంగిలించి అరెస్టై జైలుకెళ్లారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు 28, దొంగతనం కేసులు 38 ఉన్నాయి. పలు దొంగతనం కేసుల్లో ఎన్.వెంకటసుబ్బయ్య జైలుకెళ్లారు. దొంగలను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్‌పి, సిఐలు, ఎస్‌ఐలను ఎస్‌పి అభినందించారు.

ఉపాధి కల్పన ద్వారానే దేశాభివృద్ధి

- తక్షణమే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి
- డివైఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి హిమగ్నరాజ్ భట్టాచార్య డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, సీతమ్మధార

కాకినాడలో మీడియాతో మాట్లాడుతున్న హిమాగ్నరాజ్ భట్టాచార్య

యువతకు ఉపాధి కల్పన ద్వారానే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని డివైఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య అన్నారు. శుక్రవారం కాకినాడలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... దేశంలో 40 ఏళ్లలోపు జనాభా 65 శాతం మంది ఉందని, వీరంతా ఉపాధి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం నిధులు పెంచాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యువతను చైతన్య పరచడానికి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడానికి ఉద్యమానికి సిద్ధం అవుతున్నామని చెప్పారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ... 20 లక్షల మందికి ఉపాధి, నెలకు రూ.మూడు వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మరిచారని విమర్శించారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో రెండు లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. విశాఖ ఉక్కు వంటి పరిశ్రమలను ప్రయివేటుపరం చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల పేరుతో భూములు తీసుకుంటున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం లేదన్నారు. పాఠశాల స్థాయిలోనే క్రీడాకారులను అభివృద్ధి చేయాలని కోరారు. ఉపాధి కల్పన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి డివైఎఫ్ఐ పిలుపునిస్తోందన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి.రమణ, రాజు, శివ, కిరణ్, రమేష్, పిచ్చయ్య పాల్గొన్నారు.

డగ్స్ నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

'డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు' అన్న అంశంపై విశాఖ కంచరపాలెం ఊర్వశి జంక్షన్ వద్ద ఉన్న ఎస్‌టి హాస్టల్‌లో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిమాగ్న భట్టాచార్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశాఖపట్నం నుంచి డ్రగ్స్ విరివిగా దొరుకుతున్నాయని, డ్రగ్స్ కేవలం వ్యక్తిగత సమస్య కాదని, సామాజిక సంక్షోభం అని పేర్కొన్నారు. ఇది ముఖ్యంగా యువతలో వేగంగా వ్యాపిస్తోందన్నారు. ఒక్క తప్పటడుగు ఉజ్వల భవిష్యత్తును ముగిస్తుందని పేర్కొన్నారు. నేడు అనేక నగరాలు పట్టణాలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు కూడా మాదకద్రవ్యాల ఉచ్చులో పడిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డ్రగ్స్‌ను నిరోధానికి ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ట్రంపు దెబ్బకు రొయ్యల రైతు కుదేలు

- అమెరికా సుంకాల పెంపుతో తగ్గిన ధరలు
- పంట చేతికొచ్చే దశలో కోలుకోలేని దెబ్బ
- ఆక్వా రంగంపై ప్రభావం ఉంటుందన్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

మన దేశం నుంచి అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతుండడంతో అక్కడ ఏ నిర్ణయం తీసుకున్నా ఇక్కడ ఈ తీవ్ర ప్రభావం పడుతోంది. అమెరికా అధ్యక్షులు ట్రంప్ భారత్‌ను రష్యాతో వాణిజ్యంపై హెచ్చరిస్తూ సుంకాల పెంపును ప్రకటించారు. తొలుత 25 శాతం సుంకం విధించారు. ఆ తర్వాత మరో 25 శాతం కూడా విధించారు. దీంతో, సుంకం 50 శాతానికి చేరింది. దీంతో, రెండు, మూడు రోజుల్లోనే రొయ్యలు పతనమయ్యాయి. ట్రంప్ ప్రకటనను అడ్డుపెట్టుకొని కూడా వ్యాపారులు ధరలు తగ్గిస్తున్నారని రైతులు చెబుతున్నారు. పంట చేతికి వచ్చే దశలో ఈ పరిణామాలతో వారు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నెల రెండున 'అన్నదాతా-సుఖీభవ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా దర్శి వచ్చిన సిఎం చంద్రబాబు కూడా ట్రంప్ సుంకాల పెంపు ప్రభావం ఆక్వా రంగంపై పడుతుందని చెప్పారు. ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి. ఎగుమతులపైనా ఆంక్షలు, ప్రభావం ఉండడంతో మొత్తంగా ఆక్వా రంగం సంక్షోభంలో పడింది.

ధరల పతనం ఇలా...

ఇటీవల వరకూ 20 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.640 ఉండగా, ఇప్పుడు రూ.590కు పడిపోయింది. 30 కౌంట్ ధర రూ.470, 40 కౌంట్ ధర రూ.380 ఉంది. వీటి ధర సగటున కిలోకు ధర రూ.40 పతనమైంది. ఈ లెక్కన టన్నుకు రూ.4 లక్షల వరకూ నష్టం వాటిల్లుతోంది. వెనామీ రొయ్య వంద కౌంట్ రూ.240 నుంచి రూ.220కు పడిపోయింది.

ఎగుమతుల్లో 20 శాతమే అమెరికాకు..

రాష్ట్రం నుంచి రొయ్యలు అమెరికాకు 20 నుంచి 30 శాతం ఎగుమతి అవుతుంటాయని చినగంజాం ప్రాంత ఆక్వా రైతు మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. ఎక్కువగా శాతం చైనా, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ప్రభావమే ఎక్కువగా ఎగుమతులపై ఉంటుందని చెబుతున్నారు. రొయ్యలను దేశీయ వినియోగం తక్కువగా ఉంది. రెస్టారెంట్లలోనూ వీటిని తక్కువగా వినియోగిస్తున్నారు. ఆక్వా కంపెనీలు కూడా రొయ్యలను విదేశాలకు ఎగుమతిపైనే దృష్టి పెడుతున్నాయి. శింగరాయకొండ వద్ద ఉన్న భారీ ప్రాసెసింగు కంపెనీలు ఎగుమతులపైనే నడుస్తున్నాయి.

నిలిచిన ఎగుమతులు

ఒక కంటైనర్‌లో 16 టన్నులు ఎగుమతి అవుతుంటాయి. దీని విలువ సుమారు రూ.1.28 కోట్ల వరకూ ఉంటుంది. గతంలో ఐదు శాతం ట్యాక్స్ ప్రకారం ఎగుమతిదారులు రూ.6.40 లక్షలు కట్టేవారు. సుంకం 50 శాతానికి పెంపు వల్ల ఇప్పుడు రూ.64 లక్షలు కట్టాలి. దీంతో, ఎగుమతులు నిలిచిపోయాయి. తక్కువ కౌంట్ రొయ్యలను స్థానిక రెస్టారెంట్లు, మార్కెట్లలో అమ్మకాలు చేస్తే ధరలు హెచ్చుతగ్గుల సమయాల్లో నష్టం తగ్గే వీలుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కోస్తా ప్రాంతంలో ఆయువుపట్టుగా ఆక్వా సాగు

ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లోనే కాకుండా కోస్తా జిల్లాల్లో ఆక్వా సాగు ఆయువు పట్టుగా, తీర ప్రాంత ఆర్థికాభివృద్ధికి కీలకంగా ఉంది. మధ్యతరగతి రైతులతోపాటు కంపెనీలు, రాజకీయ నేతలూ ఈ సాగులో ఉన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వేటపాలెం, చినగంజాం, నాగులుప్పలపాడు, ఒంగోలు, కొత్తపట్నం, సింగరాయకొండ, ఉలవపాడు తదితర మండలాల్లో సుమారు 12,500 ఎకరాల్లోపైగా ఆక్వా సాగు ఉంది. వెనామీ, టైగర్ రొయ్యలను సాగు చేస్తున్నారు. రొయ్యల చెరువుల్లో సాగు చేసే వాటిలో 90 శాతం విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

గిరిజన యువకుడిపై వ్యాపారి దాడి

- పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శరీరమంతా గాయాలతో పవన్

బైక్ అద్దె చెల్లించడంలేదన్న కోపంతో గిరిజన యువకుడిని వ్యాపారి చిత్రహింసలకు గురిచేశారు. తన కార్యాలయంలో బంధించి విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ సంఘటన తిరుపతిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... తిరుపతికి చెందిన అనిల్ రెడ్డి ద్విచక్ర వాహనాలను అద్దెకు ఇచ్చే షాపు నిర్వహిస్తున్నారు. ఆయన వద్ద గిరిజనుడైన పవన్ నెల రోజుల క్రితం ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకున్నారు. అయితే, కొంత కాలంగా అద్దె చెల్లించలేక, ద్విచక్ర వాహనాన్ని కుదవ పెట్టి తప్పించుకుకు తిరుగుతున్నారు. ఈ క్రమంలో పవన్ కోసం గాలిస్తున్న అనిల్‌రెడ్డికి రైల్వే స్టేషన్ సమీపంలో కనిపించారు. దీంతో, పవన్‌ను అనిల్ రెడ్డి తన కార్యాలయానికి తీసుకెళ్లారు. అక్కడ తన అనుచరులైన రౌడీ షీటర్ దినేష్ రెడ్డితోపాటు మరి కొందరితో కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దాడి సందర్భంగా తీసిన వీడియోను పవన్ తల్లిదండ్రులకు పంపించి రూ.లక్ష చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో పవన్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు అనిల్ రెడ్డితోపాటు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దినేష్‌రెడ్డి కోసం గాలింపు చేపట్టారు. పవన్‌పై దాడి చేసిన నిందితులపై కిడ్నాప్, హత్యాయత్నం కేసులు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.

సచివాలయ మహిళా ఉద్యోగిని కిడ్నాప్

ప్రజాశక్తి - దేవీపట్నం (అల్లూరి జిల్లా)

కిడ్నాప్‌కు గురైన ఉద్యోగి సోయం సౌమ్యశ్రీ

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని శరభవరం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సోయం సౌమ్యశ్రీ విధులకు హాజరవుతుండగా ఎనిమిది మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆమెను కిడ్నాప్ చేశారు. ఆ సమయంలో శరభవరం సచివాలయంలో ఉన్న పలువురు పెద్దపెద్ద కేకలు వేస్తూ పరుగెత్తినా కారులో ఎక్కించుకుని పరారయ్యారు. వెంటనే సచివాలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. గతంలోనూ పూడిపల్లి సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సమయంలో ఆమెను కొంతమంది కిడ్నాప్ చేశారు. అప్పట్లో కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆమెను రక్షించగలిగారు. తనకు ఇష్టం లేకుండా పెళ్లి చేస్తున్నారని, అందుకే ఇంటి నుండి వెళ్లిపోయానని అప్పట్లో ఆమె పోలీసులకు తెలిపారు.

శ్రీవారిసేవలో మంత్రి సత్యప్రసాద్

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీ వారిని గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో రెవెన్యూ శాఖమంత్రి అనగని సత్యప్రసాద్ దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆలయం వెలుపల మీడియాతో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తుందని... మొన్న అన్నదాతా సుఖీభవ, ఇవాళ చేనేత కార్మికులకు..అలాగే నాయీ బ్రాహ్మణులకు ఉచిత కరెంటు ఇస్తున్నట్టు...రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు.

విరాళం చెక్కును చైర్మన్‌కు అందజేస్తున్న దాత

ఎస్‌వి ప్రాణదానం ట్రస్ట్‌కు రూ. కోటి విరాళం

తిరుమల ఎస్‌వి ప్రాణదాన ట్రస్టుకు సికెపిసి ప్రాపర్టీస్ ఎండి చిరాగ్ పురుషోత్తం రూ.కోటి రూపాయల విరాళాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు అందజేశారు.

ఎంపి అవినాష్‌రెడ్డిపై కేసు నమోదు

- పలు టివి ఛానళ్లకు నోటీసులు

ప్రజాశక్తి - పులివెందులటౌన్

పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారంటూ కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు రెండ్రోజులుగా చోటు చేసుకున్న ఘర్షణలలో టిడిపి, వైసిపి ఇరు పార్టీల నాయకులపై నాలుగు కేసులు నమోదయ్యాయి. పులివెందుల మండలం నల్లగొండవారిపల్లె గ్రామంలో బుధవారం టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణలో టిడిపికి చెందిన ధనుంజయ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించి, దాడి చేశారనే ఫిర్యాదు మేరకు వైసిపి నేతలు వేల్పుల రామలింగారెడ్డి, హేమాద్రితో సహా 50 మందిపై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. అదే గ్రామంలో వైసిపి నాయకుడు వేల్పుల రామలింగారెడ్డి ఫిర్యాదు మేరకు టిడిపి నాయకులు జయభారత్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డితో సహా 16 మందిపై కేసులు నమోదయ్యాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఈ నెల 6న అనుమతి లేకుండా పులివెందుల వైసిపి క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు ఎంపి అవినాష్‌రెడ్డి అధ్యర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు ఎంపిడిఒ కృష్ణమూర్తి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఎంపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డితో సహా 150 మంది వైసిపి నాయకులపై ఎన్నికల ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేశారు.

సాక్షి టివి, టివి9, ఎన్‌టివి చానళ్లకు పోలీసులు నోటీసులు

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ నల్లగొండువారిపల్లి ఘటనపై కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ప్రసారం చేశారని ఆరోపిస్తూ సాక్షి టివి, టివి9, ఎన్‌టివి ఛానళ్ల మీడియా ప్రతినిధులకు, యాజమాన్యాలకు పులివెందుల పోలీస్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మూడ్రోజుల్లోగా నోటీసులకు వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో వారిపై చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు.

ఎల్ఐసి ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ1లో రూ.10,957 కోట్ల లాభాలు

ముంబయి : దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 4 శాతం వృద్ధితో రూ.10,957 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.10,544 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1,14,230.23 కోట్ల నికర ప్రీమియం ఆదాయం చోటు చేసుకోగా.. గడిచిన క్యూ1లో 4.7 శాతం పెరిగి రూ.1,19,618.41 కోట్లకు చేరింది. కొత్త వ్యాపారం 20.75 శాతం పెరిగి రూ.1,944 కోట్లుగా నమోదయ్యింది. "ఏడాదికేడాదితో పోల్చితే నూతన వ్యాపారం భారీగా పెరిగింది. మరోవైపు వ్యయ నిష్పత్తి 10.47 శాతం తగ్గింది." అని ఎల్ఐసి సిఇఒ, ఎండి ఆర్ దొరైస్వామి తెలిపారు. 2025 జూన్ ముగింపు నాటికి ఎల్ఐసి ఆస్తుల నిర్వహణ విలువ (ఎయుఎం) 6.47 శాతం పెరిగి రూ.57.05 లక్షల కోట్లకు చేరింది. భారత స్థూల బీమా వ్యాపారంలో 63.51 శాతం మార్కెట్ వాటాతో ఈ రంగంలో ఆధిక్యతను కలిగి ఉన్నట్లు ఎల్ఐసి వెల్లడించింది. గడిచిన జూన్ త్రైమాసికంలో కొత్తగా వ్యక్తిగత సెగ్మెంట్‌లో 30,39,709 పాలసీలను విక్రయించింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని 35,65,519 పాలసీలతో పోల్చితే 14.75 శాతం పెరుగుదల నమోదయ్యిందని ఎల్ఐసి తెలిపింది.

ఐదో ఏడాది జీతం తీసుకోని ముకేష్ అంబానీ

హైదరాబాద్ :రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ వరుసగా ఐదో ఏడాది జీతం తీసుకోలేదని ఆ కంపెనీ వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీతం, భత్యాలు, ప్రోత్సాహకాలు ఏమీ తీసుకోలేదని సంస్థ వార్షిక నివేదిక పేర్కొంది. 2020-21 నుంచి జీతం తీసుకోవడం లేదు.

సంపాదకీయం

భావ ప్రకటనాస్వేచ్ఛపై దాడి

జమ్మూ కాశ్మీర్ చరిత్ర, సమస్యలపై చర్చించే 25 పుస్తకాల మీద అక్కడి లెఫ్టినెంట్ గవర్నరు మనోజ్ సిన్హా నిషేధం విధించటం భావప్రకటనా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి. తమకు నచ్చని అభిప్రాయాలు, సంఘటనలూ చరిత్రలో కనపడకూడదని, సంభాషణల్లో వినపడకూడదని భావించే నిరంకుశ ధోరణికి పరాకాష్ట. దాదాపు వందేళ్ల క్రితం ఆంధ్ర విశ్వవిద్యాలయం లైబ్రరీలో కమ్యూనిస్టు సాహిత్యాన్ని అధికారులు దాచేసే ప్రయత్నం చేయటాన్ని ఎద్దేవా చేస్తూ... ప్రముఖ పరిశోధకుడు ఆరుద్ర 'సన్నికాలు దాచేస్తే పెళ్లాగిపోతుందా?' అని వ్యాఖ్యానించారు. అదే విశ్వ విద్యాలయ ప్రాంగణంలోనే అబ్బూరి రామకృష్ణారావు అందించిన అభ్యుదయ రచయితల మేనిఫెస్టో చదివే శ్రీశ్రీ అరుణారుణ కిరణాల ఆగమనాన్ని ఆహ్వానిస్తూ 'మహా ప్రస్థానం' గీతాలు రాశాడు. దాచేస్తే, నిషేధిస్తే చరిత్ర నిరంకుశ పునాదుల కింద అణగిపోదు. ఆగిపోదు. ఆ పుస్తకాల్లో భావాలకు, నిజాలకు నికరమైన బలం ఉంటే అది అంతకంతై ప్రజ్వలిస్తుంది. అరచేత్తో సూర్యోదయాన్ని ఆపలేమన్న సార్వత్రిక సత్యాన్ని ప్రబోధిస్తుంది. ఈలోగా బయటపడేది నిషేధం నెపంతో భిన్నాభిప్రాయాల గొంతునొక్కే పాలకుల దుష్ట పన్నాగం, దుర్బుద్ధీ మాత్రమే!

పుస్తకాలు నోరు తెరవని మహావక్తలు. రచయితలు తాము చెప్పదలుచుకున్న విషయాలను సోదాహరణంగా వివరించే ప్రయత్నం చేస్తారు. తమ రచనకు బలం చేకూర్చే సంఘటనలు, గణాంకాలు జోడిస్తారు. సృజనాత్మక సాహిత్యమైతే ఎంచుకున్న అంశం చుట్టూ కథాకథనాలు అందంగా అల్లుతారు. ఆయా పుస్తకాల్లోని మంచిచెడ్డలను గ్రహించటం, తమకున్న జ్ఞానంతో బేరీజు వేసుకోవటం పాఠకుల పని. ప్రజలకు నచ్చితే పుస్తకం వర్ధిల్లుతుంది. ఒప్పకపోతే మూలకు చేరుతుంది. ఆయా పుస్తకాల్లోని చరిత్రపైనో, సంఘటనలపైనో అభ్యంతరాలు, భిన్నాభిప్రాయాలు ఉంటే ఎవరైనా వ్యక్తం చేయొచ్చు. చర్చించవొచ్చు. తప్పొప్పులపై సోదాహరణంగా వివరించొచ్చు. ఇదంతా ప్రజాస్వామ్యబద్ధంగా సాగాల్సిన ప్రక్రియ. ఒక సమాజంలోని మనుషులందరూ ఒకే రకమైన అభిప్రాయాలతో ఉండాల్సిన అవసరం లేదు. ఏది సత్యమో, ఏది అసత్యమో, ఏది అనుసరణీయమో, ఏది అభ్యంతరకరమో తేల్చాల్సింది వివేచనతో తర్కించే ప్రజలు తప్ప వేరె-వరూ కాదు.

కాశ్మీర్ ప్రజల అభిప్రాయాలకు, ఆకాంక్షలకు వీసమెత్తు విలువ కూడా ఇవ్వకుండా ఆరేళ్ల క్రితం రాష్ట్ర హోదాను తెగనరికిన మోడీ సర్కారు - ఇప్పటికీ అదే ధోరణిని కొనసాగిస్తోంది. మోడీ తొలి మంత్రివర్గంలో రైల్వే శాఖ సహాయమంత్రిగా, తరువాత సమాచార శాఖ మంత్రిగా పనిచేసిన మనోజ్ సిన్హా 2020లో జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ గిరీలో కుదిరారు. బిజెపి అజెండాకు అనుగుణంగా తరచూ నిర్ణయాలు గైకొంటారు. దానికి కొనసాగింపే ఈనెల ఐదో తేదీన 25 పుస్తకాలను నిషేధిస్తూ వెలువరించిన ఉత్తర్వు. ఎజి నూరాని, అరుంధతీరాయ్, అనురాధా బాసిన్, సుమత్రా బోస్ వంటి ప్రఖ్యాత రచయితల పుస్తకాలు ఈ నిషేధిత జాబితాలో ఉన్నాయి. ఈ అప్రజాస్వామిక నిర్ణయం రచయితలను, మేధావులను విస్మయానికి గురి చేసింది. సాహిత్య సాంస్కృతిక కళారంగాల మీద, పత్రికలూ పుస్తకాల మీదా నిషేధాలూ, నియంత్రణలు విధించటం బ్రిటీషు కాలంలో హెచ్చుగా సాగింది. మాలపల్లి నవల, మాకొద్దీ తెల్లదొరతనం గేయం ... వంటివి ఇలా నిషేధానికి గురైనవే! చిట్ట చివరికి ఏం జరిగింది? నియంత్రించాలనుకున్న పాలకులు పలాయనం చిత్తగించారు. ఆ నవల, పాట చరిత్రగానూ, స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిగానూ జన హృదయాల్లో మిగిలాయి.

ప్రస్తుతం దేశంలో చరిత్ర, సాంస్కృతిక ప్రాంగణాలు విద్వేష విష బీజాలతో నింపబడుతున్న దృశ్యం దేశభక్తులను ఆందోళనకు గురి చేస్తోంది. విచ్ఛిన్నకర ఉద్దేశ్యాలతో ప్రజల సామరస్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని చెదరగొట్టే సంకుచిత భావవ్యాప్తి ఉధృతంగా సాగుతోంది. విజ్ఞత గల పాలకులు అలాంటి విద్వేష శక్తులను నియంత్రించాలి. సహనాన్ని, సంయమనాన్ని, సహోదర భావాన్ని, భిన్నాభిప్రాయాలను గౌరవించే జ్ఞానశీలతనీ పెంచే చర్యలను చేపట్టాలి. పుస్తకాలను నిషేధించడమంటే- రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనాస్వేచ్ఛను హరించటమే! తెలుసుకునే, చదువుకునే ప్రజల హక్కును నిరాకరించటమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చటమే! లెఫ్టినెంట్ గవర్నరు తన అర్థరహిత చర్యను ఉపసంహరించుకోవాలి.

మహనీయుల మాట



మానవ జాతి సృష్టించిన వనరులన్నిటి పరిజ్ఞానంతో మీ మనసుల్ని సుసంపన్నం చేసుకున్నప్పుడే మీరు కమ్యూనిస్టులు కాగలరు.

- వి.ఐ. లెనిన్

ఆదివాసుల హక్కులు, సంస్కృతి, మనుగడకు పోరాటం

సందర్భం

ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారు. భారత దేశంలో 705 ఆదివాసీ తెగల్లో సుమారు 10 కోట్ల మంది జీవిస్తున్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఆదివాసుల రాజ్యాంగ హక్కులను గుర్తించడానికి నిరాకరిస్తున్నది. అడవులపై ఆదివాసులు సాధించిన హక్కులను తొలగించి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పిస్తున్నది. ప్రపంచ ఆదివాసుల అస్తిత్వాన్ని రక్షించాలంటే వారికి రాజ్యాంగ పరమైన హక్కులు వుండాలి. అడవిపై పూర్తి హక్కులు వుండాలి. వీటితో పాటుగా వారి భాష, సంస్కృతి రక్షణకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేదిక మీద నినదించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జీవో నంబర్ 3 ప్రాధాన్యత

భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు అడవులు, భూములపై అధికారాలు కల్పించింది. షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 30,32,34 ప్రకారం ఎంఎల్ఎ, ఎంపీ స్థానాలు, పీసా చట్టం ప్రకారం సర్పంచ్, ఎంపిపి స్థానాలలో ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించింది. రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా ఆదివాసీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. జీవో నెం.3 స్థానంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి. కోర్టుల జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో జీవో నంబర్ 3 చట్టబద్ధత ఉండగా 19 శాఖల్లో 36 రకాల ఉద్యోగాలు ఆదివాసీలకు హక్కుగా పొందేవారు. 2020లో సుప్రీంకోర్టు జీవో నంబర్ 3 రద్దు చెయ్యడంతో ఏజెన్సీలో హక్కుగా పొందే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి. జీవో నంబర్ 3 చట్టబద్ధత ఉండగా ఏజెన్సీ ప్రాంతాల్లో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పేరుతో వందలాది పోస్టులు ఆదివాసీ యేతరులు లబ్ధి పొందారు. జీవో నంబర్ 3 రద్దు అనంతర కాలంలో సచివాలయం, మెడికల్, విద్యాశాఖ, ఐసిడిఎస్, ఏకలవ్య స్కూలు, పాడేరు మెడికల్ కాలేజీ పోస్టుల నియామకంలో ఆదివాసులకు 6 శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాసులు వందలాది ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్లో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాలకు తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్ర ఏజెన్సీ ఐటిడిఎ పరిధిలో 766 ఉపాధ్యాయ పోస్టులు నోటిపై చేస్తే ఆదివాసీలకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే. ఆదివాసీ ప్రాంతాల్లో 94 శాతం నివాసం ఉన్న ఆదివాసులకు 6 శాతం పోస్టులు, నివాసం ఉన్న గిరిజనేతరులకు మాత్రం 94 శాతం పోస్టులు దక్కడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ, ఇతర ఆదివాసీ సంఘాల పోరాటంతో సిఎంఓ కార్యాలయంతో చర్చల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశం అనంతరం ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేశారు. రంపచోడవరం, పార్వతీపురం మన్యం, పాడేరు ఐటిడిఎలో జీవో నంబర్ 3 చట్టబద్ధతపై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం మాత్రం జీవో నంబర్ 3 చట్టబద్ధతకు మూడు ఆప్షన్లను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదివాసీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్లైన యాభై, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం 100 శాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేస్తూ...మరోవైపు మెగా డిఎస్సీలో ఆదివాసులకు 6 శాతం రిజర్వేషన్ అమలుకు పూనుకుని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. మెగా డిఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తూ పోరాడుతున్నది.

కిల్లో సురేంద్ర

> 2006లో సవరించిన వన్యప్రాణుల రక్షణ చట్టంలోని సెక్షన్ 38(5) ప్రకారం, చట్టం కింద నియమించబడిన కమిటీలు శాస్త్రీయ అంచనా ద్వారా... ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని ముఖ్యమైన వన్యప్రాణుల నివాస స్థలంగా ప్రకటిస్తే, ఆ ప్రాంత నిర్వహణ కోసం స్థానిక గ్రామ సభలను సంప్రదించాలి. అటవీ హక్కుల చట్టం ప్రకారం, హక్కులను గుర్తించడం ఒక షరతు. ఇంకా, పునరావాసం అవసరమని భావిస్తే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధిత కుటుంబాల సమ్మతితో పునరావాసం కల్పించాలి. ప్రభావితమైన పెద్ద ప్రాంతాలకు, అటవీ హక్కుల చట్టం ప్రకారం గ్రామసభ సమ్మతి అవసరం. అయితే, ఈ ప్రాంతాలలోని వర్గాల హక్కులను గుర్తించే చట్టాల యొక్క ఈ నిబంధనలన్నిటినీ మోడీ ప్రభుత్వం స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది.

ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ఎఎస్ఆర్ జిల్లా: ఆదివాసులు అత్యధికంగా నిర్వాసితులు అవుతున్న ప్రాంతం

దేశంలోకెల్లా అత్యధిక మంది ఆదివాసులను జల సమాధి చేస్తున్న జిల్లాలో అల్లూరి సీతారామరాజు జిల్లా మాత్రమే. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 9 మండలాలలోని 270 గ్రామాలలో సుమారు 2.50 లక్షల మంది ఆదివాసులు జల సమాధి అవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు, ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను గాలికొదిలేశాయి. ఆదివాసుల అడవులను అదాని పరం చేస్తున్నాయి. అటవీ హక్కుల చట్టాన్ని బలహీన పరచి అల్లూరి సీతారామరాజు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో అపారమైన సహజ వనరులు ఉన్న అడవులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నాయి.

అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన అనంతగిరి, కొయ్యూరు, చింతపల్లి, దేవరపల్లి, వేపాడ మండలాల్లో పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు, ఎర్రవరం, చింతలపూడి, మారికలో అదాని ఎనర్జీ, నవయుగ ప్రైవేట్ కంపెనీలకు హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. సుమారు 7 వేల ఎకరాల అటవీ భూములు అదానీ ఎనర్జీ తదితర సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాన్ని 800 మెగావాట్ల నుండి 1800 మెగావాట్లకు, చింతలపూడి, మారిక మధ్యలో నిర్మాణ సామర్థ్యాన్ని 600 మెగావాట్ల నుండి 900 మెగావాట్లకు పెంచుతూ జీవో నంబర్ 51 జారీ చేసింది. ఆదివాసులకు నష్టం కల్గిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. పీసా గ్రామసభ ఆమోదం లేకుండా 1/70, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించి షెడ్యూల్ ప్రాంతంలో ప్రైవేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాలకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు నష్టం కలిగిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని, 1/70, అటవి హక్కుల, పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. దేవరాపల్లి మారిక గిరిజన సబ్ ప్లాన్ ప్రాంతంలో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణంపై 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి ఆదివాసుల ఆమోదం లేకుండా ముందుకెళ్తున్నది. హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ఆపాలని ఆదివాసి గిరిజన సంఘం పోరాటం చేస్తున్నది.

దేశంలో ఆదివాసీ ప్రాంతాల్లో ఆయుధ కర్మాగారం, ఏనుగుల కారిడార్లు, వన్యప్రాణుల పార్కులు, టైగర్ జోన్లు ఏర్పాటు చేస్తూ వేలాది ఎకరాల అటవీ భూములను సేకరించి లక్షలాది మంది ఆదివాసులను అడవి నుండి గెంటివేస్తున్నది. బొగ్గు, బాక్సైట్ తదితర మైనింగ్ తవ్వకాల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్షలాది ఎకరాల అటవీ భూములను ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేసి లక్షలాది మంది ఆదివాసులను నిర్వాసితులు చేస్తున్నది.

జనగణనలో ఆదివాసులకు ప్రత్యేక కాలమ్ వుండాలి

దేశవ్యాప్తంగా ఆదివాసులు సుమారు 10 కోట్ల మంది జీవిస్తున్నారు. కేంద్రం చేపట్టే జనగణన ఎన్యూమరేషన్ లెక్కింపులో ఆదివాసులకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చెయ్యాలి. ఎన్యూమరేషన్ పత్రాల్లో ప్రస్తుతం పేర్కొన్న ఆరు మతాలతోపాటు ఆదివాసీ ఎస్టీ మత విశ్వాసం పేరిట కాలమ్‌ను పొందుపరచాలి. ఆదివాసుల ప్రజాస్వామిక, రాజ్యాంగపరమైన హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలి.

అటవీ హక్కుల చట్టాన్ని బలహీనపరచి కార్పొరేట్ సంస్థలకు అప్పగింత

భారతీయ అటవీ చట్టం 1927 ఆదివాసీలు, అటవీ వాసులను ఆక్రమణదారులుగా ముద్ర వేయడం ద్వారా అడవి ఆక్రమణకు వలసవాద విధానాన్ని చట్టబద్ధం చేసింది. అటవీ హక్కుల చట్టం-2006 ప్రవేశికలో పేర్కొన్నట్లుగా, ఈ 'చారిత్రక అన్యాయాన్ని' కనీసం పాక్షికంగా పరిష్కరించడానికి వంద సంవత్సరాలు పట్టింది. అయితే పెట్టుబడిదారీ, నయా ఉదారవాద విధానాల కింద అన్నింటి కంటే ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ పదేళ్ల పాలనలో అటవీ హక్కుల చట్టాన్ని అనేక విధాలుగా బలహీనపరిచాయి. ఈ చట్టం అమలు చాలా పేలవంగా ఉంది. ఎందుకంటే ఇది అడవులను, అటవీ సంపదను కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించడానికి ప్రధాన అవరోధంగా పరిగణించబడుతుంది.

ఏప్రిల్ 2025 నాటికి, వ్యక్తిగత అటవీ హక్కుల గుర్తింపు కోసం చేసిన 49 లక్షలకు పైగా క్లెయిమ్‌లలో, సగం కంటే తక్కువ, అంటే 23.8 లక్షలు (49 శాతం) ఆమోదించబడినట్లు కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ చూపిస్తున్నది. కమ్యూనిటీ అటవీ క్లెయిమ్‌ల కోసం 2.09 లక్షల క్లెయిమ్‌లు చేయబడ్డాయి. కానీ 1.21 లక్షలు మాత్రమే ఆమోదం పొందాయి. తిరస్కరించిన వాటిలో ఎక్కువ, క్లెయిమ్‌దారులకు సరైన చట్టపరమైన పరిష్కార విధానాలు లేకుండానే తిరస్కరించబడ్డాయి. విశ్లేషణ ప్రకారం 36.43 శాతం క్లెయిమ్‌లు తిరస్కరించబడ్డాయి. 14.45 శాతం ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి.

అటవీ హక్కుల చట్ట రాజ్యాంగ చెల్లుబాటుపై సవాలు చేస్తున్న కేసు ఇప్పటికీ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇది గిరిజనుల హక్కులపై కత్తిలా వేలాడుతోంది. దీనిని చాలా కాలం క్రితమే కొట్టివేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం స్వయంగా గిరిజనుల హక్కులను తొలగించాలని చూస్తోంది. ఈ కారణంగా, ప్రభుత్వం చట్టపరమైన సవాలును అస్సలు పట్టించుకోవడంలేదు. అటవీ భూమిని కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. అడవులను ప్రైవేట్ కంపెనీలకు అప్పగిస్తున్నది.

ఆగస్టు 2023లో పార్లమెంటుకు సమర్పించిన సమాచారం ప్రకారం, 2008 నుండి 3.9 లక్షల హెక్టార్ల అటవీ భూమిని 'ప్రాజెక్టులకు' మళ్లించారు. 2014లో బిజెపి ప్రభుత్వం ఏర్పడి మోడీ ప్రధాని అయినప్పటి నుండి మళ్లింపు అత్యధికంగా జరిగింది. దీనికి, మోడీ ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టాన్ని వేగంగా సరళీకరించడం సహాయపడింది. మైనింగ్, నీటిపారుదల, విద్యుత్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వంటి ప్రైవేట్ ప్రాజెక్టుల కోసం ఈ మళ్లింపులో ఎక్కువ భాగం జరిగింది. ఇందులో గత ఐదు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా ప్రైవేట్ మైనింగ్ కంపెనీలు 46,759 ఎకరాల అటవీ భూమిని మైనింగ్ కోసం మాత్రమే మళ్లించాయి. 2019 ఏప్రిల్ 1, 2025 మార్చి 31 మధ్య, పర్యావరణ మంత్రిత్వ శాఖ 17 రాష్ట్రాలకు అటవీ భూమిలో ఖనిజాలు, బొగ్గును తవ్వడానికి 179 అనుమతులను ఇచ్చింది. భారతదేశం అంతటా ప్రస్తుతం ఓపెన్ కాస్ట్ మైనింగ్ పద్ధతి వున్నది. ఈ పద్ధతిని "స్లాటర్ మైనింగ్" అని పిలుస్తారు. అటవీ భూమిని బదిలీ చేయడం గురించి మాత్రమే కాదు. ఇది చుట్టుపక్కల ప్రాంతాలలో భారీ కాలుష్యానికి కారణమవుతుంది. నీటి వనరులను దెబ్బ తీస్తుంది. నేల, చెట్లు, వృక్ష సంపదతో పాటుగా అన్ని జాతులు ప్రభావితమవుతాయి. దీనివల్ల ప్రతి ప్రాజెక్టుకు లక్షలాది చెట్లు నరికివేయబడతాయి. గిరిజన జనాభా గణనీయంగా ఉన్న ప్రాంతాలలో డెబ్బై శాతం మైనింగ్ జరుగుతుంది. అలాంటి ప్రాజెక్టులు అత్యంత హాని కలిగిస్తాయి. అటవీ హక్కుల చట్టం అమలులోకి వస్తే, అడవులను ప్రైవేట్ నియంత్రణకు అప్పగించడం మరింత కష్టమవుతుంది. అటవీ హక్కుల చట్టం అమలులో ఇదే ప్రధాన అడ్డంకి. రక్షిత ప్రాంతాల విస్తరణ ప్రభావిత కుటుంబాల చట్టపరమైన హక్కులను విస్మరిస్తుంది.

మోడీ ప్రభుత్వం చట్టవిరుద్ధమైన ప్రక్రియ ద్వారా 'రక్షిత' భూమి మొత్తాన్ని గణనీయంగా పెంచింది. 2006లో సవరించిన వన్యప్రాణుల రక్షణ చట్టంలోని సెక్షన్ 38(5) ప్రకారం, చట్టం కింద నియమించబడిన కమిటీలు శాస్త్రీయ అంచనా ద్వారా...ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని ముఖ్యమైన వన్యప్రాణుల నివాస స్థలంగా ప్రకటిస్తే, ఆ ప్రాంత నిర్వహణ కోసం స్థానిక గ్రామ సభలను సంప్రదించాలి. అటవీ హక్కుల చట్టం ప్రకారం, హక్కులను గుర్తించడం ఒక షరతు. ఇంకా, పునరావాసం అవసరమని భావిస్తే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధిత కుటుంబాల సమ్మతితో పునరావాసం కల్పించాలి. ప్రభావితమైన పెద్ద ప్రాంతాలకు, అటవీ హక్కుల చట్టం ప్రకారం గ్రామసభ సమ్మతి అవసరం. అయితే, ఈ ప్రాంతాలలోని వర్గాల హక్కులను గుర్తించే చట్టాల యొక్క ఈ నిబంధనలన్నిటినీ మోడీ ప్రభుత్వం స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది. ఉదాహరణకు, 2014లో రక్షిత ప్రాంతాల సంఖ్య దాదాపు 740గా ఉంది. దీని విస్తీర్ణం 161,081.622 కి.మీ. ఇది నవంబర్ 2023 నాటికి 175,169.422 కి.మీ కు (భారతదేశ భౌగోళిక ప్రాంతంలో 5.32 శాతం) విస్తరించి ఉన్న 1,014 రక్షిత ప్రాంతాలకు పెరిగింది. ఫిబ్రవరి 2025 నాటికి, ఈ సంఖ్య 1,022 రక్షిత ప్రాంతాలకు పెరిగిందని నివేదించబడింది. అందువల్ల, 2015 నుండి 2025 వరకు రక్షిత ప్రాంతాలు, కారిడార్‌ల కోసం కేటాయించిన మొత్తం అదనపు భూమి దాదాపు 16,000-17,000 కి.మీ. విస్తీర్ణంలో ఉన్నాయి. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసులకు అడవిపై హక్కుల రక్షణకై పోరాటానికి సన్నద్ధం కావాలి.

/వ్యాసకర్త ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెల్ : 9490630715 /

టి పాలిటిక్స్‌లో కాంబినేషన్ల కబుర్లు

- పీపీ

> బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. ఇందులో మళ్లీ టిడిపి, జనసేన, బిజెపితో కలసి కూటమి తేవాలని తంటాలు పడుతుంటాయి. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు మనిషంటూ బిఆర్ఎస్ రాత్రి పగలు ఆరోపిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, కెసిఆర్ కుట్రపూరితంగా కలసి వ్యవహరిస్తున్నారని టిడిపి అంటుంటుంది. మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తుంటుంది.

తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని ఆరోపిస్తుంటాయి. ఉదాహరణకు బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. ఇందులో మళ్లీ టిడిపి, జనసేన, బిజెపితో కలసి కూటమి తేవాలని తంటాలు పడుతుంటాయి. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు మనిషంటూ బిఆర్ఎస్ రాత్రి పగలు ఆరోపిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, కెసిఆర్ కుట్రపూరితంగా కలసి వ్యవహరిస్తున్నారని టిడిపి అంటుంటుంది. తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయ సంకేతాలు ఏంటని ఆయన సన్నిహితుల దగ్గర అంటున్న మాట. అయితే స్వయంగా రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్ లోకి వచ్చిన వారు కావడం విశేషం. ఇలా మూడు పార్టీలూ చుట్టి వచ్చినవారు టి పాలిటిక్స్‌లో ఇంకా చాలా మందే వున్నారు. ఇందులో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తుంటుంది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ఎవరితోనో చెప్పగలవారెవ్వరు?

గోపాల పలుకుల వివాదం

అదూర్ గోపాలకృష్ణన్ మళయాలంలోనే గాక దేశమంతటా సమాంతర చిత్రాల దర్శకుడుగా ప్రసిద్ధి. అనేక అవార్డు చిత్రాలందించిన ప్రతిభావంతుడు. అయితే ఇటీవల ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు మాత్రం విమర్శల పాలవడమే గాక వివాదానికి కారణమైనాయి. సున్నితమైన అంశాలను స్పృశించేప్పుడు వుండాల్సిన మెళకువ, ఉపయోగించే భాష విషయంలో నిర్లక్ష్యం ఇందుకు కారణమైనాయి. కేరళ ప్రభుత్వం మళయాలంలో మహిళలు, ఎస్.సి వర్గాలకు చెందిన ఔత్సాహిక చిత్ర నిర్దేశకులను ప్రోత్సహించడం కోసం ఒక పథకం ప్రవేశపెట్టింది. ఆ తరగతులకు చెందిన వారు ముందుకొస్తే కోటిన్నర రూపాయల సబ్సిడీ అందజేస్తానన్నది. దీనిపై అదూర్ మాట్లాడుతూ సృజనరంగంలో కులాలవారీ చూడకూడదని వ్యాఖ్యానించారు. వారికి గనక సబ్సిడీ ఇచ్చేట్టయితే కనీస అవగాహన వుండేట్టు చూడాలన్నారు. లేకపోతే పథకం దుర్వినియోగం అవుతుందని విమర్శించారు. సహజంగానే ఈ మాటలు దళిత వర్గాలకూ మహిళలకు కష్టం కలిగించాయి. ఆ తరగతులకు చెందిన వారు ప్రతిభ లేనివారన్నట్టు మాట్లాడటంపై విమర్శలు వచ్చాయి. నిజానికి ఈ పథకం కింద సహాయం అందాలంటే చాలా కమిటీల అధ్యయనం, పరిశీలన తర్వాతనే జరుగుతుంది. కానీ అదూర్ మాత్రం ఇదేదో తేలిగ్గా ఇచ్చేస్తారన్నట్టు మాట్లాడేశారు. నిజానికి గతం నుంచి ఈ పథకం వున్నా నిజంగా ఆ ఆఫర్ సద్వినియోగం చేసుకున్నవారు కొందరేనని అధికార వర్గాలు వెల్లడించాయి. సినిమాటోగ్రఫీ మంత్రి షాజీ చెరియన్, కేరళ సిపిఎం కార్యదర్శి గోవిందన్ కూడా ఈ మాటలు స్పష్టం చేశారు. దీనిపై కేసు నమోదు చేయాలని కూడా ప్రతిపాదన వచ్చినా ఆయన నిర్దిష్టంగా ఒక వ్యక్తిని లేదా ఒక కులాన్ని అనలేదు గనక కేసు కుదరదని నిపుణులు పేర్కొన్నారు. కనీసం నెలన్నర శిక్షణ పొందినవారికే అవకాశమివ్వాలని తాను చేసిన సూచనను అపార్థం చేసుకున్నారని అదూర్ తర్వాత సవరించుకున్నారు గానీ ఇలాంటి విషయాల్లో తేలిగ్గా మాట్లాడరాదనేది అసలు పాఠం.

హైకోర్టులపై సుప్రీం విమర్శలు

దేశంలో అత్యున్నతమైన సుప్రీం కోర్టు చాలా విషయాలపై విస్పష్ట తీర్పులు ఇస్తుంటుంది. వ్యాఖ్యలూ చేస్తుంటుంది. అలాగే హైకోర్టులు కూడా. నిజానికి రాజ్యాంగ పరంగా హైకోర్టులు కూడా రాజ్యాంగ కోర్టులే. ఏ విషయంలోనైనా విచారణ చేయొచ్చు. అలాంటి కీలక స్థానంలోని హైకోర్టు జడ్జీలే ఇటీవల వివాదాస్పద చర్యలతో సుప్రీంతో అక్షింతలు వేయించుకుంటున్నారు. వాటి తీర్పులను తిరగదోడాల్సిన సందర్భాలు పెరుగుతున్నాయి. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మ కేసు వాటిలో మొదటిది. ఇంట్లో నోట్ల కట్టలు తగలబడిన ఘటనపై విచారణ జరిపి ఆయన తొలగింపు కోసం సిఫార్సు పంపితే ఆయన దాన్ని సుప్రీంలో సవాలు చేశారు. దాన్ని నిర్ద్వంద్వంగా తిరస్కరించడమే గాక అప్పటి సిజెఐ సంజీవ్ ఖన్నా సరిగానే వ్యవహరించారని కోర్టు చెప్పింది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ఒకరు వ్యాపారవేత్త సివిల్ వివాదాన్ని క్రిమినల్ కేసుగా విచారణకు తీసుకోవడంపై కూడా సుప్రీం తీవ్రాగ్రహం వెలిబుచ్చింది. ఎ.పి పోలీసు అధికారి సంజయ్‌కి ఒక అవినీతి ఆరోపణ కేసులో హైకోర్టు బెయిల్ ఇవ్వడం ఒకటైతే అందుకోసం ఇచ్చిన ఉత్తర్వు మినీ తీర్పులాగా వుందని తప్పు పట్టింది. మద్రాసు హైకోర్టు 'మీ స్టాలిన్ అన్న' పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమంటూ నిలిపేయడం చెల్లుబాటు కాదని కోర్టు మరో తీర్పునిచ్చింది. ఒక రాష్ట్రంలో ఒక పార్టీ చేపట్టిన ఒక పథకానికే ఈ కొలబద్ద వర్తింపచేయడం ఏమిటని ఆక్షేపించింది. అదే సమయంలో తెలంగాణ హైకోర్టు జడ్జిపై ఒక కేసులో పిటిషనర్ నిరాధారమైన ఉద్దేశాలు అంటకట్టడంపై కోర్టు ధిక్కారం ఎదుర్కోవలసి వుంటుందని హెచ్చరించింది.

సింగపూర్ సీక్రెట్?

మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారట. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా ఆయన అన్నారట. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారు? ఏ కోణంలో? ఇవేవీ తేలకుండానే సింగపూర్ నేతలను రమ్మని ప్రాధేయ పడాల్సినంత అగత్యం ఏమొచ్చింది? వారు ఒరగబెట్టింది ఏంటసలు? అంత తేలిగ్గా వెనక్కు పోవడం, కేసులకు భయపడటం, అయినా వారినే రమ్మని బతిమాలడటం వెనక సీక్రెట్ ఏంటి? తాము ప్రపంచ బ్యాంకుతో కలసి పని చేస్తామని వారు అనడంలో సంకేతం ఏంటి?

మద్యం మత్తులో తహశీల్దార్

ప్రజాశక్తి-వంగర (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా వంగర మండలం తహశీల్దార్ హరి రమణారావు గురువారం మద్యాహ్నం తన కార్యాలయంలో మద్యం మత్తులో ఊగిసలాడారు. కార్యాలయం గది బయట తాళం వేసి ఉంది. లోపల తహశీల్దార్ మద్యం మత్తులో ఉన్నట్లు విషయం బయటకు పొక్కడంతో మీడియా అక్కడకు చేరుకుంది. ఇది విషయమై తహశీల్దార్‌ను మీడియా ప్రశ్నించగా, తానేమీ మద్యం సేవించలేదంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయమై చీపురుపల్లి ఆర్‌డిఒ ఆశియ్యను వివరణ కోరగా, తహశీల్దార్ రమణారావు మద్యం తాగి, విధులకు హాజరైన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. తహశీల్దార్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చామని, కలెక్టర్ వద్ద సోమవారం హాజరు కావాలని ఆదేశించామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

సుమారు రూ.30.00 లక్షల విలువ గల పనికి అనగా షార్ట్ నిట్ నెం.52/ఇఇ/ఆర్ & బి/నరసరావుపేట్/2025/26, తేది:05.08.2025 ద్వారా ఆహ్వానించబడుచున్నవి. వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in తేది : 11.08.2025, సా.3గం.ల నుండి 18.08.2025, సా.3గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
(ర.భ) డివిజన్, నరసరావుపేట

DIPRNo.17224/CL/ADVT/1/1/2021-22

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
నగరంపాలెం బ్రాంచి
ప్లాట్ నెం.1బి, ఇండస్‌పాలెం అపార్ట్‌మెంట్, నగరంపాలెం, గుంటూరు, ఎ.పి.-522004. ఫోన్: 0863- 2236196, 8977513953, మెయిల్: vjnpam@bankofbaroda.com

స్వాధీనతా ప్రకటన (Appendix IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన క్రింద స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ బరోడా, నగరంపాలెం బ్రాంచి, గుంటూరు** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12) లోని రూలు 9 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : మెస్సర్స్ బిస్మిల్లా చికెన్ సెంటర్ తరపున యజమాని : శ్రీ షేక్ మస్తాన్‌వలి, తండ్రి : శ్రీ షేక్ ఖాజవలి,** డి.నెం.1-35-177, నాయి బ్రాహ్మణ కాలనీ, 4వ లైను, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004 వారికి నోటీసులో పేర్కొనబడిన బకాయి సొమ్ము **రూ.9,45,709.80 పై॥ (అక్షరాల తొమ్మిది లక్షల నలభైఐదు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మరియు పైసలు ఎనభై మాత్రమే) ప్లస్ ది.11-09-2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు** మొ॥నవి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.10-09-2024 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

సదరు మొత్తాన్ని ఋణగ్రహీత/ తనఖాదారు మరియు సహ ఋణగ్రహీత చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) నందలి రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలనువినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.04-08-2025న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/ తనఖాదారు మరియు సహ ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **రూ.9,45,709.80 పై॥ (అక్షరాల తొమ్మిది లక్షల నలభైఐదు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మరియు పైసలు ఎనభై మాత్రమే) ప్లస్ ది.11-09-2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు బ్యాంక్ ఆఫ్ బరోడా, నగరంపాలెం బ్రాంచి, గుంటూరు** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీత/ తనఖాదారులు మరియు సహ ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరణ

నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం సబ్ జిల్లా, ఫిరంగిపురం గ్రామపంచాయతీ, ఫిరంగిపురం గ్రామము, డి.నెం.514/ఎ1 నందు మొత్తం ఎ.1.10 సెంట్ల విస్తీర్ణములో ఎ.0.24 సెంట్లు, డి.నెం.516/1 నందు మొత్తం ఎ.0.32 సెంట్ల విస్తీర్ణములో ఎ.$0.28^1/_2$ సెంట్లు, డి.నెం.517/బి1 నందు మొత్తం ఎ.17.96 సెంట్ల విస్తీర్ణములో ఎ.$2.30^1/_2$ సెంట్లు, మొత్తం విస్తీర్ణము ఎ.2.83 సెంట్ల విస్తీర్ణము శ్రీ షేక్ మస్తాన్ వలికి చెందిన సమీప డి.నెం.15-90 లోని ప్లాట్ నెం.29 కి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.28, **దక్షిణం:** ప్లాట్ నెం.30, **పడమర:** 30 అ॥ల వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం:** 30 అ॥ల వెడల్పుగల రోడ్డు. **ఈ హద్దుల మధ్యగల 194 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము.**

స్థలం : నగరంపాలెం, గుంటూరు
తేది: 04-08-2025
సం/- చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ బరోడా, నగరంపాలెం బ్రాంచి, గుంటూరు.

यूनियन बैंक ऑफ़ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట బ్రాంచి-01451
డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: శ్రీ వేమూరు వెంకటేశ్వర్లు, తండ్రి: విశ్వేశ్వరరావు, నెం.29-28-5, దాసరి వారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451) వారికి శ్రీ వేమూరు వెంకటేశ్వర్లు కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-10-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 19-12-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-10-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి:
ఆంధ్రప్రదేశ్-521108, విజయవాడ, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు, ఆర్.ఎస్.నెం.57/7, బేరింగ్ అసెస్మెంట్ నెం.479, డి.నెం.5-84, రాజ గోపాల్ టవర్స్ గ్రూప్ హౌస్‌లో మొత్తం విస్తీర్ణం 484.00 చ.గ.లలో 32.00 చ.గ.ల అవిభక్త వాటా గల భూమి మొదటి అంతస్తులో 935 చ.అ.ల ఫ్లాట్ నెం-ఎఫ్.ఎఫ్-3 శ్రీ వేమూరు వెంకటేశ్వర్లు, తండ్రి: విశ్వేశ్వరరావు గార్ల పేరు మీద ఉంది. **అపార్ట్‌మెంట్ హద్దులు: ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** కామన్ కారిడార్.

తేది: 04.08.2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

UGRO CAPITAL
యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్
4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, ఎల్‌బిఎస్ రోడ్డు, కుర్లా, ముంబై-400070

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("ది రూల్స్") మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("ది యాక్ట్") యొక్క నిబంధనల క్రింద

దిగువసంతకందారు అయిన యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద చట్టం యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ డిమాండ్ నోటీసు(లు) ను జారీ చేయడమైనది. పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడమైనది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సర్వీస్ నుండి తప్పించుకుంటున్నారని దిగువసంతకందారు వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సర్వీస్ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర.సం.	రుణగ్రహీతల పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం
1.	1. అఖిల సూర్య ట్రేడర్స్, 2. సూరిబాబు దేగల, 3. హరిప్రియ దేగల ఎల్ఎఎన్ - UGONGMS0000062416	డిమాండ్ నోటీసు తేది : 08-జులై-2025 నోటీసు మొత్తం : 07-జులై-2025 నాటికి రూ.23,94,375.00/-
	సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : ఆంధ్రప్రదేశ్, బాపట్ల జిల్లా, పెద పాలెం ఏరియా, చీరాల మండలం, తోటవారి పాలెం గ్రామ పంచాయతీ, ఈపురుపాలెం గ్రామం వద్ద ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి మూల్యాంకనం నం.211, డో.నం.3-70, సర్వే నం.498/2 విస్తీర్ణం 436 చ.గ.లు. సరిహద్దులు : ఉత్తరం : దేగల మహాలక్ష్మికి చెందిన ఆస్తి, దక్షిణం : దేగల నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి, తూర్పు : దేగల నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి, పడమర : పంచాయతీ రోడ్డు.	
2.	1. హరిప్రియ ఎలక్ట్రానిక్స్, 2. పొట్టి సోమనాథ్, 3. పొట్టి వెంకట ప్రేమ జ్యోతి, 4. పొట్టి శశిభూషన్ ఎల్ఎఎన్ - UGVJYSS0000041179	డిమాండ్ నోటీసు తేది : 14-జులై-2025 నోటీసు మొత్తం : 10-జులై-2025 నాటికి రూ.2,64,71,572.00/-
	సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : ఆంధ్రప్రదేశ్-522601, పల్నాడు జిల్లా, నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న కవర్‌చేయబడిన (సాంకేతిక నివేదిక) ప్రకారం మొత్తం ఆస్తి- 1 : డో.నం.9-9-12/1 నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట మున్సిపాలిటీ, బ్లాక్ నం.1/22, టి.ఎస్.నం.1579, కొత్త వార్డు నం.9, పాత వార్డు నం.4, అరండల్‌పేట మున్సిపాలిటీ మరియు హద్దులు : సాంకేతిక నివేదిక అలాగే సేల్ డీడ్ ప్రకారం సరిహద్దులు : తూర్పు దక్షిణం పడమర : కరుచోల శ్రీరామ మూర్తి డాబా ఇల్లు మరియు దాని సొంతగోడ- 73'; మున్సిపల్ బజారు- 16'-10" ; త్రిపురమల్లు సాంబశివరావు ఇల్లు మరియు సొంత గోడ- 59' మరియు దాని సైట్- 12'1", మొత్తం : 71'-1", ఉత్తరం : త్రిపురమల్లు సంబశివ రావు సైట్ 3'-8", మరలా పడమర : త్రిపురమల్లు సాంబశివరావు సైట్ 8", మరలా ఉత్తరం : మంద్రు వరదరాజు కాంపౌండ్ గోడ 12'-6".	

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు (లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు రియలైజేషన్ తేది వరకు ఆలస్య పెనాల్టి వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు ఖర్చులతో పాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్ అనేది సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్‌తో రుణగ్రహీతలు తనఖాగా ఉంచిన స్థిరాస్తులపై పొందే రుణ సదుపాయం సెక్యూర్డ్ అసెట్స్(లు)కి వ్యతిరేకంగా సెక్యూర్డ్ డెబ్ట్ అని రుణగ్రహీత (లు) గమనించవచ్చు.

కార్యక్రమంలో, రుణగ్రహీతలు నిర్ణీత గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సెక్యూర్డ్ అసెట్స్(లు) స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం అన్ని హక్కులను వినియోగించుకోడానికి యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్‌కు అర్హత ఉంటుంది, అయితే రుణగ్రహీత(ల) రుణ ఖాతాలోని బకాయిలను గ్రహించేందుకు నియమాలు మరియు వాటిని విక్రయించడం ద్వారా లేదా చట్టం క్రింద అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాదు. యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్‌కు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షి ఆస్తులు(లు) **అటాచ్ మరియు/లేదా సీల్** చేయడానికి కూడా అధికారం ఉంది. సెక్యూర్డ్ అసెట్స్ (ల) విక్రయం ద్వారా, యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందటానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్‌కు ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం క్రింద యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు స్వతంత్రంగా ఉంటుంది.

అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కు సెక్యూర్డ్ అసెట్స్ రీడీమ్ చేసుకోడానికి మరియు తదుపరి సెక్షన్ 13(13) కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సెక్యూర్డ్ అసెట్స్(ల)ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ అసెట్స్‌ను యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిషేధించడమైనది. యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువసంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, దిగువసంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 08.08.2025
సం/-(అధీకృత అధికారి)
యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్, authorised.officer@ugrocapital.com

సంపాదనతో కలగని తృప్తి.. సాయం చేస్తే కలుగుతుంది

- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంపాదనతో కలగని సంతృప్తి సాయం చేస్తే కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పారిశ్రామికవేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా గతంలో కోరేవాడినని, ఇప్పుడు పెట్టుబడులు పెట్టడంతో పాటు పేదలకు సాయం చేయాలని అడుగుతున్నట్లు చెప్పారు. విజయవాడలోని ఓ హోటల్‌లో పి-4 కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశ్రామిక వేత్తలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా ఉండాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ప్రజా భాగస్వామ్యంతో ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయగలమని తెలిపారు. ఎన్నో సంస్కరణలు తెచ్చినా కలగని తృప్తి పి-4 కార్యక్రమంతో కలుగుతుందని తెలిపారు. సంస్కరణల వల్ల సమాజంలో చాలా మార్పు వచ్చిందని, ఒకప్పుడు వందల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెడితే ప్రాజెక్టు ఉండేవని, ఇప్పుడు లక్షల కోట్ల ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. ఆర్థిక సంస్కరణ వల్లే ఇది సాధ్యమైందన్నారు. 1995లో టెక్నాలజీలో వచ్చిన సంస్కరణలతో ఫలాలను అందిపుచ్చుకున్నామని, ఆర్థిక సంస్కరణలు కొందరు అందిపుచ్చుకున్నారని, మరికొందరు వెనుకబడ్డారని తెలిపారు. అసమానతలు లేని సమాజం కోసం భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత స్థానంలో ఉన్న వారు చేసేది చిన్న సాయమే కావచ్చని, పేదరికంలో ఉన్న వారికి ఆ సాయమే అతి పెద్ద ఆలంబనగా ఉంటుందన్నారు. తాను కూడా 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10,81,281 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. తమకు కూడా భాగస్వామ్యం అవుతామని కొందరు ఉపాధ్యాయులు సైతం ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ విజయానంద్, పి-4 వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎపిఇడిబి ఛైర్మన్ వేమూరి రవి, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'కుంకీ'కి సంగటి

50 ఎకరాల్లో 'ఆహార' పంటలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

జనావాసాల్లోకి వచ్చి పంటలను ధ్వంసం చేయడమే కాకుండా, మనుష్యుల ప్రాణాలను గాల్లో కలిపేస్తున్న ఏనుగులను అటవీ ప్రాంతాల్లోకి తరిమేందుకు బెంగుళూరు నుంచి వచ్చిన 'కుంకీ' ఏనుగులకు 'మెనూ' సిద్ధమవుతోంది. పలమనేరు అటవీ ప్రాంతంలో 50 ఎకరాల్లో ఏనుగులు తినేందుకు వీలైన పంటలను సాగు చేస్తున్నట్లు అటవీ అధికారి వేణుగోపాల్ మీడియాకు తెలిపారు. రంజన్, కృష్ణ, దేవ, అభిమన్యు కుంకీ ఏనుగులను కర్నాటక నుంచి తీసుకొచ్చారు. ఏపీకి చెందిన వినాయక్, జయంతలను చిత్తూరు జిల్లా పలమనేరు మండలం ముసలిమడుగు ఏనుగుల శిబిరంలో ఉంచారు. ఈ కుంకీల వ్యవహారం, దినచర్య ఎలా ఉందనేది పరిశీలిస్తే ఒక్కో కుంకీ ఏనుగు ఉదయం 6 గంటలకు 350 గ్రాముల బెల్లం, ఏడు గంటలకు పది కొబ్బరి, 8.30 గంటలకు శిక్షణ ఉంటుంది. శిక్షకుడు చెప్పిన విషయాలు అవగాహన చేసుకుంటేనే పచ్చగడ్డి, రావి, జువ్వి, అత్తి, మర్రి, అరటిబోదెలు ఆహారంగా 50 కిలోల తింటాయి. ఉదయం 9 గంటలకు నీరు తాగిన తరువాత 10 గంటలకు రాగి ముద్ద పెడతారు. అప్పటి నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ అడవిలో నడకతో పాటు, మేత కూడా ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు స్నానం చేయించి 5.30 గంటలకు రాగిముద్దలు అందించి, నీరు తాగిస్తారు. 6.30 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకూ వరికంకులు, రాగి ఆకులు, అరటిబోదెలు, గడ్డి తింటూ నిద్రపోతాయి. ఇలా ఒక్కో ఏనుగు 17-18 గంటల పాటు తింటూనే ఉంటాయన్నమాట. ప్రతి కుంకీ ఆహారానికి రోజుకు 3వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ ఏనుగుల పర్యవేక్షకు 30 మంది సిబ్బంది కేటాయించారు.

పామాయిల్ కొరత..!

- పూర్తి స్థాయిలో అందుబాటులో లేని నూనె

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సామాన్యుడి నూనెగా భావించే పామాయిల్ కొరత మార్కెట్లో నెలకొంది. పామాయిల్ కావాలంటే ఇప్పుడు అనేక షాపుల్లో వెతుక్కునే పరిస్థితి ఉంది. ఎక్కడా పూర్తి స్థాయిలో ఈ నూనె అందుబాటులో లేదు. ఇతర నూనెల అవసరమైన మేరకు అందుబాటులో ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. పామాయిల్ మాత్రం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే విషయంలో నెలకొన్న అనిశ్చితి కారణంగా తగినంత స్టాకు ముందుగా ఉండటం లేదు.

అనంతలో రోజుకు వంద టన్నుల వరకు అవసరం

దేశంలో వినియోగించే నూనెల్లో అత్యధికం పామాయిల్‌ ఉంటుంది. ఇది ఎక్కువ శాతం మలేసియా నుంచి ఇండోనేషియా నుంచి వస్తోంది. కొన్ని నెలలుగా దిగుమతిలో కొంత అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో పామాయిల్ దిగుమతులు తగ్గాయి. అంతకు మునుపు పూర్తి స్థాయిలో ఈ నూనె అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సామాన్య ప్రజలు ఎక్కువగా ఈ నూనెను వంటలకు వాడుతుంటారు. ఒక్క అనంతపురం నగరంలోనే ఈ నూనె రోజుకు వంద టన్నుల వరకు అమ్మకాలు సాగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పుడు అందుబాటులో పది టన్నులు కూడా లేకుండా ఉంది. పామాయిల్ కావాలంటే నాలుగైదు షాపులు తిరిగితేగాని దొరకడం లేదు. హోటళ్లు, పెళ్లిళ్లు, ఇతర పెద్దపెద్ద వంటలన్నింటికి ఈ నూనెనే వాడాల్సిన అవసరం వస్తున్నాయి. ఇప్పుడు ఈ నూనె లేకపోవడంతో ప్రత్యామ్నాయంపై చూస్తున్నారు.

రోజుకు సల్లై, యాభై బాక్సులు పోయేవి

రోజుకు తన వద్దకే సల్లై నుంచి యాభై బాక్సులు పామాయిల్ నూనె కలో పాకెట్లు పోయేవి అని నగరంలోని గాంధీబజారులో నూనె వ్యాపారం చేసే వ్యాపారి ఒకరు తెలిపారు. ఇప్పుడు స్టాకు ఆర్డర్ పెట్టినా వెంటనే రావడం లేదు. జులై 27వ తేది పామాయిల్ స్టాకు కోసం ఆర్డర్ పెడితే ఆగస్టు 6వ తేది వరకు కూడా రాలేదని ఆయన తెలిపారు. ఇయితే పొద్దుతిరుగుడు నూనె, వేరుశనగ నూనెలు అవసరమైనా మేరకు స్టాకు ఉందని, దీంతో ప్రజలకు పెద్దగా సమస్య లేకుండా ఉందని ఆ వ్యాపారి తెలిపారు. ధరల్లోనూ వ్యత్యాసం ఏమీ రాలేదని అన్నారు. పెద్ద ఫంక్షన్లు, హోటళ్లకు ఎక్కువగా పామాయిల్‌ను వినియోగించే వారు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు.

రైతు దరి చేరని తోటపల్లి నీరు

ప్రజాశక్తి - పాలకొండ (పార్వతీపురం మన్యం)

తోటపల్లి ఎడమ కాలువ ఆయకట్టుకు సాగునీరందే పరిస్థితి లేదు. గత నెల 16న నీరు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు ప్రకటించినప్పటికీ ఓని, పాలకొండ, రుద్రపేట, వెలగవాడ, బాసూరు తదితర ప్రాంతాలకు చుక్కనీరు అందని పరిస్థితి. దీంతో, ఈ గ్రామాల రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విత్తనాలు జల్లి సుమారు 45 రోజులు కావస్తున్నా నీరందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగునీరందించాలని కోరుతూ ఈనెల 4న ఇరిగేషన్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన చేయగా, అధికారులు ఆ మరుసటి రోజే నీరు అందిస్తామని హామీ ఇచ్చినా నేటికీ నీరందించలేదు. దీంతో, పొలాలు బీటలు వారుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరికొందరు రైతులు ఇంజన్ల ద్వారా నీటిని తోడుకుంటున్నారు. ఇరిగేషన్ అధికారులు మాత్రం తప్పుడు నివేదికలను అందిస్తూ రైతులను మోసం చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. మండలంలో 15 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది.

పాలకొండ మండలం పరిధిలో 7, 8 బ్రాంచ్ కాలువల కింద సుమారు ఎనిమిది వేల ఎకరాలు సాగులో ఉన్నాయి. శివారు ప్రాంతాలకు సాగునీరందే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో, ఏటా సాగునీటి కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుంది. దీనికితోడు కాలువలు సక్రమంగా లేకపోవడం, పూడుకుపోయినా మరమ్మతులను నోచుకోకపోవడంతో వంటి సమస్యలతో సాగు భూములకు నీరందే పరిస్థితి లేదు. ఆశించిన స్థాయిలో వర్షాలు కూడా కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పొలాల బీటలు వారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టి సాగునీరందించాలని తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అరండల్‌పేట, గుంటూరు వారి సూచనమేరకు ఈ ప్రకటన తెలియజేయునదేమనగా ... (చిన్న అక్షరాలతో ముద్రించబడిన బహిరంగ ప్రకటన)

దేశిరాజు వెంకట సాయినాథ్, న్యాయవాది
మార్కెట్ క్రాస్ రోడ్, రావి ప్లేస్, గుంటూరు-2. సెల్: 9440181424

పులిచెర్లలో ఆగని గజదాడులు

ప్రజాశక్తి - రొంపిచర్ల (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో వరుస ఏనుగుల దాడులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గురువారం వేకువజామున ఏనుగుల గుంపు పులిచెర్ల మండలంలోని పలు ప్రాంతాలలో విధ్వంసం సృష్టించాయి. పులిచెర్ల మండలం తూర్పు అటవీ ప్రాంతాలలో 15 ఏనుగుల గుంపు తిష్ట వేసి అర్ధరాత్రి తర్వాత పంట పొలాలపై విరుచుకుపడుతున్నాయి. అటవీ ప్రాంతాల సమీపంలో ఉన్న రైతులకు చెందిన పంటల పైన తీవ్ర ప్రతాపం చూపిస్తున్నాయి. దేవళంపేట, పాల్యం, కమ్మపల్లి, దేశిరెడ్డిగారిపల్లి, రెడ్డివారిపల్లి కు చెందిన రైతుల వరి నారుమడి, వరి పంట, అరటి చెట్లు, వేరుశనగ పంటలను తొక్కి నాశనం చేశాయి. ఈ గ్రామాలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. మరోవైపు ఈ ఏనుగులు గుంపును తరిమికొట్టడానికి కుంకి ఏనుగులను రంగంలోకి దించారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank **రిజిష్టర్డు ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ల్యాండ్ మార్క్, రేస్ కోర్స్ సర్కిల్, వడోదర-390007
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా- కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబయి-400051
బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129, ఆఐబిజి, 3వ అంతస్తు, మురళీ చాంబరు, ఎం.జి.రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	LATAD00042032423/ యేనుగుల దుర్గా నాగ వెంకట సత్య శివ సాయి రామకృష్ణ/ వీర సంకారం యేనుగుల/9 12 20 1, యెగ్గిన వారి వీధి, తాడేపల్లిగూడెం- తాడేపల్లిగూడెం-534102	4 X 2 PETROL 1.4 L/ JEEP COMPASS/ JEEP COMPASS/ AP39FU0123	05-09-2023 Rs. 15,00,078.00/-	13/06/2023
2.	LAVJW00043427548/ పుడమి డెవలపర్స్/ మోహన్ రావు నిడమనూరి/ ఫ్లాట్ నెం.101 59ఏ, 9 14, కృష్ణ అపార్ట్‌మెంట్స్, ఆర్టీసి కాలనీ-విజయవాడ-520010	2.4 GX 7 STR/ Innova Crysta/ Innova Crysta/ AP39JJ2425	05-09-2023 Rs. 16,84,388.00/-	11/10/2022
3.	LUVJW00045917371/ అజయ్ బాబు మందలపు/-/74 13 26 4, మావుళ్లూరి వీధి, ఆటోనగర్, ఆటోనగర్ గేట్ ఎదురుగా, ఆర్టీసి కాలనీ, కానూరు-విజయవాడ-520007	A 6 2.0 TDI/ AUDI/ AUDI/ AP16DP3399	05-09-2023 Rs. 18,58,243.00/-	03/02/2023
4.	SPVJW00044862265/ యేనుగుల దుర్గా నాగ/ 9-12-20/1, యెగ్గిన వారి వీధి, సావిత్రు పేట, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం- 534102	COMPASS LIMITED PLUS 2.0D BSVI/ OTHERS/ AP39FU0123	05-10-2023 Rs. 4,44,162.00/-	13/06/2023

పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోపు చెల్లింపులు చేయాల్సిందిగా సలహా ఇవ్వబడినది, విఫలంచెందితే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజులు కాలవ్యవధి ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 08 ఆగష్టు, 2025
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

JM FINANCIAL
జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 3వ అంతస్తు, సుషీష్ ఐటి పార్క్, ప్లాట్ నం.68ఇ, ఆఫ్ దత్తా పాడు రోడ్, టాటా స్టీల్ ఎదురుగా, బోరివల్ (ఈస్ట్), ముంబయి-400 066. సిఐఎన్ నం.: యు74140ఎంహెచ్1984పిఎల్‌సి033397.

డిమాండ్ నోటీస్

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే, క్రింది సంతకందారు జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (జెఎంఎఫ్‌పిఎల్) యొక్క అధీకృత అధికారిగా, రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు చట్టం క్రింద, దిగువ పేర్కొన్న తేదీ నాటి వివరణాత్మక డిమాండ్ నోటీసు జారీచేసి, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు (విడిగా లేదా సమిష్టిగా "బాధ్యులు")/ ఇందు దిగువ జాబితాలోని చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధులును, దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా, సదరు డిమాండ్ నోటీసు లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు నోటీసుల కాపీలు సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధులుకు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి మరియు అవి క్రింది సంతకందారు వద్ద కూడా అందుబాటులో ఉంటాయి, అవసరమనుకొంటే దానిని పై సంబంధిత సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదేని పనిదినమున క్రింది సంతకందారు నుండి సదరు కాపీని సేకరించవచ్చును. సదరు బాధ్యులు/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధులను సదరు నోటీసుల తేదీ నుండి 60 రోజుల్లోగా వారి పేర్లకు ఎదురుగా ఇందు దిగువ గుర్తించిన మొత్తాలను, పూర్తిగా చెల్లించు/ రియలైజేషన్ తేదీ వరకు వర్తించు తదుపరి వడ్డీతోపాటు జెఎంఎఫ్‌పిఎల్‌కు తిరిగి చెల్లించవలసిందిగా మరోసారి ప్రకటన ద్వారా కోరబడుచున్నది. సదరు బాధ్యులచేత నిర్వహించిన ఏవేని, రుణ అంగీకారం మరియు ఇతర పత్రాలు/ వ్రాతలుతో చదువుతూ, సదరు బాధ్యుల చేత రుణంకుగాను హామీగా దిగువ సెక్యూర్డ్ అసెట్స్‌ను జెఎంఎఫ్‌పిఎల్‌కు తాకట్టుపెట్టినారు.

క్ర సం.	రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు పేరు & రుణ ఖాతా నంబరు	13(2) నోటీసు తేది / ఎన్‌పిఏ తేది/ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాలు
1	1. మెసర్స్ భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, 2. శ్రీమతి అన్నం శకుంతల కుమారి, 3. మెసర్స్ అన్నం బాపారావు డ్రై ఫ్రూట్స్, 4. శ్రీ అన్నం పూర్ణ చంద్ర కుమార్, 5. శ్రీ అన్నం హరి తేజా, 6. శ్రీ అన్నం రాధా శ్యామ్. రుణ ఖాతా నంబరు: ఎల్‌విజిజె24000053205.	1. 29.07.2025, 2. 15.07.2025. 3. 22.07.2025 నాటికి బకాయి రూ.3,73,70,897/- (రూపాయలు మూడు కోట్ల డెబ్బై మూడు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల తొంబై ఏడు మాత్రమే)

ఆస్తి వివరణ: ఆస్తి నం.1: ఎన్‌టిఆర్ జిల్లా- విజయవాడ ఎస్‌ఆర్‌ఓ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా- విజయవాడ గాంధీ నగర్- బేసెంట్ రోడ్, ఎన్.టి.ఎస్.నం.839, మున్సిపల్ వార్డు నం.26, రెవెన్యూ వార్డు నం.8, బ్లాక్ నం.30, అన్ని ఈజిమెంట్ హక్కులతో 81.54చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి. సరిహద్దులు: 41.67చ.గ.ల విస్తీర్ణంతో ఆస్తి యొక్క ఐటెం నం.1 యొక్క సరిహద్దులు: తూర్పు: ఐటెం నం.2 ఆస్తి: 24.4అ.లు, దక్షిణం: అన్నం బాపారావు& ఇతరుల ఆస్తి, పడమర: పూర్ణనాథం సత్రం ఆస్తి, ఉత్తరం: జీరో పాయింట్.
39.54చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి యొక్క ఐటెం నం.2: తూర్పు: జీరో పాయింట్, దక్షిణం: అన్నం బాపారావు, అన్నం పూర్ణ చంద్ర కుమార్ ఆస్తి; 29.6అ.లు, పడమర: ఐటెం నం.1 ఆస్తి, 24.4అ.లు, ఉత్తరం: జీరో పాయింట్.
ఆస్తి నం.2: ఎన్‌టిఆర్ జిల్లా- విజయవాడ ఎస్‌ఆర్‌ఓ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా- విజయవాడ గాంధీ నగర్- బేసెంట్ రోడ్, ఎన్.టి.ఎస్.నం.839, మున్సిపల్ వార్డు నం.26, రెవెన్యూ వార్డు నం.8, బ్లాక్ నం.30, అన్ని ఈజిమెంట్ హక్కులతో 156.5చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి. సరిహద్దులు: తూర్పు: కె. రాజగోపాల రావు ఇంటి గోడ ఆస్తి; 50.4అ.లు. దక్షిణం: బేసంత్ రోడ్; 26.9అ.లు, పడమర: పూర్ణనందం సత్రం ఆస్తి భవనము; 49.10అ.లు, ఉత్తరం: ఎగ్జిక్యూటంట్ ఆస్తి; 29.6అ.లు.

పై పేర్కొన్న తేదీ నాటి సదరు డిమాండ్ నోటీసుల్లో మరింత విపులంగా చూపినట్లు రేటుతో చెల్లించు మరియు/లేదా రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥నవి, ఒకవేళ బాధ్యులు పై చెప్పినట్లు జెఎంఎఫ్‌పిఎల్‌కు చెల్లించుటలో విఫలంచెందినచో, అప్పుడు సదరు బాధ్యులు/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యతపైననే, జెఎంఎఫ్‌పిఎల్ అనునది, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తిల పై చర్యలు తీసుకొనుట ప్రారంభిస్తుంది.
జెఎంఎఫ్‌పిఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా, పై సదరు సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తులను బదిలీచేయుట నుండి సదరు బాధ్యులు/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధులు నిషేధింపబడినారు. చట్టం లేదా దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క నియమాలను ఉల్లంఘించిన ఎవరైనా చట్టం క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

ప్రదేశం: ఆం.ప్ర.
తేది: 08.08.2025.
సం/- అధీకృత అధికారి,
జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్.

Bank of India Relationship beyond banking
విజయవాడ జోనల్ ఆఫీస్
#31-23-1A, పివిఆర్ కాంప్లెక్స్, ఫస్ట్ ఫ్లోర్, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 0866-2467758/ 2467786
SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారులు చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారి భౌతికంగా/నిర్మాణాత్మకముగా స్వాధీనం చేసుకొని క్రిందం తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి ఒక్కొక్క ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ బకాయిలు వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "**ఏది ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు అక్కడ ఏదైతే ఎలా ఉందో అది అలానే**" పద్ధతిపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

ఇ-వేలం తేది & సమయం: 09-09-2025 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం. వరకు (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా విడివిడిగా ఒక్కొక్క ఖాతాకు ఇవ్వబడిన సంప్రదించు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును /ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీల వారి వ్యవ ప్రయాసాలు మరియు బాధ్యతపై లేదా ఇందుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి గల కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదేని వ్యవహరించుట కొరకు బ్యాంక్ వారు బాధ్యతవహించరు / బాధ్యులుకారు / జవాబుదారి కారు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను), 4) బ్యాంకుకు తెలియనందున, ఏదైన ఎస్‌ఆర్‌ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే బాధ్యత వహించవలెను.

క్ర. సం.	బ్రాంచ్ పేరు, రుణగ్రహీతలు / హామీదారులు / రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద)
1	**అరండల్‌పేట బ్రాంచి-గుంటూరు: శ్రీ బందనబోయిన సురేష్ మరియు హామీదారు: శ్రీమతి బి.భవానీ. డిమాండ్ నోటీసు తేది: 31-01-2024; సింబాలిక్ స్వాధీనత నోటీసు తేది: 24-04-2024; భౌతిక స్వాధీనత నోటీసు తేది: 17-07-2025; బకాయిసొమ్ము: రూ.39,53,286.16 (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల యాభైమూడు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు పదహారు పైసలు మాత్రమే)** + నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరణ:** గుంటూరు జిల్లా, నల్లపాడు డివిజన్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే కానటువంటి, ఎటి అగ్రహారం ఎక్స్‌టెన్షన్, డోర్ నెం.26-42-43/2, నల్లపాడు గ్రామము తాలూకా డి.నెం.119 నందు 49 సెంట్లులో 355 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.17 మరియు 7.83 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.16 వెరశి మొత్తము 362.83 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** 30 అ॥ వెడల్పుగల ఉమ్మడి బజారు-46'00"; **దక్షిణం:** శ్రీమతి పోలూరి శాంతికి చెందిన స్థలము-70'06"; **పడమర:** శ్రీమతి పోలూరి శాంతికి చెందిన ఆస్తి నుండి కొంతమేరకు మరియు ప్లాట్ నెం.14, 15 స్థలము కొంతమేరకు-46'00"; **ఉత్తరం:** ప్లాట్ నెం.18 - 71'00". ఈ పై హద్దుల మధ్యలోని 362.83 చ॥గ॥ లేదా 303.63 చ॥మీ॥ విస్తీర్ణముగల మొత్తం స్థలములో నిర్మించిన "**సాయి శ్రేష్ఠ ప్యారడైజ్**" నాలుగవ అంతస్తులో **శ్రీ బందనబోయిన సురేష్ పేరునగల** 1097 చ॥అ॥ (ఉమ్మడి మార్గములు మరియు కార్ పార్కింగ్ కలుపుకొని) ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.401 మరియు మొత్తం స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 36.28 చ॥గ॥ల స్థలము మరియు అందలి అన్ని సులభతర హక్కులు మరియు అన్ని అనుబంధములతో సహా యావదాస్తి **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, లిఫ్ట్ మరియు ఉమ్మడి మెట్లు; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము. **స్వాధీనము రకము: భౌతిక; రిజర్వుధర: రూ.30,93,000/-; బయానా: రిజర్వుధరలో 10% అనగా రూ.3,09,300/-**
2	**బ్రాడీపేట బ్రాంచి-గుంటూరు: శ్రీ పుచ్చకాయల మోహన్‌కృష్ణ మరియు శ్రీ పుచ్చకాయల వెంకటప్పయ్య & హామీదారు: శ్రీమతి పుచ్చకాయల సామ్రాజ్యం. డిమాండ్ నోటీసు తేది: 31-05-2024; సింబాలిక్ స్వాధీనత నోటీసు తేది: 21-08-2024; భౌతిక స్వాధీనత నోటీసు తేది: 02-08-2025; బకాయిసొమ్ము: రూ.40,08,322/- (అక్షరాల నలభై లక్షల ఎనిమిది వేల మూడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)** + 30-04-2024 తేదీనుండి నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరణ:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, అడవితక్కెళ్ళపాడు ఏరియా మరియు ప్రస్తుతము గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్, పెదపలకలూరు గ్రామము, డి.నెం. 277/2ఎ నందు య॥ 0.38 సెంట్లు మరియు డి.నెం. 277/2బి నందు య॥ 0.37 సెంట్లు వెరశి మొత్తము య॥ 0.75 సెంట్లలో 750 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో "సాత్వి రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ (9వ బ్లాక్ లోపల) **ఈ దిగువ హద్దులలో: ఆస్తికి హద్దులు: తూర్పు:** పకీర రెడ్డి చేత ఇతరులకు అమ్మిన ఆస్తి-90'-00"; **దక్షిణం:** కొర్రపాడి రామారావు చేత ఇతరులకు అమ్మిన ఆస్తి-75'-00"; **పడమర:** జయంతి నగర్, 1వ లైను, 30 అ॥ వెడల్పుగల రోడ్డు-90'-00"; **ఉత్తరం:** మద్దిరాల అంకమ్మ & మద్దిరాల వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి-75'-00". ఈ పై హద్దుల మధ్యలో 750 చ॥గ॥ లేదా 627.07 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలములో "సాత్వి రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్, నాలుగవ అంతస్తులో **శ్రీ పుచ్చకాయల మోహన్‌కృష్ణ పేరునగల** 1075 చ॥అ॥ ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) లోని ఫ్లాట్ నెం.502 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 40 చ॥గ॥ లేదా 33.445 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలముతో సహా యావదాస్తి. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము & ఉమ్మడి మెట్లు; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము. ఈ పై హద్దుల మధ్యలోని ఫ్లాట్ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌తోపాటు సాధారణ పార్కింగ్ మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా సాధారణ సౌకర్యాలు మరియు మార్గాలపై హక్కులు మాత్రము. **స్వాధీనము రకము: భౌతిక; రిజర్వుధర: రూ.34,42,000/-; బయానా: రిజర్వుధరలో 10% అనగా రూ.3,44,200/-**

నియమ నిబంధనలు:
1) ఆస్తి వివరముల కొరకు https://baanknet.com మరియు https://www.bankofindia.co.in/tenders ను దర్శించండి.
2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ప్రక్రియ ద్వారా మాత్రమే నిర్వహించబడును.
3) కాగోరు బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి https://baanknet.com గ్లోబల్ ఇఎండి వ్యాలెట్‌కు డిపాజిట్ చేయవలెను.
4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడేంత నగదు కలిగియుండవలెను.
5) కొగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను.
6) ఇ-వేలము అమ్మకములో భాగముగా వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://baanknet.com మరియు https://www.bankofindia.co.in/tenders ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
7) అమ్మకము సెక్యూర్డ్ క్రెడిటార్ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/tenders లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును.
8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి.
9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.
10) టిడియస్‌ను మరియు ఇతర చట్టబద్ధమైన బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొదలైనవి వేలం కొనుగోలుదారుడే భరించవలెను.

గమనిక: గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన / ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

తేది: 07.08.2025, ప్రదేశము: విజయవాడ
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

- సెప్టెంబర్ 9న ఎన్నిక
- అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాలు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవి ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ (ఇసి) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతో నామినేషన్ ప్రక్రియ గురువారం నుంచే అధికారికంగా మొదలైంది. సెప్టెంబర్ 9న రాష్ట్రపతి ఎన్నిక జరగనున్నదని, అదే రోజు ఓట్ల లెక్కింపు జరిగి, ఫలితాలు విడుదల కానున్నాయని ఇసి పేర్కొన్నది. ఇసి విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఆగస్టు 21. ఆగస్టు 22న నామినేషన్ పేపర్ల పరిశీలన (స్క్రూటినీ) ఉంటుంది. నామినేషన్లను ఉపసంహరించుకోవటానికి చివరి తేదీ ఆగస్టు 25. సెప్టెంబర్ 9న ఎన్నికల నిర్వహణ ఉంటుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు జరిగి, ఫలితాలు వెలువడతాయి. ఆరోగ్య కారణాలతో గతనెల 21న జగదీప్ ధన్కర్ రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైన విషయం విదితమే.

లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాజ్యసభకు నామినేట్ అయిన సభ్యులు కూడా ఓటు వేయటానికి అర్హులే. 543 మంది సభ్యులుండాల్సిన లోక్‌సభలో ప్రస్తుతం ఒక స్థానం (పశ్చిమ బెంగాల్ నుంచి బసిర్‌హట్ సీటు) ఖాళీగా ఉన్నది. 245 మంది సభ్యులుండాల్సిన రాజ్యసభలో ప్రస్తుతం ఐదు ఖాళీలు (జమ్మూకాశ్మీర్ నుంచి నాలుగు, పంజాబ్ నుంచి ఒకటి) ఉన్నాయి. దీంతో రెండు సభల సభ్యుల మొత్తం సంఖ్య 786గా ఉన్నది. విజయం సాధించాలంటే మొత్తం 394 మంది సభ్యుల బలం అవసరం ఉంటుందని రాజకీయ నిపుణులు చెప్తున్నారు.

ఇండియా బ్లాక్ పోటీ

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయాలని ఇండియా వేదికలోని పార్టీల నాయకులు నిర్ణయించారు. గురువారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ నివాసంలో ఇండియా వేదిక నాయకులు సమావేశమై, ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎన్‌సిపి నాయకులు శరద్‌పవార్, ఎస్‌పి నాయకులు అఖిలేష్‌యాదవ్, శివసేన నాయకులు ఉద్ధవ్ థాకరే, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, డిఎంకె నాయకులు కనిమొళి తదితరులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ ముందుగా ఓట్ల చోరీ గురించి 30 నిమిషాలపాటు ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ ఇండియా వేదిక నాయకులకు వివరిస్తున్న రాహుల్ గాంధీ

ప్రస్తుతం లోక్‌సభలో ఎన్‌డిఎకు 293 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభలో అధికార కూటమికి 129 మంది సభ్యుల మద్దతు ఉన్నది. ఎన్‌డిఎకు పార్లమెంటు ఉభయ సభల్లో మొత్తం 422 మంది సభ్యులు ఉన్నారు.

ఎన్‌డిఎ అభ్యర్థి ఎంపిక బాధ్యత మోడీ, నడ్డాదే

ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు అప్పగించారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఎన్‌డిఎ నేతల సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డాతోపాటు ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలకు చెందిన జెడియు నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే, టిడిపి నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎల్‌జెపి నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఎన్‌డిఎ కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేయాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ బాధ్యతను మోడీ, జెపి నడ్డాకు అప్పగిస్తూ తీర్మానం చేసినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు.

నార్త్‌జోన్ కెప్టెన్‌గా శుభ్‌మన్

- ఈస్ట్‌జోన్‌కు ఇషాన్, వెస్ట్‌జోన్‌కు శార్దూల్ సారథ్యం
- దులీప్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల

ముంబయి: ఈనెల 28నుంచి బెంగళూరు వేదికగా జరిగే దులీప్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలైంది. నార్త్‌జోన్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. అలాగే నార్త్‌జోన్‌కు ఆడే 15మంది జట్టును ప్రకటించగా.. టీమిండియా ఆటగాళ్లు అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, కంబోజ్‌లకు చోటు దక్కింది. స్టాండ్‌బై ఆటగాళ్లుగా ఏడుగురు ఎంపికవ్వగా... ఈ టోర్నీ ముగిసిన అనంతరం ఆసియాకప్‌లో ఆడేందుకు భారతజట్టు బయల్దేరి వెళ్లనుంది. ఈ క్రమంలో దులీప్ ట్రోఫీలో ఆటగాళ్లు ఎవరైనా ఆసియాకప్ భారతజట్టుకు ఎంపిక అయితే ఆయా జట్లు స్టాండ్‌బై ఆటగాళ్లను రిప్లేస్ చేసుకోనున్నాయి. ఇక ఈస్ట్‌జోన్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్, వెస్ట్‌జోన్ కెప్టెన్‌గా శార్దూల్ ఠాకూర్ ఎంపికయ్యారు. సౌత్, సెంట్రల్, వెస్ట్, ఈస్ట్, నార్త్ మరియు నార్త్ ఈస్ట్ జోన్ల జట్ల మధ్య సుదీర్ఘ ఫార్మాట్‌లో జరిగే దులీప్ ట్రోఫీ చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ప్లే-ఆఫ్స్ దశలో ఈనెల 28న నార్త్‌జోన్, ఈస్ట్‌జోన్ జట్ల మధ్య తొలి మ్యాచ్, సెంట్రల్, నార్త్ ఈస్ట్‌జోన్ జట్ల మధ్య రెండోమ్యాచ్ అదేరోజు ప్రారంభం కానుంది. విజేతగా నిలిచిన జట్లు సెప్టెంబర్ 4నుంచి వెస్ట్‌జోన్, సౌత్‌జోన్ జట్లతో సెమీస్‌లో తలపడతాయి. సెప్టెంబర్ 11నుంచి ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మిగిలిన జట్ల కెప్టెన్ల, ఆటగాళ్ల జాబితాను బిసిసిఐ త్వరలో ప్రకటించనుంది.

జట్లు..

నార్త్‌జోన్: గిల్(కెప్టెన్), ఖజూరియా, అంకిత్ కుమార్(వైస్ కెప్టెన్), ఆయుష్ బడోనీ, యశ్ ధుల్, అంకిత్ కల్సి, నిషాంత్ సింధు, సాహిల్ లోత్రా, మయాంక్ దగర్, యుధ్‌వీర్ సింగ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, కంబోజ్, ఆకిబ్ నబీ, వాధవాన్(వికెట్ కీపర్).
స్టాండ్‌బై: శుభమ్ అరోరా(వికెట్ కీపర్), సింగ్‌పాల్, రవి చౌహాన్, అబిద్ ముస్తాక్, నిషుక్ బిర్లా, ఉమర్ నజీర్, దివేశ్ శర్మ.

ఈస్ట్‌జోన్: ఇషాన్ కిషన్(కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్(వైస్ కెప్టెన్), సందీప్ పట్నాయక్, విరాట్ సింగ్, దినేశ్ దాస్, శ్రీదమ్ పాల్, శరణ్‌దీప్ సింగ్, కుమార్ కుషగ్ర, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్, మానిషి, సూరజ్ జైస్వాల్, ముఖేష్ కుమార్, ఆకాశ్‌దీప్, మహ్మద్ షమీ. స్టాండ్‌బై: ముక్తర్ హుసైన్, ఆశీర్వాద్ స్వాన్, వైభవ్ సూర్యవంశీ, స్వస్తిక్ సమాల్, సుదీప్ ఘరామీ, రాహుల్ సింగ్.

వెస్ట్‌జోన్: శార్దూల్ ఠాకూర్(కెప్టెన్), జైస్వాల్, ఆర్యా దేశాయ్, హర్విక్ దేశాయ్, సౌరభ్ నవాలే(వికెట్ కీపర్లు), శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, రుతురాజ్ గైక్వాడ్, జైమీత్ పటేల్, మనన్ హింగ్రాజియా, సామ్స్ ములానీ, తనుష్ కోటియన్, ధర్మేంద్ర జడేజా, తుషార దేశ్‌పాండే, అర్జాన్ నాగ్వస్వలా. స్టాండ్‌బై: మహేశ్ పిథియా, శివలీక్ షమా, ముఖేశ్ చౌదరి.

పుతిన్‌ని కలిసిన అజిత్ దోవల్

త్వరలో భారత్‌కు పుతిన్

- రష్యా అధ్యక్షుడితో అజిత్ దోవల్ భేటీ

మాస్కో : రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఎ) అజిత్ దోవల్ వెల్లడించారు. గురువారం పుతిన్‌తో అజిత్ దోవల్ భేటీ అయ్యారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారని పేర్కొంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షులు ట్రంప్ అదనపు సుంకాలను విధించిన ఒక రోజు తరువాత పుతిన్ - దోవల్ సమావేశం జరగడం విశేషం. క్రెమ్లిన్‌లో ఈ భేటీ జరిగినట్లు రష్యా అధికారులు ధ్రువీకరించారు. గురువారం ముందుగా రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో దోవల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుతిన్ భారత పర్యటన ఖరారైన సంగతిని ప్రకటించారు. పహల్గాం దాడి తరువాత భారత్‌కు మద్దతు ఇచ్చినందుకు రష్యాకు కృతజ్ఞతలు తెలిపారు. రష్యాతో భారత్ ప్రత్యేకమైన, దీర్ఘకాల సంబంధాన్ని కలిగివుందని చెప్పారు. పుతిన్ భారత పర్యటనపై ఈ ఏడాది ప్రారంభం నుంచి చర్చలు జరుగుతున్నాయి. పుతిన్ చివరిసారిగా 2021 డిసెంబరులో భారత్‌లో పర్యటించారు. హైదరాబాద్ హౌస్‌లో జరిగిన శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు.

రూ.750కోట్ల నకిలీ జిఎస్‌టి ఇన్వాయిస్‌ల కేసులో ఇడి సోదాలు

న్యూఢిల్లీ : రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసుకు సంబంధించి జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి) జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించి ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన శివకుమార్ దేవరానుపై ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి.

మెట్రో రైలు విస్తరణకు భూసేకరణ

- విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

విశాఖ జిల్లాలో మెట్రో రైల్, రైల్వేలైన్ విస్తరణ, గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టులకు భూ సేకరణను వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విశాఖ కలెక్టరేట్‌లో మెట్రోలైన్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ భూ సేకరణపై కలెక్టర్ గురువారం సమీక్ష చేసి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాజెక్టులకు భూ సేకరణ చేయడంతోపాటు, పరిహారం కూడా త్వరగా అందించాలని తెలిపారు. పెందుర్తి, సింహాచలం నార్త్ స్టేషన్ మధ్యలో నిర్మించాల్సిన ఫ్లై ఓవర్, దువ్వాడ సింహాచలం లైన్ల మధ్యలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణపై సంబంధిత అధికారులతో చర్చించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్ 1లో భాగంగా మూడు కారిడార్లలో చేపట్టనున్న పనులకు సంబంధించి ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్మాణాల విలువను రైల్వే చట్టం ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. భూ సేకరణలో నిబంధనలను అనుసరించి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలన్నారు. కాలపరిమితిని దృష్టిలో పెట్టుకొని పనులు చేపట్టాలని సూచించారు. ఇంకా మిగిలి ఉన్న ఐఒసి గ్యాస్ పైప్ లైన్ల ఏర్పాటుకు జివిఎంసి, విఎంఆర్‌డిఎతో అధికారులు సహకరించి పెండింగ్ ఉన్న అనుమతులు త్వరగా ఇవ్వాలన్నారు. జివిఎంసి పరిధిలో కౌన్సిల్ అనుమతి పొంది పరిహారం ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని జివిఎంసి అధికారులకు సూచించారు. నరవ గ్రామంలో భూ సేకరణ నూరుశాతం సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ బి.హెచ్.భవానీప్రసాద్, ఆర్‌డిఒ సంగీత మాదూర్, శ్రీలేఖ, భూ సేకరణ అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

అమెరికా సుంకాలపై చర్చించండి

- డబ్ల్యుటిఒను కోరిన బ్రెజిల్

బ్రెసిలియా : తనపై అమెరికా విధించిన అధిక సుంకాల భారం నుంచి ఉపశమనం పొందేందుకు సహకరించాలని, ఇందుకోసం సంప్రదింపులు జరపాలని బ్రెజిల్ దేశాధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థను కోరింది. ఈ మేరకు డబ్ల్యుటిఓలో బ్రెజిల్ పిటిషన్ దాఖలు చేసిందని ప్రభుత్వ వర్గాలు ఎఎఫ్‌పి, అసోసియేటెడ్ ప్రెస్ వంటి వార్తా సంస్థలకు తెలియజేశాయి. బ్రెజిల్ ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యాభై శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. మాజీ అధ్యక్షుడు జెయిర్ బోల్సొనారోను బ్రెజిల్ ప్రభుత్వం విచారిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఆ దేశంపై అధిక సుంకాలతో ప్రతీకార చర్యకు దిగారు. ఈ నెలలో ట్రంప్ ప్రభుత్వం ఇప్పటి వరకూ బ్రెజిల్, భారత్‌పై అత్యధికంగా యాభై శాతం చొప్పున సుంకాలు విధించింది.

బ్రెజిల్ అధ్యక్షులు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా

చర్చల ప్రసక్తే లేదు : లూలా

రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరకుండా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అడ్డుకుంటున్నారని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా చెప్పారు. ట్రంప్ సిద్ధపడితే ఆయనతో చర్చించాలని తొలుత అనుకున్నానని, ఇప్పుడు ఆయన సంప్రదింపులకు సుముఖంగా లేరని తాను భావిస్తున్నానని, అలాంటప్పుడు చర్చలకు సిద్ధపడి అవమానపడదలచుకోలేదని చెప్పారు. ట్రంప్‌తో ప్రత్యక్ష చర్చలకు ఇక అవకాశం లేదని స్పష్టం చేశారు. బ్రెజిల్‌లోనూ, మొత్తంగా లాటిన్ అమెరికాలోనూ జోక్యం చేసుకునే చరిత్ర అమెరికాకు ఉన్నదని అంటూ అందులో భాగమే ఈ సుంకాల బెదిరింపులని తెలిపారు. 1964 కుట్ర సమయంలో తాము అమెరికా జోక్యాన్ని క్షమించామని అన్నారు. 'కానీ ఇప్పుడు అమెరికా జోక్యం చిన్నదేమీ కాదు. బ్రెజిల్ వంటి సార్వభౌమాధికారం కలిగిన దేశానికి నిబంధనలను నిర్దేశించగలనని అమెరికా అధ్యక్షుడు అనుకుంటున్నారు. అది ఆమోదయోగ్యం కాదు' అని స్పష్టం చేశారు. అమెరికా విధించిన సుంకాలపై బ్రిక్స్ ఆర్థిక వాణిజ్య కూటమిలో కూడా చర్చిస్తామని లూలా తెలిపారు. అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించబోవడం లేదని, అలాగే క్యాబినెట్ స్థాయి చర్చలకు తన ప్రభుత్వం స్వస్తి చెప్పబోదని ఆయన వివరించారు. తాను మాత్రం ట్రంప్‌కు ఫోన్ చేసే అవకాశం లేదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధించిన కొత్త సుంకాలతో బ్రెజిల్, అమెరికా సంబంధాలు 200 సంవత్సరాలు వెనక్కి పోయాయని అన్నారు. బోల్సొనారోపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోదని తెలిపారు. ట్రంప్ జోక్యాన్ని కోరినందుకు బోల్సొనారో మరో విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని అంటూ ఆయన మాతృభూమికి ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్‌తో తనకు వ్యక్తిగత పేచీలేవీ లేవని, వచ్చే నెలలో ఐరాసలో కానీ, నవంబరులో ఐరాస వాతావరణ చర్చల్లో కానీ తాము కలుసుకోవచ్చునని అన్నారు. అధ్యక్ష భవనానికి అతిథులుగా వచ్చిన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీలను ట్రంప్ అవమానించారని లూలా గుర్తు చేశారు.

గాజాలో ఇజ్రాయిల్ దుర్మార్గం

- 197కి పెరిగిన క్షుద్బాధ మృతులు

గాజా : ఇజ్రాయిల్ అనుసరిస్తున్న అమానుష విధానాల వల్ల క్షుద్బాధ, పోషకాహార లోపంతో మరణించిన వారి సంఖ్య 197కి చేరింది. వీరిలో 96మంది అభం శుభం తెలియని చిన్నారులే వుండడం విచారకరం. గత 24గంటల్లో కరువు బారిన పడి మరో నలుగురు పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గాజాకు నిత్యావసరాలతోపాటు అత్యావసరమైన ఔషధాలు కూడా అందకుండా ఇజ్రాయిల్ అమలు చేస్తున్న తీవ్రమైన ఆంక్షల కారణంగా వందమందికి పైగా నెలలు నిండకుండా జన్మించిన నవజాత శిశువుల ప్రాణాలకు ముప్పు పొంచి వుందని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. ఆస్పత్రుల్లో ప్రాణాలను కాపాడేందుకు చేయాల్సిన అత్యవసరమైన ఆపరేషన్లు కూడా ఇంధన కొరతతో ఆగిపోతున్నాయి.

ఆకలే తాజా హంతకి

తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆకలి అనేది గాజాలో తాజా హంతకిగా మారిందని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) వ్యాఖ్యానించింది.

ఎముకల గూడులా తయారైన కన్నబిడ్డతో ఓ తల్లి

గాజాను ఇజ్రాయిల్ దిగ్బంధించడానికి, కరువు కాటకాలు నెలకొనక ముందు ఐక్యరాజ్య సమితి, దాని భాగస్వాములు కలిసి గాజావ్యాప్తంగా 20లక్షల మంది ప్రజలకు ఆహార పంపిణీ ప్రక్రియను అమలు చేసేవని ఆ గ్రూపు ఎక్స్ పోస్టులో పేర్కొంది. ఐదు నెలలు గడిచిన తర్వాత పరిస్థితి మారింది. సైనికులతో నిండిన నాలుగు ఆహార పంపిణీ కేంద్రాలు మానవతా సాయాన్ని అందించడం లేదు. మానవతా నిబంధనలకు కట్టుబడకుండా పాలస్తీ నియన్లను ప్రమాదంలో పడేసేలా జిహెచ్‌ఎఫ్ వ్యవహరిస్తోందని ఐక్యరాజ్య సమితి, ఇతర మానవతా గ్రూపులు విమర్శించాయి. మే నుండి గాజాలో జిహెచ్‌ఎఫ్ అమలు చేస్తున్న ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ఇజ్రాయిల్ కాల్పులు, దాడుల్లో 1300 మందికి పైగా మరణించారు.

ఘర్షణలకు కారణమవుతున్న ఆహారపంపిణీ విధానాలు

అరకొరగా వున్న సాయం కూడా అందరికీ అందకుండా పోతుండడంతఅధికార కూతాళలేక, పిల్లల ఆకలి బాధలు చూడలేక ఒకరికొకరు ఘర్షణలు పడుతున్నారు. సక్రమంగా గిడ్డంగుల ద్వారా ఆహారాన్ని పంపిణీ చేస్తే బాగుంటుందని, విమానాల ద్వారా కిందకు జారవిడచడం వల్ల పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయని స్థానికుడు ఇస్మాయిల్ చెప్పారు.

మెక్సికోలో వలసదారుల ప్రదర్శన

తపంచులా (మెక్సికో) : వలసదారులపై ప్రభుత్వం సాగిస్తున్న నిర్బంధాలను నిరసిస్తూ మెక్సికోలో వందలాది మంది ప్రదర్శన నిర్వహించారు. దక్షిణాన గౌతెమాలాకు సరిహద్దున ఉన్న తపంచులా నగరం నుంచి బయలుదేరిన వలసదారులు ఉత్తర దిశగా కదులుతూ సెంట్రల్ మెక్సికో వైపు సాగుతున్నారు. వలసదారుల సమస్యలపై పోరాడుతున్న ఓ స్వచ్ఛంద సంస్థ అధిపతి లూయిస్ గార్సియా విల్లగ్రాన్‌ను తపంచులాలో పోలీసులు మంగళవారమే అరెస్ట్ చేశారు. మానవ అక్రమ రవాణా ఆరోపణపై ఆయనను అరెస్ట్ చేశారు. అమెరికా చేరడం తమ లక్ష్యం కాదని వలసదారులు స్పష్టం చేశారు. తమ ప్రతిపత్తిని చట్టబద్ధం చేసుకునేందుకు, ఆశ్రయం పొందేందుకు నెలల తరబడి ఎదురు చూస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా ఇమ్మిగ్రేషన్ హోదా పొందడం దుర్లభంగా ఉన్నదని వారు చెప్పారు. దక్షిణ మెక్సికోలో వలసదారులకు అడ్డుకట్ట వేసేందుకు మెక్సికో ప్రభుత్వం ఇటీవలి కాలంలో తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వలసదారులకు ఆశ్రయం కల్పించేందుకు నిరాకరిస్తోంది. చేసేందుకు పని లేకుండా పోతోందని, గూడు కూడా కరువవుతోందని వారు ఆందోళన చెందుతున్నారు.

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధానాల కారణంగా సరిహద్దులో ఇమ్మిగ్రేషన్‌పై ప్రభావం పడుతోంది. 9,306 మంది వలసదారులు, ఆశ్రయం కోరుతున్న వారిని అడ్డుకున్నామని అమెరికా కస్టమ్స్-బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం జూన్‌తో తెలిపింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది 93 శాతం తక్కువ అని చెప్పింది. ఆశ్రయం కోరుతూ వస్తున్న దరఖాస్తులను ప్రాసెస్ చేసే ప్రక్రియ నత్తనడక నడుస్తోందని, చట్టబద్ధమైన ఇమ్మిగ్రేషన్ హోదా పొందేందుకు అవరోధాలు ఏర్పడుతున్నాయని ప్రదర్శన నిర్వాహకులు తెలిపారు. దేశంలోని దక్షిణ ప్రాంతంలో సరైన పత్రాలు లేని వలసదారులు, ఆశ్రయం కోరుతున్న వారిని అమెరికా సరిహద్దు నుంచి తరిమివేయడమే ప్రభుత్వ ఉద్దేశమని వారు ఆరోపించారు. మెక్సికో నుంచి వలసదారులు అమెరికాలో ప్రవేశించకుండా అడ్డుకోవాలని ట్రంప్ ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది. ఆ విషయంలో మెక్సికో తగిన చర్యలు తీసుకోని పక్షంలో టారిఫ్‌లు విధిస్తానని బెదిరించింది.

గిరిజన సంస్కృతిని రక్షించుకుందాం

- అంతర్జాతీయ గిరిజన దినోత్సవంలో విసి ప్రసన్నశ్రీ

ప్రజాశక్తి- రాజానగరం

మౌఖిక రూపంలో ఉండే అపారమైన గిరిజన సాహిత్య సంస్కృతి సంపదను సాంకేతిక పరిజ్ఞానంతో పరిరక్షించి భావితరాలకు అందించాలని విసి ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం సహకారంతో ఎస్‌సి, ఎస్‌టి సెల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ట్రైబల్ డేను గురువారం నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్‌ఛాన్సలర్ ఎస్.ప్రసన్నశ్రీ, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య కెవి.స్వామి, కన్వీనర్‌గా సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులతో కలిసి యూనివర్సిటీ అధికారులు నత్య ప్రదర్శన చేసి అలరించారు. ఈ సందర్భంగా వైస్‌ఛాన్సలర్ మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో పర్యావరణహితంగా జీవించే గిరిపుత్రులకు అంతర్జాతీయ ఆదివాసి గిరిజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'స్థానిక ప్రజలు, కృత్రిమ మేధస్సు - హక్కులను కాపాడుకోవడం, భవిష్యత్తును రూపొందించడం' అనే థీమ్‌తో ప్రపంచ గిరిజన దినోత్సవం జరుగుతోందన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని భాష, సాహిత్యం, సంస్కృతి ఎంతో ప్రత్యేకమైనవన్నారు. 35 ఏళ్ల గిరిజన ప్రాంతంలోని తన అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు.

గుకేశ్‌కు షాక్

పోలెండ్ యువ గ్రాండ్‌మాస్టర్ చేతిలో అనూహ్య ఓటమి

కటోవిస్(పోలెండ్): ప్రపంచ చెస్ ఛాంపియన్ డి. గుకేశ్ అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. పోలండ్ యువ గ్రాండ్‌మాస్టర్ జాన్-క్రిస్టోఫ్ దుడాతో జరిగిన బ్లిట్జ్ గేమ్‌లో 1-5పాయింట్ల తేడాతో పరాజయాన్ని చవిచూశాడు. జాన్-క్రిస్టోఫ్ దుడా 2021 ఫిడే ప్రపంచకప్ విజేత. ఆరు గేమ్‌లతో కూడిన బ్లిట్జ్‌లో డి. గుకేశ్ హోరాహోరీగా పోరాడినా ప్రయోజనం లేకపోయింది. 2025లో ప్రపంచ ఛెస్ ఛాంపియన్‌గా నిలిచిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించిన గుకేశ్... బ్లిట్జ్ గేమ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. క్లాసికల్ ఫార్మాట్‌లో రాణించిన 18ఏళ్ల గుకేశ్.. బ్లిట్జ్‌లో ఆ స్థాయి ప్రదర్శనను కనబర్చలేకపోయాడు. మరోవైపు దుడా అంచనాలకు మించి రాణించి భారత గ్రాండ్‌మాస్టర్‌ను చిత్తుచేయడం విశేషం.

హడలెత్తించిన హెన్రీ

- జింబాబ్వే 125 ఆలౌట్

బులవాయో(జింబాబ్వే): రెండోటెస్ట్‌లోనూ జింబాబ్వే బ్యాటర్లు ఆశించినస్థాయిలో రాణించలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లు హెన్రీ(5/40), ఫౌల్క్స్(4/38) సమిష్టిగా రాణించడంతో జింబాబ్వే జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 125పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే ఓపెనర్ టేలర్(44), వికెట్ కీపర్ టిగా(33నాటౌట్) మినహా.. మిగిలిన ఏ ఒక్క బ్యాటరూ క్రీజ్‌లో నిలదొక్కుకోలేకపోయారు. దీంతో జింబాబ్వే ఇన్నింగ్స్ 48.5ఓవర్లలోనే ముగిసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సరికి వికెట్ నష్టపోయి 174పరుగులు చేసింది. కాన్వే(79నాటౌట్), యంగ్(74) అర్ధసెంచరీలతో రాణించారు. యంగ్ 74పరుగుల వ్యక్తిగత స్కోర్‌వద్ద ట్రేవోర్ బౌలింగ్‌లో ఓటయ్యాడు. న్యూజిలాండ్ జట్టు స్కోర్ 162పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. క్రీజ్‌లో కాన్వేకి తోడు డఫీ(8) ఉన్నారు. రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి టెస్ట్‌లో న్యూజిలాండ్ జట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

మార్కెట్ యార్డులో డిజిటల్ చెల్లింపులు

- తూర్పుగోదావరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుకు మంత్రి కందుల ప్రారంభం

ప్రజాశక్తి- పెరవలి (తూర్పుగోదావరి జిల్లా)

మార్కెట్ యార్డుల్లో డిజిటల్ వసూళ్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్టుల వద్ద డిజిటల్ చెల్లింపులకు శ్రీకారం చుట్టారు. నగదు వసూళ్లకు బదులుగా ఇకపై ఇ-పాస్ యంత్రాల ద్వారా డిజిటల్ రసీదులు ఇవ్వనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలిసారిగా తూర్పుగోదావరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా పెరవలి చెక్ పోస్ట్ వద్ద డిజిటల్ విధానాన్ని మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి ప్రారంభించారు. ఈ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ యార్డు తనిఖీల్లో ఈ విధానం అమల్లోకి వస్తుంది తెలిపారు. ఈ విధానం వల్ల అవినీతికి తావుండదన్నారు. మార్కెట్ కమిటీల ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి రంగంలో యాప్‌ల ద్వారా ప్రజలకు సౌలభ్యంతో కూడిన డిజిటల్ విధానాన్ని ప్రవేశపెడుతోందన్నారు. తద్వారా డేటా సేకరణ సులువవుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన ఈ విధానంతో మార్కెట్ యార్డుల ఆదాయానికి గండి పడకుండా రుసుం లక్ష్యాలను వంద శాతం చేరుకునేందుకు వీలుంటుందని కలెక్టర్ తెలిపారు. ఎస్‌బిఐ సహకారంతో దీన్ని అమలు చేస్తున్నారు. నకిలీ రసీదులతో చేతివాటం ప్రదర్శిస్తున్న వారికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగోలు సీతమ్మ , మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్, పాపారావు, అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్, నిడదవోలు, తణుకు మార్కెటింగ్ సెక్రెటరీలు హరిబాబు వడలి ప్రసాద్, ఎంపిపి కె.సీతారాంప్రసాద్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రవి వర్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోయలో పడిన సిఆర్‌పిఎఫ్ వాహనం

- ముగ్గురు జవాన్లు మృతి

ఉధంపూర్ : సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్)కు చెందిన ఒక వాహనం అదుపు తప్పి లోయలో పడిపోవడంతో ముగ్గురు జవాన్లు మృతి చెందారు. మరో 15 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన జమ్ముకాశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో గురువారం ఉదయం 10:30 గంటల సమయంలో జరిగింది. బసంత్ ఘర్‌లో ఒక ఆపరేషన్ ముగించుకుని తిరిగివస్తుండగా కద్వా ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వాహనాన్ని సిపిఆర్ఎఫ్ యొక్క 187వ బెటాలియన్‌కు చెందినదిగా గుర్తించారు. ప్రమాద సమయంలో వాహనంలో 23 మంది ఉన్నట్లు సమాచారం. కాగా, ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని స్థానికులు తక్షణమే స్పందించారు. సహాయం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. గాయపడిన వారిని రక్షించి సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు మద్దతు ఇవ్వండి

- కేంద్ర మంత్రిని కోరిన టిడిపి ఎంపిలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్సెలార్ మిట్టల్-నిప్పాన్ స్టీల్ (ఎఎమ్ఎన్ ఎస్ ఇండియా) ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డి కుమారస్వామిని తెలుగుదేశం ఎంపిలు అభ్యర్థించారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, టిడిపి ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఇతర టిడిపి ఎంపీలతో కలసి గురువారం కేంద్ర మంత్రికి ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎమ్ డిసి) నుండి ఇనుప ఖనిజం కేటాయింపు, స్లరీ పైప్‌లైన్ క్లియరెన్స్ వంటి విషయాలను వేగవంతం చేయడంలో చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వరంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తామని కేంద్రం ప్రకటించినా, ఉద్యోగులను తొలగిస్తున్నా నోరుమెదపకుండా, గనులు కేటాయించాలని కోరకుండా, ప్రైవేటురంగంలోని మిట్టల్ ప్లాంట్ కోసం విజ్ఞప్తి చేయడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

వెనుకబడిన వారి గొంతు నొక్కొద్దు

- బీహార్ ఎస్ఐఆర్‌పై అమర్త్యసేన్

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యాసేన్ తప్పుపట్టారు. కొందరి గొంతుకను... ముఖ్యంగా దేశంలో వెనుకబడిన ప్రాంతాలకు చెందిన వారి వాణిని అణచివేసేందుకు ప్రయత్నించడం సరికాదని చెప్పారు. 'ది హిందూ' పత్రికకు ఇచ్చిన ఈ-మెయిల్ ఇంటర్వ్యూలో అమర్త్యసేన్, ఎస్ఐఆర్‌పై తన అభిప్రాయాలు పంచుకున్నారు. ఆ వివరాలు...

దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టాలన్న ఎన్నికల కమిషన్ ప్రయత్నాన్ని మీరు సమర్థిస్తారా?

సరిగా, సక్రమంగా నిర్వహిస్తే ఓటర్ల జాబితాలను సరిచేయడం నిజంగా మంచి కసరత్తే అవుతుంది. ప్రస్తుత జాబితాలలోని తప్పులను తొలగించడానికి తొందరపాటు ప్రయత్నాలు చేస్తే, ఆ క్రమంలో మరిన్ని తప్పులు చేస్తే ఫలితం భయానకంగా ఉంటుంది. తక్కువ సమయంలో, అది కూడా పక్షపాత ధోరణికి అవకాశాలు గణనీయంగా వున్నప్పుడు ఈ ప్రయత్నాన్ని చేపడితే ఎన్నికలు అనుకున్నంత నిజాయితీగా జరగవు. దానికంటే ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలతోనే ఎన్నికలు నిర్వహించడం మేలు. చాలామంది ఎన్నికల సంఘం తటస్థతను ప్రశ్నించారు. ఈ విషయాన్ని కూడా సరిగా అంచనా వేయాల్సి ఉంది. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించినప్పటికీ త్వరగా రూపొందించే ఓటర్ల జాబితాలలో తీవ్రమైన తప్పులు ఉండవచ్చు. చాలా మంది పౌరులు... ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాల వారి వద్ద సాక్ష్యాధారాలుగా చూపేందుకు సరైన పత్రాలు లేకపోవచ్చు. ఇక్కడ వర్గ పక్షపాతం అనేది చాలా పెద్ద ప్రమాదకారి.

చాలా తక్కువ సమయంలో, హడావిడిగా ఓటర్ల జాబితాలను సవరించే ప్రక్రియలో పెద్ద సమూహాలకు చెందిన వారు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉన్నదా?

కొంతమంది పౌరుల గొంతును... ముఖ్యంగా దేశంలో అభివృద్ధికి నోచుకోని అట్టడుగు ప్రాంతాలకు చెందిన వారి గళాన్ని అణచివేసే లక్ష్యంతో ప్రయత్నం జరిగినట్లైతే అది భయంకరమైన పరిణామమే అవుతుంది. దీనిని పూర్తిగా నివారించాల్సిందే. న్యాయంగా, నిష్పక్షపాతంగా విమర్శలు చేసే విమర్శకుల అనుమానాలకు గల కారణాలను ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకోవాలి. తన ప్రాధాన్యతల ద్వారా అనుమానాలు రేకెత్తడానికి ఎన్నికల కమిషన్ కారణం కాకూడదు. సుప్రీంకోర్టు కూడా తన పర్యవేక్షక పాత్రను క్రియాశీలంగా, న్యాయంగా నిర్వర్తించాల్సి వుంటుంది. నిజానికి పౌరుల హక్కులు నిర్లక్ష్యానికి గురికాకుండా చూసుకోవాల్సిన అత్యంత బాధ్యత కలిగిన సంస్థ సుప్రీం కోర్టే. భారత పౌరులుగా మనమందరం సుప్రీంకోర్టు నిర్వహించే రాజ్యాంగబద్ధమైన పాత్రపై ఆధారపడాల్సి వుంటుంది.

బిజెపి పాలిత రాష్ట్రాలలో నిరుపేద బెంగాలీ వలస కార్మికులపై జరుగుతున్న వేధింపుల గురించి మీరు ఏమంటారు?

ఇది ఒక జనరల్ పాయింట్, దీన్ని పరిష్కరించాల్సిన అవసరం వుంది. పైగా దీని పట్ల ప్రత్యేకమైన ఆందోళన కూడా వుంది. జనరల్ పాయింట్ ఏమిటంటే, భారతదేశంలో నివసించే వారందరూ ఈ దేశ పౌరులే. దేశంలోని ఏ ప్రాంతం వారిపైనా... బెంగాలీ లేదా తమిళుడు లేదా మహారాష్ట్రియన్ అయినా... దేశంలోని ఏ ప్రాంతంలోనూ వివక్ష చూపకూడదు. ఇతర ప్రాంతాలలో బెంగాలీ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించడం నిజంగా చాలా చెడ్డ పని. అలాగే మరే ఇతర వలస కార్మికులు లేదా గ్రూపుల పట్ల దురుసుగా వ్యవహరించినా కూడా అంతే విచారించాల్సిన అంశం. అది చాలా పెద్ద జనరల్ పాయింట్. దీనికి అదనంగా ఒక ప్రత్యేక ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. భారతదేశంలోని కొన్ని రాజకీయ ఉద్యమాలు బెంగాలీ భారతీయులను బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన వారుగా చిత్రీకరిస్తున్న ధోరణి ఆందోళన కలిగిస్తోంది. దురదృష్టవశాత్తూ బెంగాలీలను బంగ్లాదేశీయులుగా పరిగణించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా దేశంలోని కొన్ని రాజకీయ గ్రూపుల ముస్లిం వ్యతిరేక కార్యక్రమాల కారణంగా బెంగాలీ భారతీయులు తరచుగా ఇతర భారతీయుల కంటే ఎక్కువ వివక్షకు గురవుతున్నారు. గొప్ప కవిత్వమైన చర్యాపాద్ ద్వారా పది, పదకొండవ శతాబ్దాల మధ్య పుట్టిన బెంగాలీ భాషను బంగ్లాదేశీ భాషగా ఢిల్లీలో చాలామంది పలుకుబడి కలిగిన అధికారులు చూసినప్పుడు వారి అజ్ఞానం ఏ స్థాయిలో వుందో బయటపడింది.

వచ్చే సంవత్సరం పశ్చిమ బెంగాల్ శాసనసభకు ఎన్నికలు జరగనున్నందున ఆ ఎన్నికల సన్నాహాలుగా హిందుత్వను ముందుకు తీసుకుపోయేందుకు బిజెపి చాలా కఠోరంగా కృషి చేస్తున్నట్లు కన్పిస్తోంది. ఈ ప్రయత్నంలో వారు విజయం సాధిస్తారా?

హిందూ - ముస్లింల మధ్య సుహృద్భావానికి, అలాగే వివిధ సమాజాల మధ్య సహకారానికి బెంగాల్‌లో సుదీర్ఘ చరిత్ర ఉంది. మతపరమైన సంకుచితత్వాన్ని సృష్టించేందుకు ప్రయత్నించే రాజకీయ పార్టీ తాత్కాలికంగా తన విచ్ఛిన్నకర ప్రచారం, విభజన ప్రయత్నాల ద్వారా పాక్షిక విజయాన్ని పొందవచ్చు. అంతేకానీ, బెంగాల్‌ను మత విద్వేషాలకు నిలయంగా మార్చడం అంత సులభం కాదు. ఈ తరహా రకమైన విభజన ప్రయత్నాలు కొన్నిసార్లు స్వల్పకాలిక విజయాలు సాధించవచ్చు. కానీ బెంగాలీ సంస్కృతి, సమాజం అంతర్గత శతృత్వాన్ని సృష్టించకుండా చివరికంటా ప్రతిఘటిస్తాయి. పెంచి పోషించుకున్న అసమ్మతి, విభేదాల వల్ల రాజకీయ లబ్ది పొందగలమన్న భ్రమలు ఏమైనా ఉంటే అవి అశాశ్వతమే కాగలవు.

అధిక సుంకాలతో వృద్ధికి దెబ్బ..!

- జిడిపి 0.5 శాతం తగ్గొచ్చు
- దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- ఆర్‌బిఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు
- అమల్లోకి తొలి దశ 25 శాతం టారిఫ్‌లు

హైదరాబాద్ : భారత ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన అధిక సుంకాలు మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. యుఎస్ సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ తన వృద్ధి రేటులో 50 బేసిస్ పాయింట్ల (0.5 శాతం) తగ్గుదలను చవి చూడనుందన్నారు. అయితే.. భారత్ ఈ తగ్గుదలను ఒక సంవత్సరం వరకు మాత్రమే తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సుబ్బారావు అన్నారు. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ఉంది. 50 బేసిస్ పాయింట్ల వృద్ధి తగ్గుదలను ఒక సంవత్సరం పాటు తట్టుకోగలదు. కానీ అది ఎక్కువ కాలం కొనసాగితే ముఖ్యంగా ఎగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారక ద్రవ్యం స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుంది." అని సుబ్బారావు అన్నారు.

పొంచి ఉన్న సవాళ్లు

ప్రస్తుతం భారత్ 7 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోందని సుబ్బారావు తెలిపారు. ట్రంప్ విధించిన అధిక సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు భారత వృద్ధిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. యుఎస్ అధిక సుంకాలు ఎగుమతి ఆదాయాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. అయితే.. ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు ఉండటం.. భారత్‌కు కొంత ఊరటనిస్తుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ కొత్త వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని సూచించారు. దేశీయ తయారీని ప్రోత్సహించాలని, ఇతర ఇంధన మార్కెట్లను అన్వేషించాలని సుబ్బారావు సూచించారు. ఆసియా, ఆఫ్రికా, యూరోపియన్ దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలన్నారు.

అమెరికా బెదిరింపు వ్యూహాలను ప్రతిఘటించండి : సిపిఎం

న్యూఢిల్లీ : భారత ఎగుమతులపై 50శాతం టారిఫ్‌ను విధిస్తూ అమెరికా తీసుకున్న చర్యను సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఏకపక్షంగా తీసుకున్న ఈ చర్య నియంతృత్వమైనదని, అమెరికా ప్రభుత్వ బెదిరింపు ఎత్తుగడలను ప్రతిబింబిస్తోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అమెరికా చేసిన డిమాండ్లన్నింటినీ ఆమోదించనందుకు గానూ భారత ఎగుమతులపై 25శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటిం చారు. దీనికి తోడు, రష్యా చమురును భారత ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నందుకు పెనాల్టీగా అదనంగా 25శాతం టారిఫ్ విధించారు. రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్నందుకు భారత్ వంటి దేశాలను అణచివేయడానికి అమెరికా, ఇయు ప్రయత్నిస్తున్నాయి. మరోపక్క వారు మాత్రం రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తు న్నారు. అమెరికా తీసుకువస్తున్న ఒత్తిడికి లొంగి పోకుండా భారత ప్రభుత్వం ధృఢంగా నిలబడి, ప్రతిఘటించాలని సిపిఎం విజ్ఞప్తి చేసింది. ఈ టారిఫ్‌ల పెంపుతో తీవ్రంగా ప్రభావితమవుతున్న భారత ఎగుమతిదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పొలిట్‌బ్యూరో కోరింది. అమెరికా బెదిరింపులకు వ్యతిరేకంగా, మన దేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవడానికి తక్షణమే నిరసనలు చేపట్టాల్సిందిగా అన్ని శాఖలకు సిపిఎం పిలుపునిచ్చింది.

ఉత్తరకాశీలో 50 మందికి పైగా గల్లంతు

డెహ్రాడూన్ : మెరుపు వరదలతో అతలాకుతలమైన ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మూడో రోజైన గురువారం నాడు కూడా సహాయక చర్యలు కొనసాగాయి. 70 మందిని రక్షించినట్లు, 50 మందికి పైగా వ్యక్తులు గల్లంతయ్యారని ఆర్మీ వెల్లడించింది. ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలి పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం ఆకస్మిక వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. ఈ వరదల్లో అనేక మంది కొట్టుకుపోయారని స్థానికుల నుంచి భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత సైన్యం, వైమానిక దళం, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలను నిర్వహిస్తున్నాయి. భూమిలోకి చొచ్చుకుపోయే రాడార్లు, స్నిఫర్ డాగ్‌లతో పాటు శిథిలాల కింద చిక్కుకుని ఉన్న వారిని గుర్తించడానికి అధునాతన పరికరాలను అధికారులు వినియోగిస్తున్నారు. అయితే వర్షాలు, విరిగిపడుతున్న కొండచరియలు కారణంగా సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోంది. 'ఇది భారీ విపత్తు, నష్టంపై విశ్లేషణ జరుగుతోంది. ఉత్తరకాశీని కలిపే రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బాధితులను రక్షించడానికి మా బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి' అని ఎన్‌డిఆర్ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి) గంభీర్ సింగ్ చౌహాన్ తెలిపారు.

జస్టిస్ వర్మ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : తనపై సుప్రీంకోర్టు నియమించిన న్యాయమూర్తులు జరిపిన విచారణను సవాలు చేస్తూ జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. దీంతో పార్లమెంటులో ఆయన అభిశంసనకు అడ్డంకులు తొలగిపోయాయి. ఈ ఏడాది ప్రారంభంలో జస్టిస్ వర్మ నివాసంలో పెద్ద మొత్తంలో నగదు లభించిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణ జరిపిన న్యాయమూర్తుల బృందం ఆయనను తొలగించాలని సిఫార్సు చేసింది. జస్టిస్ వర్మను పదవి నుంచి తొలగించాలంటూ అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఖన్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సిఫార్సు చేశారు. తనపై వచ్చిన ఆరోపణల విచారణకు న్యాయమూర్తులను నియమించడాన్ని జస్టిస్ వర్మ సవాలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, ఎజి మసిహ్‌తో కూడిన బెంచ్ వర్మ పిటిషన్‌ను తోసిపుచ్చుతూ న్యాయమూర్తులతో కమిటీని ఏర్పాటు చేయడం, కమిటీ పాటించిన పద్ధతులు చట్టబద్ధంగానే ఉన్నాయని స్పష్టం చేసింది. తనపై కమిటీ దర్యాప్తు జరపడం చట్టవిరుద్ధమన్న వర్మ వాదనను తోసిపుచ్చింది.

'ఫొటోలు, వీడియోను అప్‌లోడ్ చేయడం మినహా ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తుల కమిటీ నిబంధనలు పాటించాయి. ఫొటోలు, వీడియోను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని మేము చెప్పాము. మీరు అప్పుడు దానిని సవాలు చేయలేదు' అని బెంచ్ తెలిపింది. ప్రధానికి, రాష్ట్రపతికి సిజెఐ లేఖలు పంపడం రాజ్యాంగ విరుద్ధం కాదని అభిప్రాయపడింది. న్యాయమూర్తిని తొలగించాలని సిఫార్సు చేసే అధికారం సుప్రీం కమిటీకి లేదని జస్టిస్ వర్మ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ అన్నారు. అది కేవలం ప్రధాన న్యాయమూర్తికి సలహా ఇవ్వడానికి మాత్రమే పరిమితమని చెప్పారు. ఇలాంటి చర్య రాజ్యాంగేతర యంత్రాంగానికి అవకాశం కల్పిస్తుందని వాదించారు.

ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు

(మొదటిపేజీ తరువాయి)

వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నామని, వీటిద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుందని వివరించారు. 92,724 చేనేత కుటుంబాలకు సామాజిక పింఛన్ల కోసం ఏడాదికి రూ.546 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.

నాగరికత నేర్పిన నేతన్న

రైతు అన్నంపెడితే... నేతన్న నాగరికత నేర్పాడని, భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఆరు గజాల చీర అగ్గిపెట్టెలో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతమన్నారు. మంగళగిరి, ధర్మవరం, వెంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకతని, పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుందని, మన నేతన్నలు నేసిన వస్త్రాలను బ్రిటీష్ వారు ఇంగ్లండ్ తీసుకెళ్లి అమ్ముకునేవారని వివరించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఖద్దరు ధారణ, నూలు వడకడం దేశభక్తికి నిదర్శనంగా నిలిచాయని గుర్తు చేశారు.

చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున నిర్వహిస్తాం

చేనేతల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్ఆర్ఐ ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి తొలిగా అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే నాటి ముఖ్యమంత్రి ఎన్టి రామారావు సగం ధరకే చీర, ధోవతి పథకాన్ని ప్రవేశపెట్టి నేతన్నతల ఉపాధికి భరోసా కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడిన రంగం చేనేతని, దాదాపు 1,22,644 కుటుంబాలు ఈ రంగంలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు ధారాలతో తయారు చేసిన ఎపి చిత్రపటాన్ని సిఎం చంద్రబాబుకు మంత్రులు సవిత, లోకేష్, చేనేత కార్మికులు బహూకరించారు. కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, ఎస్.సవిత, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ చర్యలతో రూ.3.75 లక్షల కోట్ల భారం

- మోడీ సర్కార్ మౌనంపై ప్రతిపక్షాల నిలదీత
- ఎస్ఐఆర్, సుంకాలపై దద్దరిల్లిన పార్లమెంట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడుపై పార్లమెంట్ దద్దరిల్లింది. కేంద్రం తీరును నిరసిస్తూ పార్లమెంట్ లోపల, బయట ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే మణిపూర్‌కు సంబంధించిన రెండు బడ్జెట్ బిల్లులను ఎటువంటి చర్చ లేకుండా మూజువాణి ఓటుతో ఆమోదించారు. రాజ్యసభలో కోస్టల్ షిప్పింగ్ బిల్లును ఆమోదించారు. గురువారం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లి, ప్లకార్డులు పట్టుకుని ఎస్ఐఆర్‌పై చర్చించాలని నినాదాలు చేశారు. వెంటనే సభను స్పీకర్ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైనప్పుడు కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగుతుండగానే, ఎటువంటి చర్చ లేకుండా మణిపూర్ ఆర్థిక వ్యవహారాలు, బడ్జెట్‌కు సంబంధిం చిన రెండు బిల్లులను మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం సభను శుక్రవారానికి వాయిదా వేశారు. ఇటు రాజ్యసభలోనే ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభ తొలుత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలోనూ కోస్టల్ షిప్పింగ్ బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం బిల్లును ఆమోదించారు.

పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన

గురువారం పార్లమెంట్ ఆవరణలో బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)కి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపిలు ప్లకార్డులు చేత పట్టుకుని మోడీ ప్రభుత్వానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్, వి. శివదాసన్, డిఎంకె ఎంపి కనిమొళి, ఎ.రాజా, ఎస్పి ఎంపి సుప్రియా సులే, ఎన్‌సిపి ఎంపి రాంగోపాల్ యాదవ్, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా ఇతర ప్రతిపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వలస కూలీలను అరెస్టు చేయడంపై కూడా ప్రతిపక్ష ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి.. ఈ విషయంలో తన ముఖ్యమంత్రులను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

విదేశాంగ విధానంలో మోడీ ప్రభుత్వం ఫెయిల్ : మల్లికార్జున ఖర్గే

ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడం నరేంద్రమోడీ ప్రభుత్వ వైఫల్యమని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే విమర్శించారు. భారత దౌత్యం బలహీనంగా, గందరగోళంగా కనిపిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ చర్యలు తీసుకున్నారన్నారు. ఆరు నెలలుగా మోడీ ప్రభుత్వం అమెరికాతో ఎలాంటి ఒప్పందం చేసుకోలేకపోయిందని, ట్రంప్ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్నా, బలవంతం చేస్తున్నా మోడీ మౌనంగా ఉన్నారని ఆరోపించారు. ట్రంప్ బ్రిక్స్, వందశాతం సుంకాలపై వ్యాఖ్యానించినా ప్రధాని ఏమీ మాట్లాడలేదన్నారు. అమెరికా సుంకాల విధానంపై, దేశ ఆర్థిక పరిస్థితిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాకు ఇండియా ఎగుమతులు దాదాపు రూ.7.51 లక్షల కోట్లని, 50 శాతం సుంకాలతో దాదాపు రూ.3.75 లక్షల కోట్ల ఆర్థిక భారం పడుతుందని అన్నారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, పాడి పరిశ్రమ, ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, పెట్రోలియం, వస్త్ర పరిశ్రమలు ఎక్కువగా ప్రభావితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ దౌత్యం వినాశకరమైన రీతిలో దిగజారిపో తున్న సమయంలో ట్రంప్ 50 శాతం సుంకాలు వచ్చాయని అన్నారు. ఇది విదేశాంగ విధాన విపత్తు అని పేర్కొన్నారు.

దేశం, ఆర్థిక వ్యవస్థ, రైతులు, యువతకు ముప్పు : అఖిలేష్ యాదవ్

విదేశాంగ విధానం అన్ని విధాలా విఫలమైందనడానికి ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడమే నిదర్శనమని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. దేశం, ఆర్థిక వ్యవస్థ, రైతులు, యువత ప్రమాదంలో ఉన్నారని చెప్పారు. రైతుల ఆదాయం రెట్టింపు కాలేదని, యువత నిరుద్యోగులుగా ఉన్నారని విమర్శించారు.

ఆధారాలివిగో...!

(మొదటిపేజీ తరువాయి)

తప్పుడు ఫోటోలు ఉన్న ఓటర్లు, మరో 33,692 ఓటర్లు ఫారం-6 దుర్వినియోగం చేసినవి ఉన్నాయని ఆయన వివరించారు. మొత్తంమీద లక్షా 250 దొంగ ఓట్లు ఉన్నట్లు తేలిందని చెప్పారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ, మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలను విశ్లేషించామని తెలిపారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో గెలిచినా, 32,707 ఓట్ల తేడాతో ఎంపి స్థానంలో బిజెపి చేతిలో కాంగ్రెస్ ఓడిపోయిందని తెలిపారు.

మహారాష్ట్రలో ఐదు నెలల్లో కోటి కొత్త ఓట్లు

మహారాష్ట్రలో 2024 లోక్‌సభ, 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య (ఐదు నెలల కాలంలో) సమయంలో కోటి మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారని చెప్పారు. 'ఆ రాష్ట్రంలో ఐదు సంవత్సరాల కాలంలో నమోదైన ఓటర్ల కంటే ఐదు నెలల కాలంలో నమోదైన ఓటర్లే ఎక్కువ' అని ఆయన అన్నారు. హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో వచ్చిన ఫలితాలు తమ అనుమానాలకు బలం చేకూర్చాయని అన్నారు. అధికారంలో కొనసాగడానికి 25 సీట్లు మోడీకి అవసరమయ్యాయని, 33 వేల కంటే తక్కువ ఓట్ల తేడాతో ఆ స్థానాల్లో బిజెపి గెలిచిందని చెప్పారు. ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించకుండా ఓట్లను దొంగిలిస్తున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ విశ్వసనీయత సందేహాస్పదంగా ఉందని రాహుల్‌గాంధీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సేకరించిన ఆధారాలను ప్రస్తావిస్తూ పోలింగ్ రోజున సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య పెరగడం కూడా ఆశ్చర్యకరమైన విషయమని తెలిపారు. ఓట్ల దొంగతనానికి సంబంధించి సాక్ష్యాలను సేకరించేందుకు ఆరు నెలలు పట్టిందన్నారు. సాయంత్రం 5 గంటల తరువాత ఓటింగ్ ఎందుకు పెరిగింది? ఎన్నికల కమిషన్ దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఓట్ల దొంగతనానికి సంబంధించి ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ పార్టీ పలు ప్రశ్నలు అడిగిందని, ఇప్పటి వరకు ఒక్క సమాధానం కూడా ఇవ్వలేదని తెలిపారు. 2024 నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను గురించి రాహుల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత, అసెంబ్లీ ఎన్నికలు 'రిగ్గింగ్' అయ్యాయనే తమ అనుమానాలు నిజమయ్యాయన్నారు.

సాక్ష్యాధారాలు సమర్పించండి : ఇసి

వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ తాజా విలేకరుల సమావేశం తరువాత వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలన్నింటినీ సమర్పించాల్సిందిగా భారత ఎన్నికల కమిషన్ ఆయనను కోరింది. పత్రికా సమావేశంలో చూపించిన సాక్ష్యాధారాలను 8వతేదీ కల్లా చూపించాల్సిందిగా కర్ణాటక చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కోరారు. ఈ మేరకు ఆయన రాహుల్‌కు ఒక లేఖ రాశారు.

కాంట్రాక్ట్ కార్మికుల 'చలో విద్యుత్ సౌధ' ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)



ఎవి నాగేశ్వరరావును అరెస్టు చేస్తున్న పోలీసులు

చేసిన నాయకులను మాచవరం పోలీస్ స్టేషన్‌కు తరలించి సాయంత్రం విడిచిపెట్టారు. అరెస్టయిన వారిలో రాష్ట్ర నాయకులు డి సుమన్, కె శ్రీనివాసులు, కుమార్, నాగరాజు, భీమేష్, విజయరావు, అనిల్, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు, కె దుర్గారావు తదితరులు ఉన్నారు. ఆందోళన అనంతరం ట్రాన్స్‌కో డిప్యూటీ సెక్రటరీ రాణి యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యుజఫర్ అహ్మద్ నాయకత్వంతో చర్చలు జరిపారు. ఇన్సూరెన్స్ రూ.25లక్షలు అందిస్తామని, ఇతర సమస్యలను ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీఇచ్చారు.

ఖండించిన సిపిఎం

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల అరెస్టులను సిపిఎం రాష్ట్రకమిటీ ఖండించింది. సిఐటియు ప్రధాన కార్యదర్శి ఏవి నాగేశ్వరరావు, ఎలక్ట్రిసిటీ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె రాశేఖర్, ఏవి నాగేశ్వరారవు తదితరలను అరెస్టు చేయడం అన్యాయమని ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా చాలీచాలని వేతనాలతో అద్దె ఇళ్ళల్లో, పెరిగిన నిత్యావసర ధరలు, విద్య, వైద్యం ఖర్చులతో కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. వేతనాలు పెంచాలని, పెండింగ్ బకాయిలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. విద్యుత్ కార్మికుల న్యాయమైన ఆందోళనకు సిపిఎం తరపున మద్దతు ప్రకటించారు. సమస్యలపై కార్మికులు గత కొన్నేళ్లుగా ఆందోళనలు చేస్తున్నా రాష్ట్రప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. అధికారులకు, ప్రభుత్వానికి, మంత్రులకు విన్నవించుకున్నా ఫలితం లేకే విద్యుత్ సౌధ వద్ద ఆందోళనకు పూనుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఇంటెల్ సిఇఒను బెదిరించిన ట్రంప్

- చైనాతో సంబంధాల పేరిట రాజీనామాకు డిమాండ్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంటెల్ సిఇఒను రాజీనామా చేయాలని బెదిరించారు. బుధవారం తన సోషల్ మీడియా వేదిక ట్రూ సోషల్ పోస్ట్‌లో " ఇంటెల్ సిఇఒ చాలా సమస్యాత్మకంగా మారారు, చైనాతో సంభందాలున్నాయి. వెంటనే రాజీనామా చేయాలి " అని రాసుకొచ్చారు. ఈ ప్రకటన అనంతరం ఆ సంస్థ షేర్ల విలువ 3% పడిపోయాయి. ఇంటెల్ సిఇఒగా లిప్ బు టాన్ 2025 మార్చిలో బాధ్యతలు చేపట్టారు. ఆర్థిక కష్టాలతో సతమతమవుతున్న సంస్థను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటెల్ గత బైడెన్ ప్రభుత్వంలో కంప్యూటర్ చిప్ ప్లాంట్ల నిర్మాణానికి 8 బిలియన్ డాలర్ల నిధులను పొందింది. అయితే సెనేటర్ టామ్ కాటన్ ఇంటెల్ ఛైర్మన్ ఫ్రాంక్ యూరీకి బుధవారం లేఖ రాసారు. అందులో సిఇఒ టాన్‌కు చైనా కమ్యూనిస్టు పార్టీ, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీతో సంబంధాలున్నాయని ఆరోపించారు. అమెరికా ఎగుమతుల చట్టాలను ఉల్లంఘిస్తూ చైనా నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీకి తమ ఉత్పత్తులను అమ్మిందని లేఖలో పేర్కొన్నారు. దీనిపై ఇంటెల్ యాజమాన్యం స్పందించింది. అమెరికా చట్టాలను గౌరవిస్తామని, చట్టసభ సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిస్తామని ప్రకటించింది.

అరుంధతీరాయ్ బుక్ సహా 25 పుస్తకాలపై నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

ఆక్యుపేషన్', హాలే డస్చిన్ స్కీ తదితరులు రాసిన 'రెసిస్టింగ్ ఆక్యుపేషన్ ఇన్ కాశ్మీర్', విక్టోరియా స్కోఫీల్డ్ రచించిన 'కాశ్మీర్ ఇన్ కాన్‌ఫ్లిక్ట్', క్రిస్టోఫర్ స్నెడ్డెన్ రాసిన 'ఇండిపెండెంట్ కాశ్మీర్', అయేషా జలాల్, సుగతా బోస్ రచించిన కాశ్మీర్ అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ సౌత్ ఆసియా, స్టీఫెన్ పి కోహెన్ రచించిన కన్‌ఫ్రంటింగ్ టెర్రరిజం, ఇమామ్ హసన్ రచించిన అల్ బనా, మౌలానా మౌదాడి వంటి పుస్తకాలు బ్యాన్‌కు గురికావటం గమనార్హం. భారతీయ నాగరిక సురక్షా సంహితలోని 152, 196, 197 సెక్షన్ల కింద ఈ పుస్తకాలపై నిషేధాన్ని విధించారు. ఇది పుస్తకాలను సీజ్ చేసే అధికారాన్ని పోలీసులకు ఇస్తుంది. నిషేధిత జాబితాలోని పుస్తకాలకు సంబంధించిన 668 కాపీలను శ్రీనగర్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వాస్తవాలకు భయపడుతున్నారు : రచయిత అనురాధా బాసిన్

జమ్ముకాశ్మీర్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై అనురాధా భాసిన్ స్పందించారు. నిషేధానికి గురైన పుస్త కాలు చాలా పరిశోధించబడినవనీ, ఏ ఒక్కటీ ప్రభుత్వం అంతమైనదిగా చెప్పుకుంటున్న ఉగ్రవాదాన్ని కీర్తించలేదని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అబద్ధాలను సవాలు చేసే వాస్తవాలకు భయపడుతున్నారంటూ జమ్ముకాశ్మీర్ యంత్రాంగం తీరును తప్పుబట్టారు. జమ్ముకాశ్మీర్ విషయంలో వాస్తవాలు, కేంద్రంలోని మోడీ సర్కారు వ్యవహరించిన తీరుకు సంబంధించిన అంశాలు బయటకు రాకూడదనే ఇలా పుస్తకాలను నిషేధిస్తున్నా రంటూ మేధావులు విమర్శిస్తున్నారు. ఈ వాస్తవాలను ప్రజలకు, రాబోయే తరానికి తెలియకుండా చేయటం సరికాదని అంటున్నారు. ఆమోదయోగ్యం కాని అతిక్రమణ అని జమ్ముకాశ్మీర్‌లోని పార్టీలు విమర్శించాయి.

ఆ పుస్తకాలపై నిషేధాన్ని తొలగించాలి : సిపిఎం పొలిట్‌బ్యూరో డిమాండ్

జమ్ముకాశ్మీర్‌లో 25పుస్తకాలను నిషేధిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ సెన్సార్‌షిప్ నిరంకుశత్వానికి మరో వ్యక్తీకరణ అని, భావ ప్రకటనా స్వేచ్ఛపై దారుణంగా దాడి చేయడమేనని విమర్శించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న లెఫ్టినెంట్ గవర్నర్ భారత రాజ్యాంగం హామీ కల్పించిన ప్రాథమిక హక్కులను చాలా తీవ్రంగా కత్తిరించేస్తున్నారు. 'వేర్పాటువాదానికి, ఉగ్రవాదానికి' ప్రోత్సాహాన్నిస్తున్నాయనే సాకుతో కాశ్మీర్ చరిత్రను ప్రస్తుత సమస్యల మూలాలను అన్వేషించే 25 పుస్తకాలను ప్రభుత్వం నిషేధించింది. నిషేధానికి గురైన పుస్తకాల్లో ఎ.జి.నూరాని, అనురాధా భాసిన్, అరుంధతి రాయ్ వంటి ప్రముఖ రచయితలు రచించిన పుస్తకాలు వున్నాయి. తక్షణమే ఆ పుస్తకాలపై నిషేధాన్ని ఎత్తివేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఇక ఎలాంటి జాప్యం చేయకుండా జమ్ముకాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని, దానితోపాటు పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించాలి. ఎన్నికైన ప్రభుత్వానికి పూర్తిస్థాయి పాలనాపరమైన అధికారాలు కల్పించాలి. అటువంటి చర్యల ద్వారా మాత్రమే జమ్ముకాశ్మీర్ ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందగలరని పొలిట్‌బ్యూరో ఆ ప్రకటనలో పేర్కొంది.

జీవన సౌరభం

లక్ష్యం అవకాశం కాదు.. ఎదురు చూడాల్సిందీ కాదు.. ఎన్నుకోవాల్సింది.

మీ కోసం

ఉడికించిన బంగాళా దుంపల తొక్క సులభంగా తీయాలంటే ఉడికించే ముందు వాటికి ఫోర్క్‌తో గాట్లు పెట్టాలి.

కోతి సాయం



సుందరవనం అనే అడవిలో ఆకాశంలో పావురాలన్నీ గుంపుగా ఎగురుతున్నాయి. అవి ఆహారం కోసం నేలపైకి చూశాయి. ఇంతలో అక్కడ వాటికి కొన్ని ధాన్యపు గింజలు కనిపించాయి.

ఒక పావురం ఆకలితో వెంటనే మిగతా పావురాలు వద్దంటున్నా వినకుండా నేల పైకి వెళ్లి అక్కడ ఉంచిన వలలో చిక్కుబడిపోయింది. వేటగాడు సంతోషించి ఆ పావురాన్ని వల నుండి తప్పించి తన బుట్టలో వేసి మూత పెట్టాడు.

దానిని ఎలాగైనా విడిపించాలని మిగతా పావురాలు చెట్టుపైన ఉన్న కోతిని సాయం చేయమని కోరాయి. ఆ కోతి తన వద్దనున్న ఒక ఉంగరం ఇచ్చి వాటికి ఉపాయం చెప్పింది.

వెంటనే ఒక పావురం ఆ ఉంగరాన్ని తన ముక్కున కరచుకొని వచ్చి వేటగాని ముందు ఎగుర సాగింది. వేటగాడు ధగ ధగ మెరిసిపోతున్న ఆ ఉంగరాన్ని చూసి ఎలాగైనా దాన్ని సొంతం చేసుకోవాలని బుట్టను వదిలిపెట్టి ఉంగరం ఉన్న పావురం వైపు పరిగెత్తాడు.

వెంటనే చెట్టుపైన ఉన్న కోతి పరిగెత్తుకొని వచ్చి బుట్ట మూతను తీసి చిక్కుబడిన పావురంతో పాటు అందులో ఉన్న పక్షులన్నింటిని విడిపించింది. ఆ తర్వాత కొన్ని రాళ్లను అందులో వేసి మూత పెట్టేసింది. ఆ పక్షులన్నీ పైకి ఎగిరి వెళ్లిపోయాయి.

ఉంగరం ముక్కున గల పావురం బుట్టలోని పావురం పైకి వెళ్ళడం చూసి ఉంగరాన్ని వేటగాని ముందు జారవిడిచింది. పావురాలన్నీ కోతికి ధన్యవాదాలు చెప్పి పైకి ఎగిరాయి.

వేటగాడు తనకు బంగారు ఉంగరం దొరికినందుకు ఎంతో సంతోషించాడు. బుట్టని తీసుకుని ఇంటికి బయలుదేరాడు. ఇంటికెళ్లాక బుట్టమూతను తీసి చూస్తే అందులో రాళ్లు తప్ప ఒక్క పక్షి కూడా లేదు. అవి ఎలా మాయమయ్యాయో, ఈ రాళ్లు ఎలా వచ్చాయో వేటగానికి అర్థం కాలేదు. 'పక్షులు పోతే పోయాయి. ఉంగరం అయినా దక్కింది' అనుకుంటూ ఉంగరం తీసుకుని దుకాణానికి వెళితే అది నకిలీదని వ్యాపారి చెప్పాడు.

'ఆశపడి ఉంగరం కోసం పావురం వెంటపడి, పక్షులన్నింటినీ పోగొట్టుకున్నాను' అని తన అత్యాశకి నిందించుకుంటూ 'ఇక నుండి పక్షులను వేటాడకూడదు' అని నిర్ణయించుకున్నాడు.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి,
99085 54535.

నేను గీసిన బొమ్మ

గగన దీపిక
7వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి,
గుంటూరు.

షేక్ బషీర్,
5వ తరగతి,
ఎంపియుపి స్కూల్,
పి.నైనవరం, ఎన్టీఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బోధకుడు.. విజ్ఞాన ప్రచారకుడు..

సామాన్య ప్రజల్లో శాస్త్ర విజ్ఞానాన్ని ప్రచారం చేయటం, మూఢ నమ్మకాలను, ఛాందస భావాలను అరికట్టడమే నిరంతర ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారు. బోధనావృత్తిలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతూ వారిని తీర్చిదిద్దుతున్నారు. తన చుట్టూ ఉండే సమాజంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తుంటారు. ఏ కొద్ది మందికో పరిమితమైన శాస్త్ర విజ్ఞాన ఫలాలను సామాన్య ప్రజలకు సైతం అందేటట్లు అనుక్షణం పరితపిస్తున్నారు. ఆయన పేరు ఎం. రామ్‌ప్రదీప్. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు.



రామ్‌ప్రదీప్ ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని గుంటుపల్లి గోపవరంలో మందడపు వెంకటేశ్వరరావు, వరలక్ష్మి దంపతులకు 19 జనవరి, 1979న జన్మించారు. కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఇంగ్లీష్ సబ్జెక్టు బోధిస్తారు. దాంతో పాటు పిల్లల్లో విజ్ఞానాన్ని వికసింపజేయటానికి, మంచి మార్కులు సాధించటానికి సైన్స్ ప్రయోగాల్లో బాగా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీయటమే కాకుండా మరింత సృజనను పెంచుకోవటానికి అవకాశాలు కల్పిస్తున్నారు. ఆల్‌రౌండ్ అభివృద్ధికి కృషిచేస్తూనే ఉన్నారు. తాను పనిచేసిన అన్ని పాఠశాలల్లోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకమైన కృషి చేశారు.

8వ తరగతిలో వున్నప్పుడే అక్షర సంక్రాంతి కార్యక్రమంలో పాల్గొని (1992 ప్రాంతంలో) పదిమంది నిరక్షరాస్యులకు చదువు చెప్పారు. డిగ్రీలో ఎస్ఎఫ్ఐలో పనిచేశారు. అప్పట్లో ఖమ్మం డిగ్రీ కళాశాల స్థలంలో కొంత భాగం ఆక్రమణకు గురికాగా, పరిరక్షణ కోసం పెద్దఎత్తున నిర్వహించిన పోరాటానికి నాయకత్వం వహించారు. 1996-99ల మధ్య ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో పాల్గొని పద్మశ్రీ వనజీవి రామయ్యతో కలిసి మొక్కలు నాటారు. వివిధ సామాజిక అంశాలపై సర్వేలు చేశారు. ఏటేటా వేసవి సెలవుల్లో స్వచ్ఛందంగా బడిబయట పిల్లలను బడుల్లో చేర్పించేందుకు 'బడిబాట'ను తోటి ఉపాధ్యాయ సిబ్బందితో నిర్వహిస్తున్నారు.

2008లో డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన రామ్‌ప్రదీప్ సైన్స్, ఇంగ్లీషు అంశాలపై విద్యార్థులకు నిపుణులుగా తయారుచేయటమే లక్ష్యంగా కృషిచేస్తున్నారు. గంపలగూడెం మండలం ఆర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేకుండా కృషిచేశారు. రూ. 2 లక్షల విలువ చేసే బెంచీలను దాతల సహకారంతో ఏర్పాటు చేయించారు. గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎనిమిదేళ్లపాటు విశేషంగా కృషిచేశారు. నూతన భవనానికి అవసరమైన రూ.50 లక్షలు విలువ చేసే అరెకరా స్థలాన్ని దాతల సహకారంతో సేకరించారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. పాఠశాలకు కావాల్సిన కంప్యూటర్, ప్రింటర్, బీరువా, కుర్చీలు వంటి వాటిని దాతల సహకారంతో సమకూరేలా చేశారు. ఆర్లపాడులో రూ.35 వేలతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయించారు.

కిడ్నీ వ్యాధి సమస్యలపై...

తిరువూరు ప్రాంతంలోని గిరిజనులు ఎక్కువగా కిడ్నీ వ్యాధి సమస్యలను ఎదుర్కొంటున్నారు. నేటికీ సమస్య తీవ్రంగానే ఉంది. జనవిజ్ఞాన వేదిక నాయకుడిగా ఆయన ఈ సమస్యపై పదేళ్లక్రితమే గళం విప్పారు. ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం మండలాల్లో పర్యటించి ఈ సమస్యపై సుదీర్ఘంగా అధ్యయనం చేశారు. తిరువూరు మండలంలోని 22 గిరిజన తండాలు తిరిగి సర్వే చేయగా అక్కడ వచ్చిన సమస్యలను బయట ప్రపంచానికి తెలిసేలా చేశారు. కరోనా కాలంలోనూ తన వంతుగా సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు అండగా నిలిచారు. మాస్కులు పంపిణీచేయటం, మందులు, ఆహార పదార్థాలు అందేలా తనవంతుగా కృషిచేశారు. బాలీవుడ్ నటుడు సోనూ సూద్ సహాయంతో ఈ ప్రాంతానికి చెందిన 10 మంది చిన్న పిల్లలకు ముంబైలో గుండె ఆపరేషన్లు చేయించారు.

పైడిమర్రికి గుర్తింపు వచ్చేలా...

'భారత దేశం -నా మాతృభూమి ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావుకు గుర్తింపు తీసుకొని రావడానికి గత 13 ఏళ్ల నుండి విశేష కృషి చేస్తున్నారు. ఆయన జీవిత చరిత్ర తెలుగు, ఇంగ్లీష్‌లోను రాశారు. తిరువూరు మండలం మల్లేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశంలోనే తొలిసారిగా పైడిమర్రి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాం ప్రదీప్ రాసిన పైడిమర్రి జీవిత చరిత్ర (ఇంగ్లీష్ వెర్షన్) చదివిన ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు షాద్ అలీ ప్రశంసల వర్షం కురిపించారు.

బాల సాహితీవేత్తగా...

బాలసాహితీ వేత్తగా గేయాలు, కథలు రాయటమే కాదు. బాలల ఆనందం, వికాసం, వినోదం, విజ్ఞానాన్ని పెంపొందించే స్వభావపూరిత అంశాలను తన రచనల్లో పట్టిచూపుతున్నారు. 'విద్యార్థి' పేరుతో నెల్లూరు జిల్లాకు చెందిన పర్వాతారోహకుడు మల్లి మస్తానబాబు గురించి కథ రాశారు. 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి జీవితాన్ని 'ప్రసన్నకవి'గా అందించారు. తమ రంగాల్లో శిఖరప్రాయంగా నిలిచినప్పటికీ అంతగా చరిత్రలో నమోదు కాని జాతీయ పతాక అమలుతో ముడిపడివున్న సూరయ్య త్యాబ్జి, జైహింద్ రూపకర్త హైదరాబాదీ అబిద్‌హసన్ సఫ్రాని, కాటన్‌తో పనిచేసిన ఇంజనీర్ వీరయ్య వంటి 30 మంది గురించి ఇందులో ప్రస్తావించారు. చరిత్రలో నమోదుకాని తొలితరం ఉపాధ్యాయిని 'ఫాతిమాబేగం'పై ఒక వ్యాసాన్ని రాశారు. 'ప్రతిజ్ఞ'కు 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 60 కవితలతో సంకలనం చేశారు. బాల వికాస కర్తగా, 'మంచి పుస్తకం' పేరుతో ప్రతినెలా ఒక పుస్తకాన్ని పరిచయం చేస్తూనే ఉన్నారు. జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శిగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించటానికి తనవంతుగా కృషి చేస్తున్నారు. తన తాత జ్ఞాపకార్థం ఏటేటా పురస్కారాలను అందజేస్తున్నారు. బాలసాహితీవేత్తగా బాలల వికాసం కోసం నిరంతరం సాహిత్య విజ్ఞానాన్ని సమాజానికి అందజేస్తున్నారు. ఇప్పటివరకు మూడు వేల వ్యాసాలు, ఎనిమిది పుస్తకాలు, కొన్ని కథలు, మరికొన్ని కవితలు రాశారు. విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నడుపుతున్నారు.

- యడవల్లి శ్రీనివాసరావు

సమాజాభివృద్ధే ధ్యేయంగా...

ఉపాధ్యాయుడిగా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దటానికి కృషిచేస్తున్నా. పిల్లల్లో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్నాం. ప్రజల్లో మూఢ విశ్వాసాలను పోగొట్టేలా జెవివి ద్వారా కృషిచేస్తున్నాం. విద్యార్థుల్లో సత్యాన్వేషణ, దేశ స్వావలంబన, సమగ్రత, లౌకికతత్వ భావనలు, ప్రపంచశాంతి, సామాజికాభివృద్ధి, సాంస్కృతిక వికాసానికి కృషిచేస్తున్నాం. ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శాస్త్ర పరిశోధనల పట్ల ప్రోత్సహిస్తున్నాం.

- మందడపు రాంప్రదీప్

అవార్డుల విలువ తగ్గించినట్లే..!

ఇటీవల ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డులపై మలయాళ దర్శకుడు జెయో బేబీ స్పందించారు. ఆదా శర్మ కీలక పాత్రలో నటించిన ది కేరళ స్టోరీ చిత్రానికి రెండు అవార్డులు రావడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ది కేరళ స్టోరీ' చిత్రం వాస్తవాలను తప్పుగా చూపించడమే కాకుండా.. స్క్రిప్ట్, దర్శకత్వం, నటన జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఆయన విమర్శించారు. ఇలాంటి సినిమాలకు అవార్డుల ప్రకటించడం వాటి విలువను తగ్గించనట్లే అవుతుందని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఆయన ఈవిధంగా మాట్లాడారు. 'కేంద్రంలోని అధికార పార్టీ ఎజెండాకు మద్దతు ఇచ్చే చిత్రాలకు జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ప్రాధాన్యత ఇస్తున్నారు. గత పదేళ్లుగా మనం ఈ పద్ధతిని చూస్తున్నాం. ఇలాంటి స్క్రిప్ట్‌లను ప్రోత్సహిస్తున్నందున ఈ అవార్డులకు ఎలాంటి ప్రాముఖ్యత లేకుండా పోతోంది. సినిమాలను మెరిట్‌తో పరిగణించలేనప్పుడు ఈ అవార్డులు ఎందుకు?' అని ప్రశ్నించారు. వాస్తవాలను తప్పుగా చిత్రీకరించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి అవార్డులు ప్రకటించడం నన్ను తీవ్రంగా నిరాశ పరిచింది. ఈ చిత్రం అంతా అసత్యాలే చూపించారు' అన్నారు.

జెయో బేబీ.. ది గ్రేట్ ఇండియన్ కిచెన్, కాతల్ - ది కోర్, ఫ్రీడమ్ ఫైట్. శ్రీధన్య క్యాటరింగ్ సర్వీస్, కుంజు దైవం లాంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ది గోట్ లైఫ్' చిత్రాన్ని జ్యూరీ తిరస్కరించడం పట్ల మలయాళ దర్శకుడు బ్లెస్సీ కూడా ఇటీవల నిరాశ వ్యక్తం చేశారు.

కార్మికుల వేతనాల వల్లే నిర్మాతకు నష్టమా?



తెలుగు సినిమా పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి సినీ కార్మికులకు రెండేళ్లకు ఓసారి వేతనాల పెంపు అగ్రిమెంటు అమలవుతోంది. ప్రొడ్యూసర్ల కౌన్సిళ్లు, ఫిలిం ఫెడరేషన్ కార్మికుల మధ్య రాతపూర్వక ఒప్పందంతో ఇదంతా జరుగుతుంది. మొదట్లో ఏటా పెంపుదలలు జరగ్గా ఆ తర్వాత రెండేళ్లు, ప్రస్తుతం మూడేళ్లకు ఓసారి వేతనాల పెంపు జరుగుతోంది. 2022 తర్వాత ఎలాంటి అగ్రిమెంట్లు జరగలేదు. అందువల్ల మూడేళ్లకాలంగా ఏటా 10 శాతం చొప్పున పెరిగిన ధరలకు అనుగుణంగా 30 శాతం పెంపుదల చేయాల్సిందేనని కార్మికులు ఫెడరేషన్‌లోని వివిధ కార్మిక సంఘాల ద్వారా కోరుతున్నారు. ఈ మూడేళ్లలో ఇంటి అద్దెలు, జీవన వ్యయం, రవాణా ఖర్చులు, నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయి. దానికి అనుగుణంగానే పెంచాలని కార్మికులు కోరుతున్నారు. ఒకేసారి 30 శాతం పెంచేది లేదంటూ నిర్మాతల మండలి చెబుతోంది. తాము ఒకేసారి అడగటం లేదని మూడేళ్ల క్రితం నుంచి పెంపుదల లేనికారణంగా ఇప్పుడు చేయాల్సిందేనని కార్మికులు పట్టుపడుతున్నారు. ముందే నోటీసు ఇచ్చి, గత నాలుగు రోజులుగా బంద్ పాటిస్తున్నారు. కార్మికులకు ఇచ్చే వేతనాల వల్లే తమకు నష్టం వాటిల్లుతున్నట్టుగా నిర్మాతలు మాట్లాడడం సమంజసంగా లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

30 శాతమంటే ఎంత భారం?

ఒప్పందం జరిగితే- 24 క్రాఫ్ట్‌ల్లో పనిచేసే వారికి వేతన పెంపుదల వర్తిస్తుంది. 15 సినిమాల షూటింగ్‌లు కొనసాగిస్తున్న నిర్మాతలు 30 శాతం పెంచుతున్నామని చెప్పి అగ్రిమెంట్ కాపీలు నాయకత్వానికి అందజేసి పని చేయించుకుంటున్నారు. అంగీకరించని వారి సినిమాలతోపాటుగా వెబ్ సిరీస్‌లకు కూడా కార్మికులు హాజరు కాకూడదనీ, ఇది పర భాషా సినిమాలకు కూడా వర్తిస్తుందని ఫెడరేషన్ చెబుతోంది. దీంతో, వేతనాలు పెంచని నిర్మాతల సినిమాల షూటింగ్‌లకు కార్మికులు వెళ్లటం లేదు.

నిర్మాతల మండలి వితండ వాదం

కార్మికుల మనోభావాలను దెబ్బతీసేలా కొందరు నిర్మాతలు వ్యవహరిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కంటే సినీ కార్మికుల వేతనాలు ఎక్కువగా ఉన్నాయంటూ వ్యాఖ్యానాలు సైతం చేశారు. స్కిల్ లేని వారే ఎక్కువమంది ఉన్నారంటూ నిర్మాత టిజి విశ్వప్రసాద్ కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గురువారంనాడు హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో నిర్మాతల మండలి అత్యవసర సమావేశం జరిగింది. భారీ బడ్జెట్లు, థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవటం, నిర్మాణ వ్యయం పెరిగిన నేపథ్యంలోనే కార్మికులు మానవత్వంతో ఇప్పటికే వచ్చే వేతనాల్లో 25 శాతం తగ్గించాలని సమావేశంలో నిర్ణయించారట. ఈ విషయాన్ని సి.కళ్యాణ్ వెల్లడించారు. తాము కోమాలో ఉన్నామనీ, ఆక్సిజన్ తీసేస్తే పరిశ్రమ మూతపడుతుందని చెప్పుకొచ్చారు. ఏటా 300 వరకూ సినిమాల నిర్మాణం జరుగుతుండగా అందులో 230 నుంచి 240 వరకూ చిన్న సినిమాలో ఉంటున్నాయనీ, వాటిలోనే కార్మికులు ఎక్కువగా పనిచేస్తుంటారని తెలిపారు. కర్నాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రలో కంటే తెలుగు పరిశ్రమలోనే ఎక్కువగా వేతనాలు ఇస్తున్నామని చెప్పారు.

కార్మికుల వాదన ఇదీ....

నెలలో 10 రోజులు మాత్రమే షూటింగ్ పనులు ఉంటాయనీ, మిగతా 20 రోజులు తాము పస్తులుండటమేనని కార్మికులు వాపోతున్నారు. రోజు వారీ కార్మికులైన ప్రొడక్షన్ వర్కర్స్, డబ్బింగ్, జూనియర్ ఆర్టిస్టులు, ఫైటర్లు, డ్యాన్సర్లు, మేకప్ మెన్లు, లైటింగ్ పనిచేసే ఆర్టిస్టులకు వారి సామర్థ్యం, చేసే పనికి అనుగుణంగా రూ.800 నుంచి రూ.1500 వేతనంగా చెల్లిస్తుంటారు. వీరికి 30 శాతం వేతనాలు పెంచినా ఒక్కొక్కరికీ రూ.300 నుంచి రూ.450 మించి పెరగదు. దీనినే భూతద్దంలో పెట్టి చూస్తూ ఇవే చాలాభారంగా ఉన్నాయంటూ నిర్మాతలు కొందరు వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా డబ్బు పెట్టి సినిమా తీసే నిర్మాత తనకు అవసరమైన కార్మికులను పనిలో పెట్టుకోవచ్చు. అయితే కార్మికశాఖ నిబంధనలు పాటించాలి. గతంలో మర్రి చెన్నారెడ్డి, జలగం వెంకట్రావు ముఖ్యమంత్రులుగా ఉన్న కాలం నుంచి ఉంది. తాజాగా నిర్మాతల మండలి బంద్ విచ్ఛిన్నం కోసం హుకుం జారీ చేస్తుండటంతో కార్మికులు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు దాపురించాయి. సితార, మైత్రీమూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వంటి సినిమా సంస్థలు తమ సినిమాల షూటింగ్‌లు కొనసాగిస్తున్నాయి. చిన్న నిర్మాణ సంస్థలు కొన్ని మంకు పట్టు పడుతున్నాయి. ఒక వేళ వేతనాలు పెంచినా తాము విధించే షరతులు నాలుగింటిని అమలు చేయాల్సిందేనంటున్నాయి. ఆ షరతుల ప్రకారం... కాల్షీట్లు ఇచ్చిన సమయం కంటే అదనంగా పనిచేయాలి. దానికి గంటకు నిర్దిష్ట మొత్తం ఇస్తామని చెబుతున్నారు. నిర్మాతల మండలి షరతులు తమకు పూర్తిగా అర్థం కాకుండా ఉన్నాయని ఫెడరేషన్ ప్రతినిధులు పేర్కొంటున్నారు. పెద్ద పెద్ద పారితోషికాలు, నిర్మాణ వ్యయాల గురించి మాట్లాడని నిర్మాతలు తమ రోజువారీ వేతనాల మీద సంకుచితంగా ఆలోచించటంలో అర్థం లేదని వారు పేర్కొంటున్నారు. సినీ పెద్దలు జోక్యం చేసుకొని ఈ సమస్యను

నేటి నుండి ఆంధ్ర ప్రీమియర్ లీగ్

- విశాఖ వేదికగా కాకినాడ కింగ్స్ × అమరావతి రాయల్స్ మధ్య తొలి మ్యాచ్
- ముఖ్య అతిథులుగా రామ్మోహన్‌నాయుడు, సినీ నటుడు వెంకటేష్

ఎపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ వెంకట సుజయ్‌కృష్ణ రంగారావుతో టోర్నీ నిర్వాహకులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖ వేదికగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ శుక్రవారం ప్రారంభమవుతుందని ఎపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ వెంకట సుజయ్‌కృష్ణ రంగారావు తెలిపారు. ఎసిఎ - విడిసిఎ మైదానంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎపిఎల్ - 2025 సీజన్ - 4 వివరాలను వెల్లడించారు. ఎపిఎల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.. ఈ ఏడాది జట్ల సంఖ్యను 6 నుంచి 7కు పెంచినట్లు చెప్పారు. అండర్ -16లో ప్రతిభ చూపిన వారికి ఈసారి అవకాశం ఇచ్చినట్లు వివరించారు. సుమారు 500 మంది క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఇది ఒక సువర్ణావకాశం అని, ప్రొఫెషనల్‌గా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈసారి పోటీలకు ఎంపైరింగ్ విభాగంలో డిఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టైటిల్ విజేత జట్టుకు రూ.35 లక్షలు, రన్నరప్‌కు రూ.20 లక్షలు పెంచినట్లు తెలిపారు. ప్రతి మ్యాచ్, వ్యక్తిగత విభాగంలోను బహుమతులు ఇవ్వనున్నామని, బ్రాండ్ అంబాసిడర్‌గా సినీ నటుడు దగ్గుపాటి వెంకటేష్ వ్యవహరిస్తారని, ముఖ్యఅతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి కె రామ్మోహన్ నాయుడు హాజరవుతారని చెప్పారు. ఈ పోటీలను చూసేందుకు విశాఖ వాసులకు ప్రవేశం ఉచితమన్నారు. ఈ మ్యాచ్‌లను సోనీ స్పోర్ట్స్ ప్రత్యక్ష ప్రసారం కానున్నట్లు 23న జరిగే ఫైనల్‌తో టోర్నీ ముగుస్తుందన్నారు. ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు ఎపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమవుతాయన్నారు. తొలుత ప్రముఖ సంగీత దర్శకుడు సాయి చరణ్ పాకాల స్వరపరిచిన ఎపిఎల్ అధికారిక ప్రచార గీతాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సిఒఒ గిరీష్ డోంగ్రే, ఎసిఎ గేమ్ డెవలప్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఎమ్మెస్ కుమార్, స్టేడియం ఇన్‌ఛార్జి జెకెఎమ్ రాజు పాల్గొన్నారు.

ఐసిసి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు గిల్ నామినేట్

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నామినేట్ అయ్యాడు. ఈ అవార్డు కోసం ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా పోటీలో ఉన్నారు. ఇంగ్లండ్‌తో ముగిసిన టెస్ట్ సిరీస్‌లో గిల్ బ్యాటింగ్‌లో పలు రికార్డులను నమోదు చేశాడు. గిల్ సారథ్యంలోని యువ భారత జట్టు సిరీస్‌ను 2-2తో డ్రా చేసింది. సిరీస్‌లో గిల్ 74.50 సగటుతో నాలుగు సెంచరీ సహాయంతో 754 పరుగులు చేశాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ కూడా ఉంది. ఈ క్రమంలో గిల్ కెప్టెన్‌గా ఒకే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ (732 పరుగులు) రికార్డును బద్దలు కొట్టాడు. ఈ సందర్భంగా ఐసిసి గిల్‌ను ప్రశంసించింది. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ సాధించిన రికార్డు విజయంలో గిల్ కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేసిన గిల్.. రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 430 పరుగులు చేశాడు. ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గ్రహం గూచ్ (456) నిలువగా.. ఆ తర్వాతి స్థానంలో శుభ్‌మన్ గిల్ రెండోస్థానంలో ఉన్నాడు. ఇక దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లో ముల్డర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్‌లో అజేయంగా 367 పరుగులు చేశాడు. 2004లో ఇంగ్లండ్‌పై బ్రియాన్ లారా చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోర్ 400(నాటౌట్) రికార్డును బ్రేక్ చేయలేదు. ఈ రికార్డును బద్దలు కొట్టగలిగే దశలో ఉండగానే జట్టు ఇన్నింగ్స్‌ను ముల్డర్ డిక్లేర్ చేశాడు. రెండు మ్యాచుల్లో 265.50 సగటుతో 531 పరుగులు చేశాడు. ముల్డర్ బౌలింగ్‌లో నాలుగు వికెట్లు సహా 15.28 సగటుతో ఏడు వికెట్లు పడగొట్టాడని ఐసిసి పేర్కొంది. స్టోక్స్ ఆల్ రౌండ్ ప్రదర్శనను సైతం ఐసిసి ప్రశంసించింది. భారత్‌తో జరిగిన మ్యాచుల్లో 50.20 సగటుతో 251 పరుగులు చేశాడు. 26.33 సగటుతో 12 వికెట్లు పడగొట్టాడు. ఒత్తిడి పరిస్థితుల్లో సైతం స్టోక్స్ బ్యాట్, బంతి రెండింటితోనూ రాణించాడని ఐసిసి ప్రశంసించింది.

ఆరు స్థానాలు ఎగబాకి 63వ స్థానంలో భారత్

ఫిఫా మహిళల ఫుట్‌బాల్ ర్యాంకింగ్స్ విడుదల

లాసన్నె: అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య(ఫిఫా) ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత మహిళలు సత్తా చాటారు. ఫిఫా గురువారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో భారత్ కెరీర్ బెస్ట్ ర్యాంక్ 63వ స్థానంలో నిలిచింది. ఎఎఫ్‌సి మహిళల ఆసియాకప్‌లో థాయ్‌లాండ్‌పై కీలక విజయం సాధించిన భారత్.. ర్యాంకింగ్స్‌లో ఏకంగా ఏడు స్థానాలు మెరుగుపరుచుకొని బెస్ట్ ర్యాంక్‌లో నిలిచింది. భారత ఫిఫా ర్యాంక్ కంటే థాయ్‌లాండ్ ర్యాంక్ మెరుగైన క్రమంలో ఆ జట్టును 2-1 గోల్స్ తేడాతో భారత్ చిత్తు చేసింది. 2023, ఆగస్టు 21 తర్వాత భారత మహిళల బెస్ట్ ర్యాంక్ ఇదే. రెండేళ్ల క్రితం 61వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జరిగిన మ్యాచుల్లో భారతజట్టు మంగోలియాను 13-0తో ఓడించింది. ఆ తర్వాత తైమూర్ లెస్టేను 4-0తో, ఇరాక్‌పై ఏకంగా 5-0గోల్స్‌తో విజయం సాధించడం భారతజట్టు సాధించిన చిరస్మరణీయ విజయాలు. ఆ తర్వాత థాయ్‌లాండ్‌తో మ్యాచ్‌ను గెలుపుతో ముగించి చివరి గ్రూప్‌లో ఈ రెండుజట్లు పాయింట్ల పరంగా సమానంగా నిలిచాయి. భారత మిడ్‌ఫీల్డర్ సంగీతా బాస్ఫోర్ రాణించి 2-1తో థాయ్‌లాండ్‌ను చిత్తుచేయడంలో కీలకపాత్ర పోషించింది. దీంతో భారతజట్టు ఆసియా ఖండం నుంచి ఫిఫా ర్యాంకింగ్స్‌లో బెస్ట్ ర్యాంక్‌కు చేరుకోవడానికి దోహదపడింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68